ARUNOTHAYAM
MADRAS-14
PUBLICATIONS

శ్రమించుటే ఆరాధనము

ల్లకుప్పుస్వామి

गुरुकुल कांगड़ी विश्वविद्यालय
कृपया पुस्तक के ऊपर कोई निशान आदि
न लगायें।

पुस्तकालय
गुरुकुल कांगड़ी विश्वविद्यालय हरिद्वार

वर्ग संख्या.........
आगत संख्या...........

पुस्तक-विवरण की तिथि नीचे अंकित है। इस तिथि सहित ३०वें दिन तक यह पुस्तक पुस्तकालय में वापिस आ जानी चाहिए अन्यथा ५० पैसे प्रति दिन के हिसाब से विलम्ब दण्ड लगेगा।

శ్రమించుటే

102874

ఆరాధనము

पुस्तकालय
पुस्तकालय
गुरुकुल कांगड़ी विश्वविद्यालय

నల్లి కుప్పుస్వామి

With Best Compliments From:
NALLI CHINNASAMY CHETTY
SILK GOODS MERCHANTS
T. NAGAR, CHENNAI-600017

అరుణోదయం

3, గౌడియ మట్ రోడు, రాయపేట,

మద్రాసు-600 014.

ప్రథమ ప్రచురణ: 1984

వెల: రూ. 15/-

Published by : ARUNOTHAYAM
3, Gaudia Mutt Road,
Royapettah, MADRAS-600 014.

ముద్రణ: భానోదయ ప్రింటర్స్, మద్రాసు-35. ఫోన్: 443965.

మీరు - నేను

నిరంతరం నేను చక్కగా కృషిచేసిన ఘనుల జీవిత చరిత్రలను, వారు ఎట్లు విజేతలయినది గ్రహించుటకై జీవిత చరిత్రలకు సంబంధించిన గ్రంథాలను చదివెడి అలవాటు గలవాడను. ఒక విశిష్ఠ వ్యక్తియొక్క స్వీయ చరిత్రాంశాలను గూర్చి నా మిత్రుడైన 'ఎ. నటరాజన్' తో ముచ్చటించుచుండగా ఆయన 'మీ రెందులకు అట్టి గ్రంథం రచింపరాదు', అని ప్రశ్నించినారు. ఆ సదుద్దేశ రచనయే ఈ పుస్తకము. నా ప్రథమ రచనను సొంతముగ అధ్యయనము, చేసి తమిళాంధ్ర ప్రాంతమందలి యువకులు మేలు పొందగలరని ఆశింతును, గాఢముగ విశ్వసింతును. 'అరుణోదయం గ్రంథ ప్రచురణ సంస్థ'కు నేను ఋణపడి యున్నాను. ముఖ్యంగా శ్రీ 'అరుణంగారు' అనతి కాలంలోనే ఈ గ్రంథాన్ని వెలువరించుటకు కారకులు. శ్రీమతి 'సౌందర కైలాసం'గారు తమ సహజ కవితాధోరణిలో కవిత నర్పించినందులకు వారిని అభినందింతును. డా॥ కె. వెంకట సుబ్రహ్మణ్యం ముందు మాట

రచించినందులకు, డా॥ ఎం. ఎస్. ఉదయమూర్తి తమిళ గ్రంథానికి పీఠిక రచించినందులకు కృతజ్ఞుడను.

ఈ గ్రంథాన్ని సంతోష పూర్వకముగ మన యువకులకు-అభివృద్ధి నందగలవారలకు అర్పించి ఆనందించెదను.

మద్రాసు. నల్లి కుప్పస్వామి.

ముందుమాట

'శ్రమచేయుటే ఆరాధన' ఈ నామమే ఈ చిన్ని పుస్తకానికి పెట్టటం చాల ఉచితమైన కార్యం. ఈ పుస్తకాన్ని శ్రీ నల్లి కుప్పుస్వామి చక్కగా రచించారు. ఈ 'నల్లివారు' నీతికి నిజాయతికి పేరు పొందిన వారు. శ్రీ కుప్పుస్వామి ధర్మానికి అంకితమైన వ్యక్తి. పట్టు పరిశ్రమకే తన జీవితాన్ని అంకితం చేసిన మనిషి. ఉదార చరితుడు. ఈ గ్రంధాన్ని ఆమూలాగ్రంగా చదివిన వారికి శ్రీ కుప్పుస్వామి చెట్టి తన జీవిత ధ్యేయాన్ని సాధించుకొనుటకు ఎట్లు గాంధీ మహాత్ముని ప్రబోధం ఉపకరించినదో తెలిసికోగలుగుతారు. శ్రీ చెట్టి భగవాన్ శ్రీ రామకృష్ణ పరమహంస సూక్తులచే ప్రభావితుడైన వాడు. దైవ కటాక్ష ప్రభావిభాసితుడు. జయాపజయాలు మన చేతులలో లేవు. కర్తవ్య పాలనమే మన విధి. జీవితంలో బాగా శ్రమించుటే మన ధర్మం. ఫలాఫలాలు దైవానికే వదలి వేయవలెనని గ్రహించాడు.

ఈ గ్రంధంలో ఎట్టి అవకాశాలు లభించటంతో శ్రీ కుప్పుస్వామి తన కుటుంబాన్ని ఉన్నత దశకు తెచ్చి తన వ్యాపారాన్ని వృద్ధి నొందించుటకు ఎంతగా కృషిచేసినదీ సమగ్రముగా, సక్రమముగ వివరించబడినది. పట్టు పరిశ్రమను గూర్చి అనేక విషయాలు క్రోడికరించి వివరించి తన అనుభవాలకు దానిని జోడించి

తెలియజేయుటమే కాక, స్వదేశములో, విదేశములలో పట్టు పరిశ్రమ ఏ విధంగా విస్తరించినదో అనుభవ పూర్వకంగా అవగాహన చేసికొన్నవాడు శ్రీ చెట్టిగారు.

శ్రీ నల్లి కుప్పుస్వామి చెట్టిని నేను మనఃపూర్వకముగా అభినందిస్తున్నాను. ఆయన కృషిని మెచ్చుకుంటున్నాను. మనసార దీవిసున్నాను. తన కృషిని, జీవితధ్యేయాన్ని చదువరులకు ఈ గ్రంథ రూపమున తెలియజేసినందులకు "శ్రమయే ఆరాధన" **(work is worship)** అని తెలియచేయుట అభినందింపతగిన విషయము. ఆనందింప తగిన అంశము. నీతి, నిజాయితీ, కృషి మూలమున శ్రీ నల్లి కుప్పుస్వామిచెట్టి వ్యాపార రంగానికి తన అనుభవములను వివరించుచు, ఎవరి కృషియైనను ప్రకాశించవలెనంటే దైవప్రేరణ కూడా అవసరమని నమ్మిన వ్యక్తి.

ఆంగ్ల కవీశ్వరుడైన "లాంగ్ ఫెలో" అన్నట్లు

"కృషి చేయుటయే మన విద్యుక్త ధర్మం
ఫలితాన్ని దైవానికే పదలవలె"

మనం ఆశిద్దాం.

ఎళిలగం-మెరీనా
మద్రాసు-600 005

డా. కె. వెంకటసుబ్రహ్మణియన్
యం.ఎ., బి.యల్., బి.టి., పిహెచ్.డి.

శ్రమించుటే ఆరాధనము

'కార్యాచరణమే ఆరాధన' ఈ సూక్తి గొప్పవారిపట్ల వారు; సాధించిన ఘన కార్యములకు అన్వర్థమవుతుంది. వ్యక్తి జీవితము గాని, ఒక కాలానికి సంబంధించినదిగాని, లేక ఒక దేశానికి సంబంధించినదిగాక, గొప్పవారి జీవితాదర్శములే సకాలములో తోడ్పడిన సంఘోద్ధరణకు సహాయపడినవి.

ఆదర్శపురుషులు సాధించినవి, నూతనముగా కనుగొన్న చిత్రవిచిత్రములు. వాస్తవముగ అభినందనీయములు. ఇట్టి విషయాలు సాధింపబడుటకు కొందరపట్ల సామర్థ్యము; నేర్పరితనము ప్రదర్శింపబడి యుండును, మఱికొందరు త్యాగముచేసి, వేరొక కొందరు తమ మేధాశక్తిని, విచక్షణా జ్ఞానాన్ని ప్రదర్శించి సాధించి యుందురు. ఇట్టి ప్రయత్నాలకు శక్తివంచనలేక సర్వదా పాటుపడుటకూడ విజయ సాధకము కావచ్చు. నిరంతర కృషి మూలమున సాధింపబడిన ఈ విజయం ప్రత్యేకముగా ప్రశంసా పాత్రమగును. అందుచేత, అట్టివారిని లోకమంతా ప్రత్యేకంగా ప్రశంసించుట, కొనియాడుట కూడా జరిగినది. వారి కృషి, పరులకు వారు సాయపడిన రీతియు అనేక విధముల కొనియాడ బడు.

చున్నది. ఇట్టి నిరంతరమైన కృషి, నిజాయితికి 'నల్లి' అనే పేరు. ఈ నామం అందరి ప్రశంసలకు పాత్రమైనది. అన్వరమెనది.

'ఎందుకు అందరు నల్లి అంటే యిష్టపడతారు'

'నల్లి' అనే పదం పటు వ్యాపార సంబంధంగానేకాక, నీతికి నిజాయతికి మారుపేరుగా వాడబడటమేగాక, నిరంతరముగ కృషి చేయటంవలన ఈ సంస్థకు చాల ఉన్నత దశ పట్టినది. ఇది ఎట్లు సంభవించినది? ఆ ఔన్నత్యానికి ఎంతకాలం పట్టింది? 'నల్లి' అనేది ఒక వ్యాపార సంస్థ పేరేకాక కుటుంబానికి కూడా సంకేత నామమయినది.

ఇలాటి సందేహం సహజంగా ప్రతి ఒక్కరికి ముఖ్యంగా పట్టు, పట్టు వ్యాపారంతో సంబంధం ఉన్నవారికి కలుతుంది. ఇది యింటిపేరు. ఎవరికి పట్టువస్త్రాలు కావలసి వుండిన, ఎవరు పట్టు వ్యాపారం చేయదలచినా సరసమైన ధరకు కొనుగోలు చేయవలెనన్నను యీ పేరు స్ఫురించి తీరుతుంది. ఇంతెందుకు? అది ఒక యాత్రాస్థలము. 'పానగల్ పార్కు' ప్రాంతానికి ఎవరు వచ్చినా ఈ పేరును ఉచ్చరించవలసినదే. శ్రీ కుప్పుస్వామిచెట్టి బయల్పరచే రహస్యాన్ని విన్న తరువాత-ఈ పేరులో ఏదో రహస్యం దాగి ఉన్నదన్న మాట తెలియకపోదు.

'పారంపర్యంగా వచ్చే పేరు, నల్లియొక్క ప్రతిష్ఠ'

నామం విశిష్ట నామము. మా యింటిపేరు నల్లివారు.

మార్కండేయ మహర్షి గోత్రీకులలో దాదాపు నూరుశాఖలున్నాయి. వారువారు గుర్తింపబడుటకు పేర్ల ముందు ఈ శాఖలను తగిలించుకోవటంకూడా జరుగుతుంది. అలాంటి పేర్లలో ఒక పేరు 'నల్లి'. గౌరవార్హమయిన పేరుగాని యిది ఒక గ్రామం పేరుగాని, వాసయోగ్యమునకు అన్వయించు నామము మాత్రంగాదు. మా తాతగారి వలన ఈ పేరునకు ఘనత్వ, వన్నెవాసి లభించినవి. చివరకు ఈ పేరు క్రమానుగతంగా పట్టు పరిశ్రమకు, పట్టునేతకు పట్టు విక్రయమునకు సంకేత నామమయినది. మా కాతాదారులు తమ బంధువర్గీయులను ప్రేమానురాగములతో గౌరవించినట్టు అపారమైన గౌరవం ఈ పేరునకు అందజేయుచున్నారు. కొందరు మాత్రం మా కుటుంబీకులు 'మనియాచి' సమీపమందలి కుగ్రామమైన 'చల్లి'యందు నివసించినట్టు భావించుచున్నారు.

ఆ ప్రాంతము స్వరాజ్యసాధనాయత్నంలో ప్రముఖమైన పాత్ర వహించినదనుట కూడా వాస్తవము. అది నిజమైనది కాదు. మేము ఆంధ్రప్రదేశము నుండి వలసవచ్చిన వారమని తెలియజేయుచున్నాను.

'సుందరమైన తెలుగు సారవంతమైన తమిళము మిళితమైనది'

పల్లవ రాజ్యమంతరించిన తరువాత విజయనగర సామ్రాజ్యము అత్యున్నత దశ నందినది. శిల్పసాహిత్యకళలు మూడు పూలారుకాయలుగా విస్తరిల్లినవి. ఆ రాజ్యపాలకుడు శ్రీ కృష్ణదేవ

రాయ సార్వభౌముడు. ఆయన పాలనా కాలమున రాయలరాజ్యము కాంచీపురమువరకు విస్తరించినది. ఆ సమయముననే చాలామంది నేత పనివాండ్రు తమిళనాడును చేరుకుని స్థిరనివాస మేర్పరచుకొనుట సంభవించినది. చిరకాలముగా ఆ విధంగా తమిళనాడును స్థిరవాసంగా ఎన్నుకొన్నదే మా కుటుంబం కూడ. పద్మసాలె కులస్థులలో సుమారు నూరు శాఖలయందొకటి ఈ నల్లివారి శాఖ. దీనికి సంబంధించిన 'బండారి, సామ' శాఖలు యింకను ఆంధ్రదేశమందే వున్నవి.

స్వయంకృషికి సాటి మరొకటి లేదు.

తమిళ కవీశ్వరుడు, ఋషితుల్యుడైన 'తిరువళ్లువర్' తమిళంలో త్రిరత్నములను స్వయంకృషికి సంబంధించిన వానిని నేత పనికి ముడిపెట్టి తాను తన మేధాశక్తితో సాధించిన వానిని, లోకానికి ప్రసాదించినాడు. వివిధ వృత్తులతో వానిని పోల్చి, సమన్వయం చేసి చూసి, 'నేత పనితో సమానమయినది మరొకటి లేద'ని వ్యక్తం చేసినాడు. ఆ నగ్న సత్యాన్ని మన పెద్దలందరు మననం చేసి చూసి వాజ్మయంలో కూడ నేతకు స్థానమున్నట్లు కనుగొన్నారు. ఇప్పటి 'నల్లి సంస్థను'। మా తాతగారు నల్లి చిన్నస్వామిశెట్టిగారు వారి నలుబడి ఏండ్ల ప్రాయాన సంస్థాపించినారు. అప్పుడు వారు కంచిలో నివసించుచు వుండేవారు.

ఇప్పుడు కాంచీపురం చిన్నకంచి, పెద్దకంచి అను పేర్లతో

వ్యవహరింపబడుచున్నది. ప్రాచీన కాలములో ఈ పురము విష్ణుకంచి, శివకంచి అని వ్యవహరింపబడుచుండెడిది. ఏకాంబరేశ్వరుడు, కామాక్షీదేవికి సంబంధించిన ఆలయములుండుట చేత శివకంచి అనియు, వరదరాజస్వామివారు ఉండుట చేత విష్ణు కంచి అనియు ఆ నామము అన్వర్థమయినది.

చిన్నస్వామిశెట్టిగారి హయాములో, పట్టుపరిశ్రమకు సంబంధించిన పెద్ద కుటుంబములవారు ఈ ప్రాంతములో నివసించేవారు. అవసరంవస్తేనేగాని క్రొత్త విషయాన్ని అన్వేషించాలనే అభిలాష ఎవరికిని పుట్టదుగదా! పట్టు పరిశ్రమకు బాగా గిరాకీ రావటంతో దానిని బాగా విస్తరించాలనే అభిప్రాయం వారికి కలిగింది.

చేనేత పనిలో వారికిగల నైపుణ్యము, అభిలాషలవలన పట్టు నేతయందు మా తాతగారు తమ బుద్ధిని, శ్రద్ధను ప్రసరింపజేసినారు. వృత్తి యందు వారికిగల శ్రద్ధ, నేర్పు ప్రదర్శించి తమ కాతాదార్ల సదభిప్రాయాన్ని చూరగొన్నారు. సకాలానికి చక్కని చిక్కని నాణ్యమయిన సరకును సరఫరా చేయుటకు అలవాటుపడ్డారు. పట్టుదల, ఉత్సాహములువారిని ఆ స్థాయికి తీసికొని పోగలిగినవి. ఆ ప్రాంతాల నివశించేవారి అభిలాషను ముందుగానే ఊహించి, తదనుగుణ్యముగా నాణ్యమైన వస్త్రాలు సరఫరా చేయుచుండిరి. వారు తమ కాతాదారులకు అందించే సరకుయొక్క నాణ్యతవలన ఆ ప్రాంతాన సాటిలేనిపేరు ప్రతిష్ఠలు వారు ఆర్జింపగలిగినారు.

వారికిగల ఆ పేరు ప్రతిష్ఠలు కాంచీపుర పరిసర ప్రాంతములందేగాక మద్రాసు మైలాపూరువరకు వ్యాపించినవి. ఈ కాలంలో మదరాసునుండి కాంచీపురానికి ఒక గంటలో ప్రయాణం చేయ వచ్చు. ఏభై సంవత్సరాలనాటి ప్రయాణ సౌకర్యాలమాటవేరు. ఆనాడు కాంచీకి వెళ్లాలంటే సముద్రాలుదాటి విదేశాలకు ప్రయాణించేటంతటి కష్టముగా భావింపబడేది. ఆ కాలంలో మద్రాసు నుండి కంచికి ప్రభుత్వోద్యోగులకు, 'రైల్వే' పనివారి రాకపోకలకు ఒకే రైలు నడుపబడేది. కంచినుండి మద్రాసుకు ఉదయం మాత్రమ్మే ఒక రైలు నడుపబడేది. 'ఉద్యోగుల బండి' అనే పేరుతో కంచి నుండి మద్రాసుకు ఒకే ఒక బండి నడుపబడేది. అదీ ఆనాటి ప్రయాణ సౌకర్యపు మాట. ఈలాంటి పరిస్థితులలో చిన్నస్వామిశెట్టిగారు మద్రాసు, కాంచీపురాలలో తమ వ్యాపారాన్ని నడుపుకొనేవారు. ప్రయాసతోనే జరిగెడిది. కాంచీపురాన్నుండి, పట్టుచీరెలు, అందలి రకములు ధనికులైన తమ కాతాదార్లకు సరఫరా చేయటంకన్నా మద్రాసు నగరంలోనే స్థిరనివాసం ఏర్పాటు చేసికోవాలని తలంచి మాంబలం 'రైల్వే స్టేషన్' సమీపాన తగిన ఒక వసతియైన ప్రాంతానికి చేరుకొన్నారు.

1928 సం॥లో నల్లిసంస్థ మూలపురుషుడు ఒక సామాన్య చెనెత శ్రామికుడు. మరి ఈనాడు ఒక్క దినానికి 15 లక్షలవరకు నల్లి వ్యాపారం అభివృద్ధి నందినది. ఈ యభివృద్ధి ఎట్లు సాధ్యమయినది? ఈ పరిస్థితి మాయతో మంత్రాలతో సాధింపబడేది.

గాదు. వ్యక్తులు తమ నేత వృత్తియందు తాదాత్మ్యం పొందుట చేతనే యిట్టి స్థితిని అందుకో గలుగుతారు. నిరంతరమైన కృషి నిజాయితీలే వారి మూలధనమని ఎంచి శ్రమించి ఆ శక్తిని ప్రదర్శించి, ఇతరుల మెప్పించునంతటి ఉన్నతస్థితి నందుకొన్న శ్రీ చిన్నస్వామిసెట్టిగారు మొదట సాలెవృత్తిని అవలంబించి, చిన్న వ్యాపారియై, క్రమంగా టోకు వస్త్ర వ్యాపారి కాగలిగినాడు. మొదట్లో శ్రీ సెట్టిగారు కంచినుండి నెలకు రెండుమార్లు మాత్రమే వ్యాపార నిమిత్తమై రాకపోకలు సాగించెడివారు. క్రమానుగతంగా వారానికి రెండు పర్యాయాలు రాసాగినారు. వ్యాపారంలో చెప్పదగినంత అభివృద్ధి కూడా కనిపించిందని గ్రహింపగలిగినారు.

ఇలాంటి రాకపోకలకు స్వస్తి చెప్పాలని మద్రాసు పానగల్ పార్కు సమీపంలో తగిన వసతిలో తమ వ్యాపార సంస్థను సంస్థాపించినారు. ఇదే యిప్పుడు మీరు సందర్శించెడి నల్లిసంస్థ. నివసించే గృహమందు నడిపే అంగడి అనతి కాలంలోనే పానగల్ బజారు వీధికి తరలింపబడినది. తమ బంధువర్గీయుల పరంగా వ్యాపారాన్ని నడిపించుచు శ్రీ నల్లి చిన్నస్వామిశెట్టిగారు తమ దృష్టిని నాణ్యమైన పట్టు వస్త్రముల నేతపైకి త్రిప్పుకొన్నారు. ఆనాటి వారి భావిదృష్టి మూలాన ఈ వ్యాపారము ఈనాడు క్రమాభివృద్ధినంది మహా వటవృక్షంవలె ఎదిగి పెరిగి దట్టంగా వ్రేళ్లూనుకొన్నది. బహుళ అభివృద్ధి నందినది. శాఖోపశాఖలుగా విస్తరించినది. ఏమైనను విధి బలీయమైనదిగదా! ఎంత వారైనా కాలానికి లొంగిపోవలసినదే

గదా! ఆ విధంగా బహుళంగా విస్తరించిన వటవృక్ష ఫలాలను వారు అనుభవించలేక పోవటం దురదృష్టకరము. విధిచేతలు అనూహ్యములు గదా!

తండ్రిగారి అనంతరం

1953 సం॥ నాటికి నేను 12 సం॥ల వయస్సున ఉండగా మా తండ్రిగారైన శ్రీ నల్లి నారాయణస్వామి శెట్టిగారు (శ్రీ నల్లి చిన్నసామిశెట్టిగారి కుమారులు) దివంగతులైనారు. నా సోదరీమణులైన లక్ష్మి, పంకజముల పెంపకము చివరకు నా బాధ్యతకూడా మా తల్లిగారైన శ్రీమతి కన్నమ్మగారిపై బడినది. నా జ్యేష్ట సోదరి రాజమ్మాళ్ కు అనాటికే వివాహమయినది.

నాకు ఉన్నత విద్య అంటవలెనని మా తండ్రిగారు ఎంత అభిలషించినను వారి మరణంతో నాకు ఆ భాగ్యం పట్టలేదు, సరికదా వ్యాపారంలో తప్పనిసరిగా అడుగుపెట్టక తప్పినది గాదు. ఆ కారణంచేత నేను కళాశాల విద్య నభ్యసించుటకు నోచుకోలేదు. మా తండ్రిగారి ఆత్మ నా వెంటనే ఉన్నందున వారి ఆశీర్బలంతో వారు వదలి వెళ్ళిన పనిని నేను చేబట్టినాను. ఇప్పటి నా వ్యాపారాభివృద్ధి దైవ కృపా విశేషమనీ, మాతృదేవి ఆశీర్బలమని నా కాతాదారుల ప్రేమానురాగాలు కారణములని భావిస్తాను. కృతజ్ఞతాంజలి సమర్పించుకొంటాను.

పాఠశాలకు సంబంధించిన లెక్కలందు ప్రావీణ్యత నందు

కొనుటకు స్వస్తి చెప్పి, క్రయ విక్రయపు లెక్కలలో నిమగ్నత కావటం చిత్రాతి చిత్రం గదా!

మా పినతండ్రి శ్రీ నల్లి రంగస్వామిసెట్టిగారికే దక్కుతుంది నన్నింతగా తీర్చిదిద్దిన సత్కీర్తి. వారు కూడా మైలాపూరులో, పాండీ బజారులో వస్త్ర వ్యాపారం ప్రశాంతంగా జరుపుకొను చున్నారు. **1956** సం॥ లో పాఠశాల వదిలి వ్యాపారం లోన ప్రవేశించి, ఐదేండ్ల స్వల్పకాలంలో ఈ వ్యాపారానికి సంబంధించిన మెళుకువలు నేర్చి కొనుటకు కారణం శ్రీ నల్లి రంగస్వామిసెట్టిగారి శిక్షణయే ప్రధాన కారణమని తెలుపుచున్నాను. **1958** సం॥ లో శ్రీమతి సౌభాగ్యవతి అలమేలుతో నాకు కళ్యాణ వైభవం జరిగినది. నా యిద్దరు చెల్లెండ్రకు కూడా వివాహములు జరిగిపోయినవి. నేనిప్పుడు నల్గురు బిడ్డల తండ్రిని. జ్యేష్ఠ కుమారుడు చి॥ రామనాథం, రెండవ కుమారుడు విశ్వనాథుడు, చి॥ గీతా జయశ్రీలు నా కుమార్తెలు.

ఇరవై ఏండ్ల ప్రాయములో వ్యాపార రంగాన దిగిన కాలంలో పెదగా అనుభవం లేని వాడను నేను. కాని దైవానుగ్రహంతో ఈ నాడు వస్త్రవ్యాపారంలో బాగా చేయి తిరిగిన వాడినయినాను. అందులకు భగవానుని, తరువాత మా పెద్దలకు నేను కృతజ్ఞుడను. వివిధములైన రంగుల కలయికలను గూర్చి రాత్రిం బగళ్ళు నేను ఆలోచనా నిమగ్నుడను అని తెలియ చేయగలను. మా కాతాదారులకు ఎట్టివి ఉపయుక్తములో గ్రహించి సిద్ధపరచే ప్రయత్నమే నాది. 'శ్రమయే ఆరాధన' అని ప్రగాఢంగా నేను విశ్వసిస్తాను. 'కృషితో

నాస్తి దుర్భిక్షమ్ జపతో నాస్తి పాతకమ్' అన్న సూక్తి ఉన్నది గదా! వ్యాపార విషయంలో నా నిబ్బరం ఏ మాత్రం సడలలేదు. అందుచేత మా కాతాదారులు శ్రేయోభిలాషులు నా నమ్మకమును వమ్ము చేయరని నమ్ముతాను. ఒక సంస్థను స్థాపించటం రాత్రింబగళ్ళు దానికై శ్రమించటం, కాతాదారులకు విశ్వాసం కలిగించటం, నీతి నిజాయితీలు కనబరచటం, పేరు గడించటం సామాన్యమైన కార్యం కాదుగదా! వ్యాపార వ్యవహారాలు సొంతంగా గ్రహించవలెనన్న అది పుస్తకాల మూలమున సాధ్యమయ్యే వ్యవహారం గాదు. సమస్తమైన మెళకువలు ఒక చోటనే లభ్యములు కావు. ఇంతటి వ్యాపార దక్షత సంపాదించ కలగటం నిరంతర కృషి, అనుభవం, వ్యాపారానుభవం గలవారి సాంగత్యమేనని గ్రహించాను. నల్లి వ్యాపారసంస్థ స్వర్ణోత్సవం చేసికోవలసిన సమయం కూడా సమీపించినది. ఇంతటి విజయానికి కారణాలు - మా నిరంతర కృషి, నిజాయతి, సేవాపరాయణత్వం, క్రమశిక్షణ, 'శ్రమయే ఆరాధన' అనే నగ్నసత్యములే కారణములు.

ఎక్కడ చూచినా 'నల్లిపట్టే'

ఈనాడు నూలు బట్టల రంగుల రకాలకన్న పట్టుబట్టల నాణ్యతయే అధికంగా కనిపిస్తున్నాయి 'మహాకవి భారతి' అన్నట్లు. చేనేత పరిశ్రమ ఈనాడు చాల ప్రాముఖ్యత వహించియున్నది. కాని అగ్రస్థానము వ్యవసాయ వృత్తికే దక్కుతుంది. తమిళ

నాటనే 50 లక్షల చేనేత మగ్గాలున్నాయి. ఈ వ్యవస్థ 30 లక్షల మందికి జీవనోపాధి కల్పించినది.

ఈ పరిశ్రమ పెంపు చెందుటకు ప్రభుత్వ సహాయము ధన రూపాన అప్పులు లభించుటయే కారణము. ఏబది సంవత్సరాలకు ముందు ఇందులకై ఏ కొద్ది వసతులు మాత్రమే కల్పింపబడినవి. చేనేత పరిశ్రమ కూడ ఈనాడు పెరిగినంతగా పూర్వము లేదు. ఇంతటి పెంపు మా పరిశ్రమకు లభించుటకు కారణము మా వ్యాపారముపైన గల శ్రద్ధ, ఉత్సాహప్రోత్సాహములే కారణములు. వ్యక్తిగతంగా, సమిష్టి కృషిమూలంగా ఈ స్థితిని అందుకోగలిగినాము. వాస్తవమునకు ఈ వృద్ధి చెప్పుకోదగిన అభివృద్ధి అని, సమిష్టి కృషియే ముఖ్య కారణమని నా భావన. ఇంతటి అభివృద్ధికి కారకులు మా పెదలే అని నేను తరచు నా చరిత్రను తిరిగి చూచుకొనుచుందును. మననము చేసికొందును.

* ప్రాథమిక దినాలలోని జ్ఞాపకాలు

పట్టుబట్టలను మదరాసులో మా తాతగారు విక్రయించుటకు ప్రారంభము చేసినను వారు తమ కాలమును పూర్తిగా అందులకే విఏయోగించ లేకపోయిరి. మొదట పట్టుచీరలు ఒకే ఒక మగ్గములో నేయబడుచుండెడివి. అవే మా కాతాదారులకు సరఫరా చేయబడుచుండెడివి. క్రమంగా నేత పరిశ్రమలో

అరితేరినవారై అనేక మగ్గాలకు అధికారులయినారు మా తాతగారు. ఇక, వారి దృష్టి బట్ట నాణ్యతను మెరుగు చేయుటలో, పెంపొందించుటలో కేంద్రీకరింపబడినది.

ఆ రోజుల్లో పట్టుచీరె 12 రూ॥ లేక 20 రూ॥లకు అమ్మబడుచుండెడిది. ఇలాంటి చీరెల విక్రయం, మా బంధువులపై బెట్టి తన మనస్సున బట్టల ఉత్పత్తి పైననే కేంద్రీకరించినారు. మా పినతండ్రి అంగడి వ్యాపార పెత్తనం వహించుచుండెడి వారు. మా తండ్రిగారు శ్రీ నల్లి నారాయణసామిసెటిగారు మాత్రం బొంబాయిలో స్థాపింపబడిన 'జానకీ నేత పరిశ్రమ కేంద్ర' మందలి పనివారికి శిక్షణ నిచ్చే నిమిత్తము అక్కడే ఉండిపోయినారు.

ఈ పరిస్థితులందు మద్రాసు నగరాన మా వ్యాపారం క్రమాభివృద్ధినందుకొన్నది. ఆ కారణం వలన మరల మా తండ్రిగారు మదరాసునకే రావలసి వచ్చినది. 1948 నుండి 1951 సం॥లలో మదరాసులో నల్లి పట్టుబట్టల వ్యాపారం శిఖరాగ్రాన్ని అందుకొన్నది. ఈ సమయం పట్టు పరిశ్రమను బృహత్పథకంగా విస్తరించవలసిన అగత్యం ఏర్పడినది. ఉత్పత్తిదారులు, విక్రయదారులు పట్టుబట్టల పరిశ్రమలో ఒక్క కాంచియందేగాక ఆరణి, బెంగుళూరు, కాశీ మున్నగు ప్రాంతాలలో అధికసంఖ్యలో పెరిగిపోయినారు.

* పెద్ద కుటుంబం, గర్వించదగిన కుటుంబం

మా తాతగారైన శ్రీ నల్లి చిన్నస్వామిసెట్టిగారికి యిద్దరు

భార్యలు. పెద్ద భార్యవలన ముగ్గురుకుమారులు, చిన్న భార్యవలన అర్గురు కుమారులు కలిగారు. ప్రాథమిక దశలో మా పినతండ్రి గారి సహాయ సంపత్తులతో జరిపే వ్యాపారంలో సాలుకు 2½ లక్షల ఆదాయం మాత్రమే. అదే సమయంలో త్యాగరాయ నగరు పాండీ బజారులో మరొక అంగడి స్థాపింపవలసి వచ్చినది, అక్కడ కూడ సాలునకు 2½ లక్షల వ్యాపారం మాత్రమే జరుగుచుండెడిది.

* నిజాయతి, కృషి, బహుభాగ్యదాయి.

ఈ పరిస్థితులలో మా పినతండ్రి మా సంస్థనుండి తొలగిపోయినారు. 1953 నుండి 1960 సం॥ లలో మా తండ్రిగారైన శ్రీ నారాయణస్వామి సెట్టిగారు బాధ్యత వహించి వ్యాపారం జరిపించే కాలంలో క్రయ విక్రయాలలో సాలునకు 20 లక్షల రూప్యములవరకు వృద్ధినందినది. ఏడు సంవత్సరాల వ్యవధిలో మా పినతండ్రి వ్యాపార సారధ్యం వహించిన రోజులలో 20 నుండి 28 లక్షల వరకు వ్యాపారం పెరిగినది.

1961 నుండి వ్యాపారం నా పెత్తనం బరువు బాధ్యతల క్రింద కొనసాగింపబడినది. ఇప్పుడు వ్యాపారం 14 కోట్ల రూ. వరకు అందుకొన్నది. ఈ యభివృద్ధి 22 సం. లుగా అంచనా వేయవచ్చు. మా పెద్దల నిరంతర కృషి, వ్యాపారమందు కనబరచిన పట్టుదల, నీతి నిజాయతీలవలన మా కాతాదారులను, వ్యాపారస్థులను సంతోషపెట్టగలిగినారము. మా ఆనందాతిశయములకు హద్దులు లేవు. దానితో 'నల్లి' అంటే పట్టుబట్టల పరిశ్రమకు సరఫరాకు సంకేతనామమయినదని అందరు గ్రహించినారు.

* కంచి పట్టు అందరిని ఆకట్టుకొన్నది.

స్త్రీలకు కావలసిన వివిధ రంగుల చీరలు, బంగారు రంగుల అంచుల చిత్రీకరణ, బట్టల నాణ్యతతో అనేకములు సరఫరాచేయగలిగితిమి. వివిధములైన రంగుల కలయికతో, పనితనపు నేర్పుతో తయారు గావింపబడిన పట్టు చీరెలను గూర్చి మాట్లాడుటకు, ఊహింపరానంతటి ఔన్నత్య స్థితినందు కొన్నది. ఈ విషయానికి ఉపమానంగా 'మహాకవి' భారతి పాంచాలీ వస్త్రాపహరణ సమయంలో దుర్యోధనుడు చూచిన చిత్ర విచిత్ర పట్టువస్త్ర సముదాయము అని చమత్కరించినారు. అ కల్పన యదార్ధ మనిపించింది. మేము సరఫరాచేయు తళతళలాడు రంగుల బట్టలు, పట్టు వస్త్రాలు, మహారాజులు, రాణులు, ధనవంతులు నిరంతరం ధరించుటయేగాక అనాదినుండి బహూకృతులకు ఉపయుక్తములుగ ఉండెడివని ప్రసిద్ధి. ఈ విషయాన్ని వివరించే సాక్ష్యాధారాలు మన వాజ్మయములో ఇతిహాస పురాణాదులందు, వస్త్రధారణాదులు వివరించే సమయంలో కోకొల్లలుగా కనిపిస్తాయి. పట్టు పరిశ్రమ బెంగుళూరు, వారణాసులందు నేత నైపుణ్యానికి బట్టల అందానికి, కళానైపుణ్యానికి పేరుపొందటం వాస్తవమనిన కాదనే వారుండరు. ఇక, కాంచీ నగరం ప్రస్తావనకువస్తే శిల్పకళా నైపుణ్యానికేగాక సాహిత్య పరమైన ఉత్తేజానికి కూడా పేరు పొందిన వారున్నారు. కాంచీపురం శిల్పకళకు, సాహిత్యానికి రాజకీయాలకు, మత వ్యవస్థలందు పేరుమోసినది. ఇది పట్టునేత

పరిశ్రమయందు ఎనలేని పేరు ప్రతిష్టలు ఆర్జించిన ప్రదేశం. పూర్వంనుండి ఈ ప్రదేశము ఖండ ఖండాంతర ఖ్యాతి నార్జించిన ప్రాంతము. కంచి పట్టు, నేత సౌలభ్యానికి, విచిత్ర జరీధారణకు కళా నైపుణ్యానికి చెరగిపోని వెలిసిపోని రంగుల కలయికకు అనాదినుండి వన్నెగాంచినది కాంచీపురం. గంగా పవిత్ర జలం రోగనివారణకు ఔషధ ప్రాయమయినట్లు, కావేరి జలం మానవులకు పుష్టి నిచ్చినట్లు, పాలారు ఏరు పట్టుయొక్క వన్నె వాసికి అందచందాలకు కారణమనుటలో ఆక్షేపణలేదు. కర్నాటక స్టేటులో 'చిట్లగట్ట' గ్రామంలోని నూతి నీరు యిదే విధముగా ఉంటంచేత, ఆ నీటిని భద్రపరచే ప్రయత్నాలు కూడ జరిగినాయి. ఇందు మూలాన వైజ్ఞానికంగా కూడా ఈ విషయంలో ఆక్షేపణ చెప్ప వీలుగాని రీతిలో ఈ విషయం చెప్ప[illegible]

102874

* పట్టు పరిశ్రమే స్త్రీల గానం

गुरुकुल कांगड़ी
पुस्तकालय

పట్టు పురుగులనుండియే పట్టు ఉత్పత్తి. మల్బరీ, మూగా, టస్సార్, ఈరి అనే పేరులతో వ్యవహరింపబడే పురుగులనుండియే పటు ఉత్పత్తి. మనమే ఈ పురుగులను పెంచి, వానినుండి ఉత్పత్తియగు దారాలను సేకరించే పరిశ్రమ పెట్టుకొన్నందున బాగా ప్రయోజనం ఉంటుందిగాని, అది బహు కష్టనష్టాలతో, వ్యయ ప్రయాసలతో కూడిన పని. ఈ పరిశ్రమాభివృద్ధికి కేంద్రం, ప్రాంతీయ ప్రభుత్వాలు ధన సహాయ సంపత్తులు

కూడా అందించుచున్నారు. రాబోవు కాలంలో బహుశా మేము కూడ యీ పద్ధతిని అందుకోవచ్చు.

* పట్టులేని ఉత్సవం లేనేలేదు.

ఏ కల్యాణం విషయం అనుకొన్నా, ఏ ఉత్సవ ప్రసక్తిని ఊహించినా పట్టుదుస్తులు, వస్త్రములే మన మనస్సులలో మొట్టమొదట కదలాడుతాయి. స్త్రీలు వయోభేదం లెకుండా పట్టు చీరలే కావాలంటారు. ప్రాచీన కాలమునుండి కూడ పట్టు వస్త్రాలధారణ వారి వారి అంతస్థులను తెలుపుతుందని భావన. సర్వేసర్వత్రా పట్టువస్త్రాల పవిత్రతకు, ఆడంబరానికి తగినవని భావిస్తుంటారు. మొదట్లో తొమ్మిది గజాల చీరెలను మాత్రమే నేయించేవారం. అలాంటి వానిని ముఖ్యమైన పరిస్థితులందు మాత్రమే ఉపయోగించేవారు. కాని కాలం మారింది. ఇప్పుడు అన్ని జాతులవారు పట్టుబట్టలను విరివిగా వాడుచున్నారు. ఈ మార్పు రావడానికి కారణం బహుశా మేము ఉత్పత్తిచేసే వివిధ రంగుల బట్టలు, డిజైన్లు అనే భావిస్తున్నాం. హరివిల్లునందు ఏడే రంగులు కాని మేము సరఫరా చేసే దుస్తులు శతాధిక రంగులుగలవి. కాలానుగుణ్యంగా డిజైన్లు మారినా ప్రజలకు వాని సాఖ్యతపై మోజు అధికం. అలాంటి బట్టలు కాతాదార్లను ఆకర్షించటమే గాక మా కీర్తిని పురోభివృద్ధిని హెచ్చిస్తున్నాయి. ఈ వ్యాపారం వలన మాకు గలిగిన గొప్ప సంపద యిది అని చెప్పవచ్చు.

* పరిశ్రమయందలి నైపుణ్యం.

విద్యగాని, కళగాని, పరిశ్రమ స్థాపనంగాని చక్కగా గ్రహించుకోవాలంటే అభ్యాసం ఉండవలెను. చిత్రలేఖనం హస్త నైపుణ్యంచేత, స్వారస్యమైన భాష నిరంతరం మాట్లాడటం వలన అభ్యస్తమవుతుంది. ఒక చిత్రాన్ని చూచి చిత్రించవచ్చు. ఒక పాటను అనుకరించి పాడవచ్చు. కొన్ని విద్యలందు పూర్ణత సాధించాలంటే నిరంతర కృషి అవసరం. పట్టునేత అట్టికోవకు చెందినది. కంచిపట్టు బట్టలు అందరినీ ఆకట్టుకుంటాయంటే వాని రంగుల మిశ్రణం, కళానైపుణ్యములే కారణములు. పూర్వం ఉన్న రంగుల కలయిక చేసే విధానం ఈనాడు మాసి పోయినది. క్రొత్త విధానాలు చోటుచేసికొన్నవి. ఇలాంటి 'డిజైన సెంటర్లు' నేత పనివాండ్ర సేవా సంస్థలు కేంద్ర, ప్రాంతీయ ప్రభుత్వాలు పలు ప్రదేశాలందు నెలకొల్పుటచేత ఒక స్టేటునుండి మరియొక స్టేటులో గల భావాలు ఒకరి నుండి మరొక ప్రాంతం వారు తెలిసికోవటం సంభవమయినది. వారు కూడ ఎట్లు 'డైయింగు' చేయవలెనో, ఎలాగు 'డిజైను'లకు కావలసినది సిద్ధముచేసి కోవలెనో అనే విషయాలను కూడ బోధించుచున్నారు. అందువలన దేశ వంశ పారంపర్యంగా వచ్చిన ఘనత క్రమంగా క్షీణదశకు వచ్చినది. మూడు సంవత్సరాలకు ఒకమారు పైన పేర్కొన్న సంస్థలు రకరకాల డిజైన్లు, డైయ్యాలు అందులకు కావలసిన రసాయనక పదార్థములు ప్రకటించటంచేత, విపులీకరించుటచేత భావి పౌరుల-

దృష్టిని అవి ఆకట్టుకోగలవు కాబట్టి మా శ్రమ కూడ చాల సుకరము కాగలదు. డిజైన్ కేంద్రాన్నుండి వెలువడే ఈ సరఫరా వలన మాకు మా పరిశ్రమకు చాల ఉపకారం చేసిన వారవుచున్నారు.

శ్రీమతి 'పీపుల్ జయకర్'గారు చేనేత పారిశ్రామికులకు పెద్దగా వ్యవహరించిన కాలంలో యిలాంటి డిజైన్ కేంద్రాలు భారత దేశమంతట స్థాపింపబడినవి. పట్టుచీరెల విషయంలో, నేత విషయంలో, డిజైన్ల విషయంలో ఆమె గైకొన్న శ్రద్ధాసక్తులు ప్రశంసా పాత్రములు. సమర్థులైన వారిని నూతన 'డిజైను'కు కావలసిన చిత్రములు తయారుచేయు వారిని అన్ని కేంద్రములలో నియమించిపరిశ్రమకు అపారమైన సేవచేసినది. వివిధప్రాంతాలలో వారికి సులభముగ బోధపడేలాగున కావలసినడిజైను, కళా నైపుణ్యము అందులకు కావలసిన సాహిత్యం తెలియజెప్పెడి సమర్థులను నియమించి ఎనలేని ఉపకారము చేసితిరి. అనాటివరకు వారేర్పరచుకొన్న డిజైను ఉత్తమ తరగతికి చెందినవైనా చాల స్వల్ప సంఖ్యలోనే ఉండెను.

నేత పనివాండ్ర సామూహిక కేంద్రాలలో పాతకాలపు ఈ నమూనాలనే అనుకరించుచుండెడి వారు. అవి ఆంగ్లేయుల కాలమునాటివని కూడ వారు గ్రహించినారు. అందుచేత కూడ క్రొత్తదనం డిజైన్లలో బాగా విస్తరింప బడినది. పట్టు వస్త్రముల విషయములో క్రొత్తదనమునుకూడ తీసికొని రావలెనని క్రొత్త

పద్ధతులు అనేకములు అమలు చేయబడినవి. అంతేగాక వారు యీ నూతన పద్ధతిని, నూతన దృక్పథం అలవరచుకొనవలసినదిగా ప్రజలకు విజ్ఞప్తి చేసినారు కూడ.

కాంచీపురంలో నేత పనివారి సేవాసంస్థా కేంద్రము కూడ నేతవాండ్ర అభ్యుదయం నిమిత్తం స్థాపింపబడినది. అందు ముఖ్యముగ క్రొత్త డిజైన్లు, వివిధ రంగులు పట్టు చీరెల పనితనమునకు సంబంధించినవిగా నుండెను.

* కళాత్మకమైన నేత మగ్గాలు

వ్యవసాయదారునకు, వ్యవసాయం పెంపొందించుకొనుటకు ఎట్లు సారవంతమైన భూమి కావలయునో, అట్లే పట్టునేత పరిశ్రమకు నాజూకైన మగ్గాలు విశేషంగా అవసరం. మాకు సంబంధించిన మగ్గాలు, పలు ప్రాంతాలలో- అనగా కాంచీపురం, ఆరణి, కుంభకోణం లాంటి ప్రాంతములందు గలవు. అవియేకాక యితరులనుండి ఎరువు తెచ్చుకొన్నవి కూడ పలుప్రాంతములలో కూడ గలవు.

ఇన్ని ప్రదేశాలలో నేతమగ్గాలు ఏర్పాటుచేసుకొన్న కారణమేమంటే, సంక్రాంతికి, ఉగాదికి, దీపావళికి మరియు కల్యాణాలకు, ఉత్సవములకు విందు వినోద సందర్భములకు కావలసిన రకాలు, కావలసినన్ని మా కాతాదారులకు సరఫరా చేయుటకొరకేనని వివరించుచున్నాను.

ఇలాంటి నాజూకైన నాణ్యమయిన పట్టువస్త్రాల ఉత్పత్తి అభివృద్ధి చెందటమేగాక కావలసినవారికి సకాలమునకు అందజేయటమేగాక మాకు వలసినంత లాభార్జనకు కూడా కారణములైనవి. ఇట్టి పరిస్థితిని మేము అందుకోవటంతో, ప్రజలు నవరాత్రికి ఏ క్రొత్త రకాలు రాబోవుచున్నవో అని ఆకాంక్షతో ఎదురు చూచుట కూడ జరిగినది.

మా వృత్తికి సంబంధించినంతవరకు ఈ పరిస్థితి మాకు విజయం చేకూర్చినదనే మా విశ్వాసము.

డిజైన్ కేంద్రమునుండి మాకు లభించిన సలహాల ననుసరించి ఎప్పటికప్పుడు క్రొత్త రంగుల కలయిక చేయటం జరుగుచున్నది. మిశ్రితములను శ్రద్ధగా గమనించుచున్నాము. వివిధ రంగుల కలయికవలన క్రొత్తదనం ఏమైనా ఏర్పడునా అని మేము కూడ అప్పుడపుడు ప్రయోగములు కూడ చేయటం అలవాటు.

ఈ విధంగా రంగుల కలయికకు సంబంధించిన ప్రయోగములు మేము చేయటంలో అంతరార్థం ఏమంటే కొన్ని రంగుల వస్త్రములు వృథాగా మిగిలిపోకుండా, ఏదో ఒక క్రొత్తదనం మార్కెట్టులో ప్రవేశపెట్టుటకే అని గ్రహించవలెను.

అంతే కాకుండ కాలానుగుణ్యంగా ప్రజలలో వారి అభిరుచులందు కలుగు మార్పులు, వారి ఫాషన్లు గమనించి వస్త్రములు తయారుచేయుటయే మా లక్ష్యము. అందువలన మా ప్రయ

త్నాలు నిరంతరం సాగుచునే వున్నవి. అన్నిటినిమించి మా కాతాదారులే మాకు క్రొత్త క్రొత్త డిజైన్లు, తరచు సలహారూపమున అందించుటకూడ జరుగుచున్నది. మరికొందరు కాతాదారులు క్రొత్త ఆలోచనలు రేకెత్తించు మార్గాలలో కావలసిన డిజైన్లు రకాలు, రంగులు, జరీ మున్నగువి వరాలతోకూడ మాకు అందజేయుటం కద్దు. ఇది మేము మహదవకాశంగా స్వీకరిస్తాము.

మేము క్రొత్త డిజైన్లు మార్కెట్టులో ప్రవేశపెట్టామంటేనే మాకు తృప్తి, ఈ పద్ధతి మూలంగా ఏ మాత్రం లాభించగలదు అనే ఆలోచన మాకులేదు.

ఒక క్రొత్త నమూనాను పెద్దగా డిమాండు లేకపోయినపుడు- అట్టి వానిని తరచు సరఫరాచేసి చేతులు కాల్చుకొనుట మా కిష్టము లేదు. కారణము పట్టుబట్టలు మిల్లు బట్టలవలె వేలగజాలు నేయటం సంభవంగాదు. సాథ్యమూగాని అంశము. అంత మాత్రమే గాక మాకు అంతటి అనుభవం కూడా లేదు.

పట్టుబట్టలు అతి వేగముగా నేయుటకు వీలైన మార్గాలు లేవు. ఒక్క పట్టుచీరను చేనేత మగ్గంపై తయారుచేయుటకు 20 లేక 25 దినముల వ్యవధి కావలెను. అంత మాత్రమే గాక వ్యక్తిగతంగా పర్యవేక్షణ, శ్రద్ధ నైపుణ్యము కఠినమైన దీక్ష కావలెను- అనగా పరిపూర్ణంగా వ్యవధి, నిఘా కావలయునని భావము. ఈ విషయాన్ని పురస్కరించుగొనియే పట్టుచీర వెల నిర్ణయింపబడుచున్నది.

పనివాండ్రే నేత పరిశ్రమకు వెన్నెముక వంటివారు.

సామాన్యమైన అరణి పట్టుచీరె నాల్గు దినాలలో తయారు చేయవచ్చును గాని మంచి విలువ గల క్వాలిటీ కంచి పట్టుచీరె తయారగుటకు 15 లేక 20 దినముల వ్యవధి కావలెను.

కుటుంబ సభ్యులందరు కలిసి కట్టుగా నేస్తే రెండు పట్టుచీరలు ఒక్క నెలకు నేయవచ్చును. అందు మూలమున వారు 1000 రూ॥ సంపాదించుకోగలుగుదురు. దినానికి 30 రూ॥ ల వంతున ఒక్కొక్క కుటుంబానికి చెందగలదు. వారి పనితనమునకు ఇంత మాత్రమే చాలునా? అంతేగాక యింతకన్నా అధికంగా గిట్టుబాటు కాగలదనే నమ్మకం కూడా లేదు.

సంవత్సరమంతా కష్టపడినా అంతకుమించి గిట్టు బాటు కాపటం కూడా సందేహాస్పదమే. నేత పనివారి జీవితాన్ని గమనిస్తే అది పట్టు వలె మెరసిపోతూ దుప్పట్ల వంటి జీవితం మాత్రమే.

కాలం మారుచున్నది. ప్రభుత్వం, కోపరేటివ్ డిపోలు, సొసైటీలు పనివాండ్రకు అండదండలు కల్పించుచున్నారు.

1947 వ సం॥ లో మనకు స్వాతంత్ర్యం సిద్ధించినది- అంతతో మనకు రాజకీయ స్వాతంత్ర్యమే గాక ఆర్ధిక రంగాన కూడా స్వాతంత్ర్యము సిద్ధించినది. అందు మూలమున అనేక ఆర్ధిక సమస్యలు పరిష్కరింప బడినవి.

స్వాతంత్ర్యానంతరమే పరిశ్రమ యందు మార్పులు, పారిశ్రామిక విభాగాలలో చెప్పదగిన మార్పులు కలుగుటకు అవకాశం లభించినది.

పట్టుపరిశ్రమ యందును యిట్టి మార్పులు సంభవించినవి.

ఇతర పరిశ్రమలవలెనే పట్టుపరిశ్రమ యందును మార్పులు చేర్పులకు నాంది పలుకుట ప్రారంభమయినది. పట్టుపరిశ్రమ వృత్తిగా గలవారికి కూడా ఈ మార్పులు వర్తించినవి.

గాంధీజీ స్వదేశ ఉద్యమంలో ఖాదీ పరిశ్రమ చేనేత పరిశ్రమలు క్రొత్త జీవితములను పుంజుకొన్నవి. చేనేత పరిశ్రమయు పుంజుకొన్నది.

స్వరాజ్యం రాకముందు పట్టు పరిశ్రమలో నాల్గు వర్గాల పనివాండ్రు మాత్రమే కాంచీపురంలో వుండెడి వారు. నేతవాండ్రు, మాష్టరు నేత పనివారు, టోకు వ్యాపారస్తులు, చిన్న వ్యాపారస్తులు మాత్రమే యుండిరి. వారు యీ పరిశ్రమను, ఈ వ్యాపారాన్ని మాత్రమే నమ్ముకొని యుండిరి.

స్వరాజ్యం లబ్ధమైన అనంతరం దేశంలో జరిగిన మార్పుల వలన కాంచీపురం పట్టు పరిశ్రమ కూడా వివిధములైన మార్పులకు లోనైనది.

నేత పని వాండ్రే వారు నేసిన చీరెలు, ధోవతులు వారు

స్థాపించిన 'డిపోల' మూలమున టోకు వర్తకులకు, చిల్లర వర్తకులకు విక్రయించుచుండెడివారు. ఈ పద్ధతి ప్రకారము రెండు లాభములు చేకూరినవి.

1. వారితో ప్రత్యక్ష సంబంధము 2- తమ సరకు లందలి లాభములు విక్రయదారులకు వారి నుండి శ్రమించిన వారికి చెందటంతో, తమకు లభించిన లాభములకు మురిసి పోవుట పొంగి పోవుట సంభవించినది.

నేత పరిశ్రమకు సంబంధించినంతవరకు కో ఆపరేటీవ్ సొసైటీలకు చెందునంత వరకు, కాంచీపురంలోని సొసైటీలకే ప్రాముఖ్యత దక్కుతుంది. అందులకు ముఖ్యకారణం ఆ 'సొసైటీ'లు అతి పురాతనమైనవి.

తక్కిన వితిరుభువనమునకు, కుంభకోణమునకు చెందిన 'సొసైటీలు' అని గమనించవలసిన అంశం.

ఆ కారణాలవలన పట్టుపరిశ్రమతో ముడివైచుకొన్న శ్రామికులకు శాంతి, నమ్మకములు ప్రగాఢంగా ఏర్పడుటచేత పరిశ్రమ దినదినాభివృది నందుకొన్నది.

* ఆలోచనలెన్నో అన్ని రంగులు

ఒక సమయంలో గాఢమైన రంగులు ఆకుపచ్చ, ఎరుపు, నలుపు మొదలుగాగల రంగులు పట్టునిగారంలో కనిపించుచుండెడివి.

పలుచని రంగులు- అనగా తెలుపు మిశ్రితమైన నీలిరంగు, స్వల్పంగా ఎరుపురంగు సమ్మిశ్రితమైన రంగుబట్టలు అపూర్వముగా తయారుకాబడే కాలం ఒకనాటి కాలం.

కాని, ఈనాడు పట్టుచీరెల్లు వివిధ రంగుల కలయికతో బయలుదేరుచున్నవి. అనేక రంగుల ఛాయలతో, రెండు రంగుల కలయికతో, మూడు రంగుల కలయికతో, చివరకు అనేక రంగుల మిశ్రణముతో బయలుదేరుచున్నవి, తయారుచేయ బడుచున్నవి.

ఇట్టి వివిధ రంగుల మార్పులకు కారణములేవి?

అలాంటి వానిని సిద్ధం చేసే పద్ధతి యేది??

ఈ విధంగా పరామర్శించేలాగైతే ఒకే ఒక నగ్న సత్యాన్ని మాత్రము గ్రహింపగలుగుచున్నాము.

ఎట్టిదది? మన అభిలాషయే కారణము, మన మనస్సే ముఖ్య కారణము అని గ్రహింపగలం.

ఆంగ్లేయుడైన 'కీట్సు' మహాకవి 'ప్రపంచమందలి అన్ని వస్తువులలో, మిక్కిలి ప్రాముఖ్యత గలది మనస్సే' అని నిర్వచించినాడు.

'మన ఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షణమ్' అని మన సూక్తి. మనసు బహు విచిత్ర ప్రకృతి గలది. క్షణ క్షణానికి

మార్పుచెందే ప్రకృతిగలది. బంధనమునకు, మోక్షమునకు మనసు పోకడలే కారణములు గదా!

ఇక స్త్రీల చిత్తములు చంచలాతి చంచలములు. క్షణ చిత్తములు. మంచి రంగుల కలయిక, చీర అంచులు, బట్ట యొక్క లావణ్యం, మృదుత్వాదులు స్త్రీలను ఎక్కువగా ఆకర్షిస్తాయి.

అంతగా ఆకర్షణీయమైన చీరెలను వారి ముందుంచినా వారికి తృప్తి సంతోషం కలగదంటే ఆశ్చర్యంలేదు. అందులకు ముఖ్య కారణం మరొక చీరె అదే వెరైటీలో, అదే ఛాయతో తనకు ధారణకు ఉండనే ఉన్నదన్న అభిప్రాయమే కాని వేరుగాదు.

దాన్నిబట్టి చీరె ఛాయ ముఖ్యం గాని, దాని 'డిజైను' కాదని అర్థమయినది. చీరెల నాణ్యతలో, ఛాయల పొందికలో లోపం కనిపించినదంటే వారిలోగాని కొనువారిలోగాని నిరుత్సాహత కనిపిస్తుంది.

అలాంటివారు అన్నివిధాల వారికి ఒప్పిదమైన చీరే అయితే రూ. **500**, రూ. **1000** వరకు క్రయం చెల్లించుటకు వారు వెనుకాడరు.

ఈ కారణాలన్ని గ్రహించి, స్త్రీల మనస్తత్వాన్ని వస్త్రధారణా విషయంలో వివరంగా గ్రహించి, మా సాయశక్తుల కృషిచేసి, కొనుగోలు జేసేవారికి తృప్తికరంగా, అభిరుచికి అనుకూలంగా అనేక విధాల ఆలోచించి బట్టలు తయారుచేయుట అందరు గ్రహించిన

విషయమే. ఎన్ని క్రొత్త 'డిజైన్లు'తో బట్టలు వెలువరించినా ఇంకా చాలనట్లే కనిపించుచున్నది. బట్టలందు నాణ్యం, తరచు మార్పులను స్త్రీలు చాల మెచ్చుకొంటున్నారు. అందుచేత స్త్రీ జనాన్నుండి మాకు మంచి ఆదరాభిమానాలు లభిస్తున్నాయి.

బాగా ప్రసిద్ధమైన సూక్తి 'చరిత్ర పరిస్థితులను పునరుద్ఘాటించు'నని మేము గ్రహించియే యున్నాము.

కొన్ని రకాలు చుక్కల చీరెలు, చక్‌టైపు చీరెలు మా తాత గారి హయాం నాటివి చాల అరుదుగా కనిపిస్తున్నాయి. అయినా, సాధారణమైన ఛాయలతో సిద్ధమైనవి సరిక్రొత్త రకాలని చెప్పటం కూడా జరుగుచునే యున్నది.

నెమలి కంఠపు రంగుతో ప్రకాశించెడివి రంగుల కలయికలతో తయారైనవి, కొట్టవచ్చినట్లుండే నీలం తెలుపుల కలయికల చీరెలకు చెప్పరాని గిరాకి కనిపించినది. విక్రయం రీత్యా కూడా బాగా అనుకూల దాయకంగా కనిపించినది. మిశ్రమ రంగుల కలయికతో కూడిన పడుగు పేకలతో నేసినవి బాగా స్త్రీ జనాన్ని ఆకర్షించుచున్నవి.

ఫేషన్లు అనతికాలంలోనే మార్పులందుకొంటున్నాయి. ఈ రోజు ఫాషన్ రేపటికి పాతదై పోతున్నది. అందువలన లభ్యమైన వానిని చాల దినాలవరకు జాగ్రత్తగా ఉంచుకోవడం కూడ జరుగు

చున్నది. నాజూకు నాణ్యతలందు మెరుగు కనిపించే చీరెలను తయారు చేయకున్నట్లయితే, ప్రజలు మమ్ము చులకనగా చూడగలరు. అందుచేత ప్రజలతో ఈ విషయంలో మేము సన్నిహిత సంబంధాలు పెంచుకొంటాము. పట్టు కలయిక ఎంత గాఢంగా ఉంటుందో అంతటి ప్రగాఢంగా పెంచుకొంటాం.

అంతేకాక, వారిని బాగా అర్థం చేసికొని వారికి ఏవి కావాలో వానినే సమయానికి అందించుచు సేవచేస్తాం. మా వ్యాపార రహస్యమే యిది.

* కాలాను గుణ్యంగా గ్లామరు మారుతుంది.

ఫ్రంటు పీసుకన్నా బార్డరు (అంచు) చాల ప్రాముఖ్యం వహిస్తుంది పట్టుచీరె నేతలో, విక్రయంలో. నదులయొక్క రెండు ఒడ్డులు గ్రామంలోకి నీరు ప్రవహింప చేయుటమే కాకుండా కాల్వలద్వారా పారి, నీరు పృధాకాని విధంగా పట్టు చీరెల బార్డర్లు వానికి శోభను కలుగజేయగలవు. చీరె సౌందర్యాన్ని కాపాడగలవు.

ఇటీవలి రోజులలో ఒక ప్రత్యేకమయిన చీరె మూడు భాగాలుగా విభజింపబడినది. ఎనిమిది గజాల చీరె దాని బార్డరు పొడవు 16 అంగుళాలు, రెండు వైపులా 16 అంగుళాల వెడల్పున నేయబడింది. ఒక సమయంలో యిలాటి చీరపై చాల మోజు ఉండెడిది.

కాలానుగుణ్యంగా ప్రజల అభిరుచులయందును మార్పులు

రాసాగినాయి. బార్డరు 8 అంగుళాలకు తగ్గింపబడినది. అటు తరువాత 2 అంగుళాల బార్డరు జరీ చీరెలు ప్రసిద్ధికి రాసాగినాయి.

1978-79 సం॥ లలో మరొకమారు పట్టుచీరెలు 7 మొదలు 8 అంగుళముల జరీ అంచులవి బాగా ప్రసిద్ధి నందుకొన్నాయి. ఇలాంటి మార్పులకు అభిలాష కనిపింపజేయుట తప్ప వేరే కారణ మేమీ లేదు. మానవ మానశిక ప్రవృత్తి యందు మార్పులే.

ఒకప్పుడు అయిష్టత కనిపింపజేసినవి ఈ నాడు చాలా ప్రసిద్ధికి రాసాగినవి. అయితే పాతవని నిరసించిన వాటిలో స్వల్ప మార్పులు చేసినంత మాత్రముననే అవి బాగా చెలామణి కాసాగినవి. దీనిని బట్టి క్రొత్త ఒక వింత పాత ఒక రోత అని వారి అభిప్రాయం.

పరిశ్రమకు డిజైన్, వెల రెండూ రెండు నేత్రాల వంటివి. ఈ రెండు విషయాలను జాగ్రత్తగా ఆలోచించి మెలగకపోయినచో పరిశ్రమాధారంగా జీవనం సాగించే వేలాది పనివాండ్రకు జీవనాధారం పై దెబ్బ తీస్తుంది.

అందుచేత స్వవిషయం ఒక ప్రక్క గమనించటంతో పాటు పనివాండ్ర బాగోగులు కూడా గమనించుచుందుము. అంత మాత్రమే గాక కొనుగోలు చేయు వారి అభిలాష, అభిరుచులను కూడా గమనించుచుందుము.

అంచు ంతా *!రేల

ఒక పట్టుచీరె అందంగా వున్నదన్నచో దాని సౌందర్యమంతా దాని అంచునందు కనిపించెడి జరీ బార్డరే కారణములు. ఇటీవల కాలములో పట్టుచీరెలు జరీ అంచులు లేకుండగానే నేసి విక్రయింపబడుచుండెడివి. సౌందర్యానికి నిగారింపునకు జరీ బార్డరే ముఖ్య కారకములు.

బంగారు వెండి ధరలు ఆకాశాన్నంటే ఈ కాలములో జరీ తలపెట్టటమే కష్టము. శ్రమ సాధ్యము.

జరీ చీరెలు ఉత్పత్తి చేసి సరఫరా చేయుటలో ఖరీదు అధికమగుట గమనించి, వ్యాపారము దెబ్బ తినగలదని ఊహించి, జరీ బార్డరు లేని సాదా చీరెలు సరఫరా జేయుట యందు, ఉత్పత్తి చేయుట యందు మా ఆలోచనలు కేంద్రీకరించినాము.

జరీ బార్డరు లేని చీరెల యుత్పత్తి ఒక్కటికి రూ. 500, 400 కన్నా హెచ్చుగాదు. అట్టి వానిని కొనుగోలు చేయవలెనను మోజు ప్రజలయందు అధికమయినదని కూడా గ్రహింపగలిగినాము.

పెద్ద పెద్ద నగరాలలో ఇలాంటి చీరెలకు అధిక గిరాకీ కూడా లభించుట గ్రహించినాము. ముఖ్యముగా బాంబే, ఢిల్లీ మొదలగు భారీ నగరములందు కూడా గ్రహించినాము.

* పట్టునాణ్యతలో అద్దకపు చీరెలు.

మొగలాయిల కాలంలో అద్ధకపు చీరెలు చాలా గిరాకి నందుకొన్నవి. ఢిల్లీ ప్రాంతములోని 'ఫరూకాబాదు'లో టెక్స్టైల్ అద్ధకపు పరిశ్రమ బాగా ఉన్నత స్థాయినందుకొన్నది. దాదాపు 300 నుండి 400 వందల వరకు ఆ ముద్రణము కొనసాగినది. ఈ పరిస్థితి కొంత బొంబాయి ప్రాంతము నందుండినది గాని అది తమిళనాడునకు ప్రాకలేదు.

నూలు చీరెలకు మాత్రము ఈ ప్రాంతాన కూడా అటువంటి గిరాకి వుండనే యున్నది. ఈ ప్రాంతములో మాత్రము ఈ పద్ధతిలో అమ్మకమునకు సిద్ధమయిన చీరెలు చాలా కాలము నిలవలేదు.

అయినను ఈ ప్రాంతములో నిన్న మొన్నటి వరకు అద్ధకపు చీరెలకు బాగా గిరాకీ ఉన్నట్లు గ్రహింపగలిగినారము. 1.అద్ధకమందు వివిధములైన రంగుల చీరెలు లభించుట 2. పట్టు చిరెలు గూడ అద్ధకమునకు సంబంధించినవి యితర రకములకన్న చాల చౌకగా లభ్యం కావటం.

అద్ధకం నైలాను చీరెలు 100 లేక 150 రూ॥ లకు, అద్ధకపు ప్రింటు గల పట్టు చీరెలు 200, 250 రూ॥ లకు లభ్యం కావడం గమనింపదగిన అంశాలు. ఇట్టి అద్ధకపు పట్టు చీరెలు కొలుగోలు చేయటం చాల మందికి అలవాటయి పోయింది. బనారసు పట్టు చీరెల అమ్మకము కూడ అత్యధిక సంఖ్యలో జరుగుచుండెను.

విదేశాలలో కూడ వాని వినియోగం వాడకము అభివృద్ధి నందినదన్నా ఆశ్చర్య పడనక్కరలేదు.

కంచి పట్టుతో కాశీ పట్టు సమానమా!

కాశీ పట్టునకును కంచి పట్టునకును చాల భేదాలున్నవి. ప్రజల వాడకం పేర్లయందే కాశీపట్టు, కాంచీపురం పట్టు అని విరివిగ వాడుటయైనది.

ధరలయందు భేదమేకాక, వాని నాణ్యత, ధారణా యోగ్యతలయందుకూడ విభేదములున్నవి. కాశీపట్టు తేలికయైనది. చౌకయైనది. ఆ కారణాలవలన బెనారసు పట్టును రెండవ రకముగా పరిగణింతుము.

డైయింగు సిల్కు పోగులందు రెండు మార్గములు కలవు. వేడి నీళ్ళయందు అద్దకంచేయుట, చల్లని నీళ్ళయందును చేయుట. సలసల కాగే నీటియందు ముద్రణ చేయుటవలన వెలసిపోదు, రంగు దిగజారిపోదు.

కాంచీపురం పట్టునందుగల ప్రత్యేకత ఏమంటే పట్టు లన్నింటితో తలమానిముగా ఎన్నదగినది. అంతియేగాక పరిశుద్ధమైన బంగారు వెండి జరీల లేసులు కాంచీపురం పట్టు చీరెలకు వాడటం జరుగుతుంది.

కాశీ పట్టు చీరెలకు మాత్రము యత్తడిజరీ లేసును

మాత్రమే వాడుతారు. అందుచేత అట్టి చీరెల వాడకంలో కొంత కాలానికి నల్లగనో తెల్లగనో వెలసిపోవటం జరుగుచున్నది.

కాని పట్టుచీరెలకు డిజైన్లకు మాత్రమే ప్రాముఖ్యత యివ్వబడుచున్నది. కాని కాంచీపురం పట్టు చీరెలకు రకరకాల రంగులుండటం, వాడకం డిజైనులకు సరితూగే లాగున వాడటం జరుగుచున్నది.

అందుచేతనే కంచి పట్టు అందరి మన్ననలను అందుకొనుచున్నది. ఈ నాటికి కూడా ప్రదర్శనశాల లందు కనిపించే చీరెలు, 70, 80, లేక 100 సంవత్సరముల క్రితము వెలువరించినవైనను చెక్కు చెదరని స్వతసిద్ధమైన ఛాయ, నాణ్యత, ఆకర్షణలతో క్రొత్త చీరెల వలె కన్పించుచున్నవి.

ఈ నాటికిని ఆ పాత జరీ పోగులను సేకరించి, వేడి చేసి బంగారం, వెండిని గ్రహించ గలుగుచున్నాము. ఇతరములైన వేనికి యిటువంటి పటిష్టత కనిపించదు.

కాంచి పట్టు కూడా ఆ మేరకు చెందినదే. ఇట్టిది ఎక్కడ లభించినా సరే, అరిగిపోయిన దైనను తరిగి పోయినదైనను అట్టి పటిష్టత నందినదే.

* దృష్టి నాకర్షించే రంగులు.

రంగుల విషయం ఆలోచనకు రాగానే వానికి మూలమైనది–

జ్ఞాపకం రావటం, ఎన్ని రంగులో, ఎన్ని రంగుల కలయికలో ఈ కాలంలో వాడుకలో నున్నవి.

ఈ కాలంలో ఆయా సందర్భాలకు తగిన వేషధారణ ఒక ఫాషనయినది. అనగా సంతలకు, పండుగలు పబ్బములు, విందు వినోదాలు మొదలగు సన్నివేశాలకు ధారణాయోగ్యము అయిన దుస్తులను, రంగులను గూర్చి వేదములందు వివరింపబడిన అంశములు గలవు.

ఒక ప్రత్యేకమైన రంగు, ఒక ప్రత్యేక సన్నివేశానికి అలవాటు చేసికొనినారు.

దేవాలయములకు పోయే సమయాలకు ప్రత్యేక వస్త్రములనుపయోగించుచున్నారు. ప్రత్యేకమైన చీరె, రంగు ప్రత్యేకముగా వాడటము కూడా బాగ అలవాటు అయినది.

పండుగలకు వేరుగ, కల్యాణాలకు వేరుగ, ఆహ్వాన సమావేశాలకు వేరుగ ఉపయాగించటం కూడా అలవాటైనది. ఇట్టి పరిస్థితులకు అనుగుణ్యంగా పాత చీరెల రంగులు క్రొత్త వానికి ఆకర్షణీయముగ చొప్పించటం జరుగుచున్నది.

ఆలోచనలకు రంగులకు చాల సన్నిహితత్వమున్నది. వేదాలలో ప్రవచింపబడిన నవగ్రహాలకు కూడ వేరు వేరు రంగులు, దుస్తుల రంగులు సహితం వేరు వేరుగ చెప్పబడినవి.

దేవతా కోటికి కూడ రంగుల అనుకరణమున్నది. తెలుపు సరస్వతికి, ఎరుపు దుర్గకు, మాతంగికి పసుపు వర్ణములు సంకేతములైనవి.

* అంచు లేక జరీ

పైన వివరించిన విధముగ బార్డరు ప్రత్యేకత జరీ ప్రాముఖ్యత ముఖ్యముగా పట్టు చీరెలవిషయంలో కాలానుగుణ్యంగ మార్పులందుకొనుచున్నది.

ఒక సమయంలో చీరెకు రెండు వైపుల అంచులుండవలెననే అభిప్రాయ మున్నది. కాలాంతరమున ఆ యభిప్రాయం మారిపోయింది. చీరె పై భాగంలోని అంచు అంతగ ప్రయోజనకారి కాదని కూడ గ్రహించుకో గలిగినారు.

అందుచేత ఒకే బార్డరుగల చీరెలకై ప్రాకులాడ మొదలిడినారు. చీరె ఖరీదులనుబట్టి కూడ ఈ మార్పు కనిపించినది.

ఉత్తర హిందూదేశమున చీరె ధారణ ప్రత్యేకము. ఒక వైపు అంచునకు మాత్రమే యిష్టపడరు. చీరెకు రెండు వైపులు అంచులుండవలెనని వారు అభిలషింతురు.

* పట్టు, నూలు.

లెక్కలేనన్ని డిజైన్లు, నూలుబట్టలను తయారుచేయ వచ్చు.

పట్టును తయారుచేయు విధానము దాని ఖరీదులు విచారింపదగిన అంశాలు. నూలు వడకటం, పట్టుకన్నను సులభమైన విషయము.

పట్టుబట్టలు తయారించుటలో ప్రజల అభిరుచినిబట్టి, డిజైన్ల వాడకమునుబట్టి, వానికిగల గిరాకినిబట్టి, హెచ్చింప వచ్చును తగ్గింపవచ్చును. పట్టు పరిశ్రమకు సంబంధించి యిది ఒక అనుకూలమైన అంశం.

* డైయింగ్ - అనుమానాస్పదం.

పట్టుబట్టల డైయింగునకు. నేత వస్త్రాల డైయింగు విషయంలో కొన్ని వ్యత్యస్త పరిస్థితులున్నవి. నేత వస్త్రాలయినచో వాని కుపయోగించిన జలాన్నంతయు పీల్చుకొంటాయి.

ఏ వ్యాపారియైనను, పట్టుకు ఉపయోగించిన డైయింగ్ కలకాలం నిలువగలదనే హామీ యివ్వజాలరు. కంపెనీల యందు సిద్ధ పరుపబడిన పట్టువస్త్రాల విషయములో ఉపయోగించిన 'డై'ని గూర్చి కేటలాగున వివరములు తెలియజేయుచు, వారు ఉపయోగించిన వివరాలు తెలియజేయుదురు.

ఇట్టి పరిస్థితులకు వ్యతిరేకముగా, మనము ఉపయోగించే డై వివరాలు తెలియజేయుట ఆవశ్యకరము.

* అనుకొన్న దానికన్న మిన్నయైన కల్యాణపు చీరెలు.

ప్రపంచ మంతటా క్రమాభి వృద్ధి నందెడి అధిక వెలలు

ఆక్రమించుకొన్న సమయంలో మనము జీవించుచున్నాము. ఏ వస్తువు వెలగాని యిందుకు భిన్నముగా లేదు.

ముడి పదార్థం లభించే పద్ధతినిబట్టి దానియొక్క అత్యధికపు వెల ఎంతో ఉన్నతోన్నతముగా పెరిగిపోవటంచేతనే, దానివెల కూడ నిశ్చయింబపడుతుంది. అయినప్పటికిని అన్ని రకాలకు ఒకే వెల మాత్రం కాదు. కాని పట్టు చీరెల వెల మాత్రం అత్యధికమే.

కొన్ని రకాలకు మాత్రం సామాన్యపు వెలలుండ గలవు, వానిని మాత్రం ప్రాముఖ్యమైన పరిస్థితియందు మాత్రమే ఉపయోగిస్తారు.

రకాన్నిబట్టి, నాణ్యాన్నిబట్టి వెల నిశ్చయింపబడుతుంది.

ప్రత్యేక సన్నివేశాలకు మాత్రం ఎంత వెలయైనా పెట్టి తమకు నచ్చిన రకాలను కొనగలరు.

వెడ్డింగు చీరెలు మాత్రము అధికమైన వెలలకు అమ్మబడుతాయి.

ఇట్టి చీరెలు మన సాంప్రదాయానికి సంబంధించినందున అధిక సంఖ్యలో పెండ్లిండ్లకొరకు కొనుగోలు చేయుదురు. పట్టు చీరలలో అధికవెలకు అమ్మబడెడివి—మంచిరకాలు, డిజైన్లు మంచివి, అర్టిస్టిక్ జరీతో, మంచి ఛాయలతో ఆకర్షణదాయకంగా ఉండే చీరలే.

ఈ కాలంలో టిస్యూ రకాలకు సంబంధించినవి అధిక వెలలకు అమ్మబడుచున్నాయి. ఇతర రకాలవలెగాక యివి చుక్కలలో చిక్కగా నేయబడెడివి. జరీ పోగుల కలయికతో పట్టు రకాల మిశ్రమంతో నేయబడెడివి. అవి అధికమైన వెలగలవి.

కొన్ని రకాలు రూ|| 8000/- లకు కూడ నిర్ణయింపబడుటకు కారణం, వాని ఉత్పత్తిని బట్టియే వెల వుంటుంది.

అంగడిలో ఈ చీరెలను మాత్రం నిలువ వుంచేది లేదు. ఒక మోస్తరు వెలకు సంబంధించిన వానిని మాత్రమే అంగళ్ళలో వుంచుతాము.

అత్యధిక వెలల చీరెలే కావాలని కోరేవారికి, ఒకవేళ మా దగ్గర సిద్ధంగా లేకపోతే, వారి ఆర్డరు ప్రకారము కొన్నాళ్ళలో సరఫరా చేయగలము.

కాలాను గుణ్యతనుబట్టి, నాజూకునుబట్టి వానిని చాల కాలం ఉంచటం జరుగదు.

ఈనాటి రకాలు రేపటికి పాతవి అయిపోగలవు. నిలువ వుండిపోగలవు. నిలువ ఉండిపోయిన అలాంటి చీరెలను, ఏదో విధముగా అమ్మటం మాబోటి వాండ్లకు మాత్రమే సాధ్యము. అందుచేత ఆర్డరు యిచ్చిన వారికి మాత్రమే అధిక వెలల చీరెలు సరఫరా చేస్తాము.

పెండ్లి చీరెలు నిత్యకృత్యానికి వాడకపోయినను, కాతాదారులు ఏ వెలకైనా వానిని కొంటూనే వుంటారు.

మానవ జీవితంలో పెండ్లి ఒక మలుపుకదా! అందుచేత వివాహ పవిత్రత పరంపరగా అనుసరింపబడుతునే వుంటుంది.

పట్టు పెండ్లి పవిత్రతకు ముఖ్యంగా అనుకూలమని భావన. అందుచేత ఈ పెండ్లిండ్ల సమయానికి అట్టివానిని అందించటం తప్పనిసరి అయినది. అందుచేత ఎంత ఖరీదైనా భరించి కొనేవారున్నారు.

* దొరకనిదేదీ లేదు.

మా కాతాదారులకు పట్టు చీరెలే సరఫరా చేయటం ఉండినా మా దగ్గర మిల్లు చీరెలు కూడ ఉంచుకొందుము. ఏమైనా మా ప్రధానోద్దేశ్యము పట్టు పరిశ్రమను అభివృద్ధికి కొనిపోవుటయే. ఇతరములైన రకాలను కూడ మా వద్ద సిద్ధముగా ఉంచుకొని మా కాతాదారులు కోరిన ప్రకారము, వారి అభిరుచులకు తగిన విధంగా అందించుచునే వుందుము.

ప్రాచీన రాజులు ఏకచ్ఛత్రాధిపతులు. ఇది ప్రజా యుగం. వారి అభిరుచులకు తగిన వస్తు సముదాయం ఒకేచోట లభించుట కూడ న్యాయమేగదా!

ఒక సంస్థ విజయం దాని సరఫరానుబట్టి తేల్చబడుతుంది.

ప్రజా సమూహనికి కావలసిన సామగ్రి అందించటంలో వుంటుంది.

* కృత్రిమ హేండులూం - చేవృత్తి.

పట్టు చీరె నేత మొదలిడినప్పటినుండి, ముగించినదాక ప్రతి విషయంతోను ఎంతో శ్రద్ధాసక్తు లుంచవలసిన ప్రమేయ మున్నది.

జరీ, డైయింగ్ మొదలయిన పనులు కృత్రిమంగా తయారు చేయవలసినదే, డైయింగ్ విషయములో మొక్కలనుండి లభించే డైయింగే వాడేవారు పూర్వం. ఇపుడు రసాయనిక పదార్థాల మూలమున రంగుల మిశ్రమమును వాడుటకు అలవాటు పడినారు. అందువలన నిస్సందేహంగా, హేండ్ లూము, చేతిపని నేర్పరితనంతో కళాత్మకమయినది.

* పట్టు కావలసిన విధానంలో లభ్యం.

'చేప పిల్లకు ఈత నేర్పవలసిన అవసరం లేదనేది?' ప్రసిద్ధమైన తెనుగు సామెత. చేప నీటిని వదలి వెలికిరాదు. ఆ మాదిరే పట్టు నేతకు అలవాటు పడినవారు నేయటం, తయారు చేయటం, అమ్మకం చేయటానికి బాగా అలవాటు పడుతారు.

కాలము, శ్రద్ధ, పనిపాటలందు నిఘా ఉంచి వళ్ళువంచి కష్టించినచో, నల్లి పట్టు వెరైటీలకు ఇతర నమూనాలకు ఎంతో భేదం కన్పిస్తుంది. ఉదాహరణకు 45 అం॥ వెడల్పు వుండే పక్షంలో మేము 45 అంగులాల వెడల్పు సరఫరా చేస్తాము. చీరెల

తయారీలోనే ఇతరుల తయారింపు 9 గజాలయితే మేము 9½ గజాలుగా తయారు చేస్తాము.

కొన్ని సమయాలలో తడుపగానే చీరె కొంత క్రుంగిపోవుట కూడ జరుగును. ఈ విధంగా చీరెలను తయారు చేయుటంతో కాతాదారులకు, కొనేవారికి తృప్తి కల్గుటలో ఆక్షేపణలేదు.

తన కుమారుడు సత్ప్రవర్తుడని ఏ తల్లి అయినా వినటం జరిగితే ఆమె పొంగటం న్యాయం- ఈ విషయమే తిరువళ్ళువర్ రచనలో ప్రసిద్ధంగా చెప్పబడినది. ఇదే మాదిరి మా కాతాదారులు తృప్తి చెందటంతో మా ఆనందానికి హద్దులేనట్లు గ్రహిస్తాము.

* పట్టు ఇక్కడ జరీ ఎక్కడ?

పూర్వం రాజ కుటుంబాలున్న చోటను మాత్రమే పట్టుచీరెలు నేయబడెడివి. బంగారు తీగెల మూలంగా జరీ తయారు చేయబడేది. కాలానుగుణ్యంగా వెండి జరీ వ్యాపార రంగాన మెరిసింది. నేసిన పట్టు చీరెలో అధికంగా బట్ట కన్నా బంగారే వుండేది.

ఆంగ్లేయుల పాలన అంతం కావటంలో జమీందారులు రద్దు కావటంతో యిటు వంటి కళ, పరిశ్రమ క్రమంగా అడుగంటిపోయినది. ఫ్రెంచివారు ఇండియాకు రావటంలోనే జరీ మరలా తలయెత్తటం ఆరంభమయినది. బాంబే సమీపంలోని సూరత్‌లో ఈ పరిశ్రమ బాగా అభివృద్ధినందినది.

ఈ నాటికీ కూడా సూరత్ జరీ తయారీలో ముఖ్యస్థానం ఆక్రమించియున్నది. వంశ పారంపర్యంగా వస్తున్న పరిశ్రమ సూరత్‌లో ప్రాచీన కాలంలో బంగారుపిబ్రలు వెండితోనే యిమిడి యుండెడివి. బంగారు కంట్రోలు గల ఈ దినాలలో వెండియే ఉపయోగించబడుచున్నది. బంగారు జరీ అని పేరేగానీ అది బంగారే కాదు, వెండి తేసు బంగారు నీటిలో ముంచినదే. ఇత్తడి జరీ కూడా వాడటం కద్దు. అది చాలా కాలం నిలువదు సరిగదా తొందరలోనే వెలిసిపోవును.

పట్టు విషయంలో ఆసక్తితో కొనుగోలు చేసే వారు కాంచీపురం పట్టయిన, ధర్మవరమైన, అరణి, 'కొల్లిగల్' అయినా ఈ ప్రశ్నను లేవదీస్తుంటారు. జరీ అసాధారణమైన అందాన్ని చీరెకు తెచ్చి పెడుతుంది, జరీ ఎక్కడ తయారు అవుతుందో గ్రహించారా? తమిళనాడులో తయారవుతుంది, ఎక్కడ నుండి వస్తుంది.

సూరత్‌ను గూర్చి ఎప్పుడైనా విన్నారా? కొంత కాలం క్రితం సూరత్ సూటింగ్ మార్కెట్టులో చాలా ప్రాముఖ్యత వహించినది. దానిని గమనించారా! చూడకపోతే పోనీయండి. స్పెషల్ తినుబండారం 'సూరత్‌గారే' అని వుంది గదా! ఎప్పుడైనా తిన్నారా! ఏం రుచి ఏం రుచి, రుచి చూడకపోతే పోనీయండి, సూరత్ నగరం అన్ని రంగాలలో క్రొత్త విషయాలు ప్రవేశ పెట్టడంతో ప్రాముఖ్యత వహించినదని గ్రహించండి. ప్రకాశవంతమైన జరీ తయారీలో కూడా అది ప్రసిది నందినదే.



ముడిపట్టును ట్విస్టుచేయుట



ట్విస్టుచేసిన పట్టును సరిచేయుట



ట్విస్టు పట్టుసు కండెలుగా తయారువేయుట



డైయింగ్ తొట్టెలో డైయింగ్ తయారించుట



ముడిచిన పట్టును మరల గోందుగా తయారించుట



డైయింగ్

డ్రై చేసిన పట్టును శుభ్రపరచుట, అర వేయుట



పట్టును కండెలుగా తయారించుట



పట్టునేత



నేసిన చీరెను మడుచుటకు ముందు పరీక్షించుట

శ్రీ నల్లి కుప్పుస్వామి శెట్టిగారు వారి కుటుంబ సభ్యులు

అలాంటి జరీ పట్టు చీరెలు ధరించేవారు మకుటధారులైన రాణుల వలె కనిపించగలరు. కనుగ్రుడ్డు కంటికి ఎలాంటిదో, పట్టు చీరెకు జరీ అట్టిది. కాలానుగుణ్యంగా ప్రజాభిలాష ననుసరించి, జరీ లేని పట్టుచీరెలు కూడా అమ్మబడుచున్నవి.

'అరజ్ఞర్ అన్నా' దేశానికి ఎన్నో ఉపకృతులు గావించారు. కళా సాహితి రంగాలలో వారు అపార సేవ గావించారు. పట్టు పరిశ్రమ రీత్యా కూడా వారు దేశంలో కొంత అభివృద్ధిని కనిపింప చేసినారు.

వారు కనిపింప జేసిన అభివృద్ధి వలన కాంచీపురం పట్టు పరిశ్రమ యందు మకుటాయమానంగా శోభించినది. కాంచీపురం ఎనలేని పేరు పెంపులు అందుకొన్నది. జరీ విషయంలో సూరత్ నగరంలో కాంచీపురం దురదృష్టవశాత్తు పోటీ పడలేకపోయినది.

ఫ్రాన్సు దేశంలోని, 'పారిస్' నగరంలోని ఫాషన్లు గమనించినచో పట్టు చీరెలకు 'జరీ' అత్యవసరమని మనం గ్రహించక తప్పదు.

నేను ఆ విధానం బాగా జ్ఞప్తియందుంచుకొనే 'జరీ' ఎంత అవసరమో అంతటిని గ్రహింప సిద్ధపడ్డాను. నా ప్రయత్నమే జరీ పరిశ్రమ యందు నెరవేరితే మనకు రెండింతల లాభం ఈ పరిశ్రమ యందు చేకూరగలదు. ఇలాంటి ఊహలకు తావేలనంటే నా పరిశ్రమ సార్ధకం చేసికోవలెననే యత్నమే.

* చాలా దేశాల సందర్శనం - అనేక విషయాలు గ్రహించడం.

మూడు మార్లు నేను విదేశాలలో పర్యటించాను. చుట్టు ప్రక్కలు విలాసంగా చూడటానికి ఎంత మాత్రం గాదు. క్రొత్త ఊహలు అనుభవాలు అవగతం చేసుకో గలిగినాను.

మొదటి ప్రయాణంలో అమెరికా, కొన్ని యూరపు దేశాలను సందర్శించాను.

1978 లో నా ద్వితీయ విదేశ సందర్శనము అమెరికా, కొన్ని ఐరోపా దేశాలను దర్శించాను.

1980 లో సింగపూరుకు వెళ్ళాను. ఈ ప్రయాణాలకు ముఖ్య కారణం, పట్టు పరిశ్రమాభివృద్ధిని గమనించుటయే తప్ప వేరు ఉద్దేశము లేదు.

విక్రయించే మారాలలో నూతనాంశాలు గ్రహించుటకు నా ప్రథమ ప్రయాణం సహకరించినది.

మా తయారి రకాలు విదేశమందున్న మన దేశీయులను గొప్పగా ఆకర్షించటం జరిగినా స్వదేశంలోన్ని వారికి సరఫరా చేయుటయే మా ప్రధానోద్దేశ్యమయినది. ఆ ప్రయత్నమే మాకు నిరంతరాయమైన పరిశ్రమ అయినది.

రెండవ మారు కుటుంబంతో సహా ప్రయాణించితిని.

సమయంలో వ్యాపారం ఏ విధంగా అభివృద్ధి చేయవలెనో క్షుణ్ణంగా గ్రహింపగలిగినాను. ఇట్టి యభివృద్ధి సాధన కూడా ఒక కళయని గ్రహించాను.

కళాత్మక విధానమును అనుసరించి, ఏ వస్తువైనా మార్కెట్టు నకు ఎక్కించుటకు సర్వ ప్రయత్నాలు చేయటం అవసరమని గ్రహింపగలిగినాను.

విక్రయించెడి వస్తురకములు, ఒక్కొక్క ప్రదేశానికి అవశ్యం తీసికొని పోవలసిన అగత్యమున్నది. ఇందులకు ఎంతో కాలం వ్యయించవలసి వున్నది. కాలం వారి పట్ల చాలా విలువ యైనది. దానిని జాగ్రత్తగా ఉపయోగించటం వృథా చేయకుండటం కూడా గ్రహించాలి.

అమ్మకం చేసిన వారిని, కొనుగోళ్లు చేసే వారి కాలం వృథా కానీయక వ్యాపారం అభివృద్ధి పొందించటం కూడా ఒక కళ

पुस्तकालय
कांगड़ी विश्वविद्यालय

ఎవరి కాలం వృథా కానీయని రీతిలో వారు మెలగటం గ్రహించటం కూడా జరిగినది. ఇలాంటి ప్రత్యేకత ఆ దేశాలలో గమనించి చాలా ఆనందించాను. వారి పద్ధతులు, మెలకువలు, క్రమ శిక్షణాబాధ్యతలు మన వారు కూడా సంపూర్ణంగా గ్రహించేలాగా చేయాలని నాలో ఉత్సాహం రేకెత్తించి, నా విదేశ పర్యటన కారణమైనది. విక్రయానికి సంబంధించిన ప్రాథమిక సూత్రాచరణ నన్నెంతగానో ఆకర్షించినది.

నా మూడవ ప్రయాణం సింగపూరునకు గదా! నా పద్ధతులు ఆ చోట ప్రవేశపెట్టుటకు అనువైన వాతావరణం, అందుబాటు, ఆచరణకు అనుకూలతలు లభించకపోవటంతో నా ప్రయత్నాలను కొంత కాలం వాయిదా వేశాను.

నా ప్రయాణాలు విదేశాలకు సంబంధించినంత వరకు నా దృక్పథంలో మార్పులు తెచ్చినవనుటలో ఆక్షేపణ లేదు. ఆ తరువాత టెక్స్‌యిల్ కాంప్లెక్సు లాగున నా వ్యాపార సంస్థకు కూడా నూతన పద్ధతిలో ఐదు అంతస్తుల మేడను నిర్మాణించవలెనను సంకల్పం కలిగినది. అనతి కాలంలో ఈ నా నిశ్చయం నెరవేర గలదని ఆశింతును.

చెప్పిన వెంటనే కొనటం విదేశాలలో అలవాటు. అదే మన దేశంలో నయితే బేరం చేయకుండా కొనటం అనేది సంభాషణలు లేకుండా చలన చిత్రాన్ని దర్శించినట్లవుతుంది. మనలో చాలా మంది బేరం ఆడకపోయినట్లయితే వ్యాపారం చేయనట్లే అని భావిస్తారు. 3 రూ॥ కొరకు బేరమాడి అసలు ఆ వస్తువు వెల 10 రూ॥ అయితే 12 రూ॥లకు కొనటం మనకు అలవాటు.

వాస్తవమైన వెలకు ఒకే మారు కొనటం అటువంటి వారికి అలవాటు లేదు.

కనీసం ఒక్క పైసా అయినా బేరమాడి సంపాదించటం, ఆనందంచటం మన వారికి అలవాటైనది. ఇలాంటి పరిస్థితులలో,

అమ్మకందారుని చాకచక్యాన్ని బట్టి విక్రయం సమర్ధవంతంగా జరిగిపోతుంది. కొనుగోలు చేయువారి మనో వృత్తిని బట్టి వ్యాపారం సాగించటం కూడా ఒక కళయే అని గ్రహించవలె. ఈ విధంగా మన దేశంలో క్రమంగా వ్యాపారాన్ని పరిశ్రమను అభివృద్ధి సందించవలె. ఉద్యోగాలను కూడా ఈ పరిస్థితులు గమనించియే కల్పించవలసి వుంటుంది.

ఏ పరిశ్రమ అయినా వృద్ధి నొందవలెనంటె వ్యాపార సంస్థయందలి అందరి సహకారం, సమిష్టికృషి మూలముననే సాధ్యమని నేను ఎప్పుడూ గ్రహిస్తాను. నిజాయితీ, మాట నిక్కచ్చి వ్యాపారానికి ఎంతయో అవసరము, ఉపయోగకరము. తమ సంస్థలను వృద్ధి నొందించుకొనుటలో యితరులకు అపకారం చేసే దొంగలు మనకు కోకొల్లలు. ఈ పరిస్థితి విదేశాలలో చాల స్వల్పంగా కనిపిస్తాయి. ఈలాంటి వ్యవహారాలు ముఖ్యంగా దీపావళి, నవరాత్రి, భోగి, ఉగాది మొదలగు పండుగ సమయాలలో అధికంగా జరుగుతాయి. గుంపులు గుంపులుగా కూడి కొనుగోలు చేయు సమయాలలో ఈ జేబుదొంగలు మరీ విక్రమిస్తారు.

అమ్మకం చేసేవారు వారివారి పనిలో నిమగ్నులు కావటం గమనించే ఈ దొంగలు బాగా తమ కార్యం చక్కబెట్టుకొనుట పరిపాటి అయినది. ఒక అంగడిలో దొంగతనం జరిగినదంటే అది ఆ అంగడికే అప్రతిష్ఠాకరము.

నష్టదాయకం వ్యాపారం చేసేవారికి యిట్టి పరిస్థితులు జరిగితే వస్తువులు పోవటమేగా మానసికంగా కూడా ప్రశాంతి కోలుపోవటం సంభవం.

ఇట్టి పరిస్థితులను గమనించుటకు, నివారించుటకు కొంత ప్రత్యేక సిబ్బందిని అవశ్యముగా వేయవలసి రాక తప్ప లేదు. జాగ్రత్తగా గమనించుచు అట్టివారిని సులభంగా ఏరి పారవేయ గలుగుతారు. పట్టుకో గలుగుతారు.

చిన్నచిన్న దొంగతనాలే జరిగితే, దానికి కారకులను వార్నింగుతో పంపుతాము. వారు చేజిక్కించుకొన్న వస్తువులను రాబట్టుకో గలుగుతాము. ఇలాంటి అసహ్య వ్యవహారాలను కొండంతలుచేసి కాతాదారుల యెదుట రభస చేయటం నా కంతగా యిష్టములేదు. విదేశాలలో యిట్టి అసందర్భపు వ్యవహారాలను అరికట్టుటకు యంత్రాంగంద్వారా గట్టి బందోబస్తు గావించియున్నారు. ఇది శ్రేయస్కరమైన విషయమేగదా! ఇట్టి తతంగం మనదేశంలో అనుకరించటం అంత సులువుగాదని భావిస్తాను. ఇప్పటి మన పరిస్థితులలో యిట్టివారిని అప్రమత్తతతో గమనించటం తప్ప మార్గాంతరం లేదు.

పూలంగడికి ప్రకటన అవసరము?

ప్రస్తుత కాలంలో పూల అమ్మకానికేగాక, ఆయిలు కేకులకు పబ్లిసిటీ బాగా అవసరం. పూర్వం పూల పరిమళం ప్రకటనగా

పనిచేసెడిది. కాని ప్రస్తుత కాలంలో పూలంగడికి కూడా కావలసినంత ప్రకటన అత్యావశ్యకమయినది. కారణం నిజమైన పూవులను కృత్రిమ పుష్పములను గుర్తించుట కొరకే.

ప్రాపంచకంలో తిరిగులాడె వారికి భగవంతుడు ఒక్కడున్నాడని, వారి మనుగడకు అతని మాయే కారణమని గ్రహింపజాలకున్నారు.

జగద్రక్షకుడు వున్నాడనుటకు, దేవాలయాలలో ఓంకార ధ్వనులతో గుడిగంటలు మ్రోగుచుంటవి. అదే విధంగ మేము వ్యాపారస్థులము ప్రకటనవలన మా సరకు నాణ్యతవలన కాతాదారులను ఆకర్షించుచుందుము. వ్యాపారంలో అర్ధభాగం ప్రకటనలపైనే ఆధారపడి వుండును.

ప్రకటనలవలన నిజమైనవేవో, కృత్రిమమైనవేవో కొనుగోలు చేసేవారు గ్రహింపజాలరు. విదేశాలలో చక్కని ముందు చూపులో, విజ్ఞాన దాయకంగా ప్రకటనలు చేయటం అలవాటు. అరటిపండు ఎంత రుచియైనదో, ఎలా తినవలెనో కూడ ప్రకటనలో తెలుపుట కలదు. ఇలాంటి వానికి నేను ఆశ్చర్యపడుతాను.

మా అంగడి విషయంలో మాత్రం, మా నిజాయితీ, సరకు నాణ్యత సర్వేసర్వత్రా తెలిసిన విషయమే. మాకు పటాటోపం ఏ మాత్రం అవసరంలేదు. కాతాదారులు సరకు నాణ్యతను తెలిసికోవాలని అహరహము యత్నిస్తూనే వుంటారు.

అందుకని మేము సరకు వివరాలను, కాగితాలపై ముద్రించి సరఫరా చేస్తుంటాము. అడ్వర్టయిజమెంటు పెద్దగా మాకు అక్కరలేదంటాను గాని బొత్తిగా మేం చేయమనికాదు. మేము కూడ 'వాణి' పత్రికలాంటి వానిలో అడప దడప ప్రచురణ చేస్తునే వుంటాము.

* స్వయంవర మండపమంతటా పట్టు చీరలే!

చీరెలు అమ్మటమేకాక, ప్రదర్శనశాలలు జరపటమేగాక సేల్సు ఎంపోరియములు పెట్టటమే కాక తక్కువ రేటుకు అమ్మటముకూడ వ్యాపారం చేయటంలో కొన్ని పద్ధతులని వివరించెదను.

సాధారణ ప్రజలు ఈ పద్ధతుల మూలముగా వారికి కావలసిన చీరెలను వారు తీసికొంటారు. ఒక్కొక్క సమయములో 30, 40, 50 పరసెంటు తగ్గించికూడా అమ్మకం చేయుటంవలన సాధారణ ప్రజకు చాల అనుకూలము. ప్రదర్శన శాలలందు తక్కువ ధరలకు అమ్మబడే చీరెలను చూచినవారికి, కొనిన వారిని గమనించుటవలన ప్రజాభిప్రాయంకూడ తెలిసికోవచ్చు.

సాధారణంగా యిలాంటివి ప్రతి సంవత్సరం, ఏప్రెల్, మే, నెలలందు ప్రదర్శింపబడతాయని కొనుగోలు చేసేవారు గ్రహింపగలరు. ఇందు మూలమున వారితోబాటు మేము లాభాన్ని గడించగలము.

* సంపాదించిన పేర్లు మాకూ పేరు తెచ్చాయి

ఇంట బయటా మేము చాలమందిని కలిసికొంటుంటాము ఒకరిని చూచితిమంటే, ఫలాన పేరు యితనిది అని కనుక్కొందుము. వస్తువుగాని, మనిషిగాని ఫలానా అని తెలిసికొనుటకు పేరు అవసరం.

అలాంటిదే చీరెలకుకూడ పేర్లుంచుట.

అమ్మేవారు, టోకు వ్యాపారస్థులకుగాని చిల్లర వ్యాపారస్థులకుగాని, సరకునుగూర్చి వివరించేటప్పుడు పెద్ద పెద్ద ఉపన్యాసాలివ్వటంగాని, పెద్ద పెద్ద పేర్లు వ్రాయటంగాని, చెప్పటంగాని ప్రతి వస్తువును గూర్చి తెలుపటం చాల కష్టమైన కార్యం.

ఒక చీరెపేరు చెప్పగనే యిది ఫలానా వెరైటికి చెందినది గదా! అని గ్రహింపగలరు. ఈ సౌలభ్యంకోసరం, పూర్వం పేర్లు చీరెలకు పెట్టటం అలవాటు అయినది.

కొంత కాలం క్రితం 'త్యాగభూమి' అనే చలన చిత్రం వెలువడింది. అది అఖండ విజయం పొందినది. ముఖ్యంగా దాని పేరును బట్టియే అని నమ్మవచ్చు. ఆనాటినుండి ఒకరకానికి 'త్యాగభూమి' చీరెలని పేరు వచ్చినది.

అట్లే మరొక చలనచిత్రం బయల్వెడలి, విజయాన్ని సాధించిన తరువాత దానిపేరైన 'పాలుం పళమ్' (పాలు పండ్లు) అనే

పేరు మరొక రకానికి వుంచాం. ఒక రకానికి తెనెనెలవు. (తెనె చంద్రుడు) అనే పేరు వచ్చినది. ఈ పద్ధతి కొనుగోలుచేసే వారిని బాగా అకర్షించినది. ఈనాడు రకరకాల చీరెలకు రకరకాల పేర్లున్నాయి.

* దినాలు, నక్షత్రాలు, కాలం. శకునం

పూర్వ కాలాన్నుండి మనవారు తిథి నక్షత్రం, వారం వర్జ్యం మున్నగునవి, శకునాలు గమనించటం అలవాటైనది.

సాధారణ విషయాలలోకూడ వీనిని గ్రహించుట ఒక పట్టింపు అయినది. వివాహాది విషయాలలో వీని పట్టింపు చెప్ప నక్కర లేదు. ఈ వివాహాలకు పంచాంగమే పరిశీలింప నక్కరలేదు. మా షాపు గేటుదగ్గర వున్నవారు కూడా జ్ఞాపకం చేయగలరు. సోమ, బుధ, శుక్ర వారాలందు మంచి బేరం జరుగుతుంది. మంగళ, శని వారాలందు సామాన్య బేరమే.

* నిజాయతీ పరులైన పనివారిని ఎన్నుకోవాలి

మంచి యిల్లాలు ఎలాంటిదో, చక్కని పనివారి సమూహం అలాంటిది. సంఘ యుగంలో ఒక ప్రసిద్ధ కవి, చాలకాలం యౌవన వంతులుగా వుండవలెనన్న, ఆరోగ్యంగా ఆనందంగా వుండాలన్న ఆ రాజ్య పరిపాలకునిపై అధారపడి వుంటుందని కవిత పల్కినాడు.

యజమానుని భార్య, సంతానం, కడకు పరిచారికలు కూడా మంచిగా వున్నారంటే రాజ్యపాలకుడే కారణమంటారు.

వ్యాపారంలో లక్షల కొలది మూలధనం పెట్టి జరిపించెడి పరిస్థితులందు, పనివాండ్ల సంగతి చెప్పనక్కరలేదు. పనివారు నీతి గలవారు కాకపోయినట్లయిన సంస్థ వ్యవహారాన్ని గూర్చి వివరించనక్కరలేదు. పట్టు రకాలను ఎంతటి దీక్షగా సేకరించుదుమో మాకు కావలసిన పనివారిని అంత దీక్షగా పరీక్షించి తీసికొంటాము.

వ్యాపారస్థుల సౌకర్యం కొరకు, ముఖ్య పండుగలయిన నూతనసంవత్సరం, సంక్రాంతి, దీపావళి సమయములలో క్రొత్తగా కొందరను వ్యాపార నిమిత్తం తీసికొంటారు.

మేము మాత్రం అలాంటివారిని పర్మనెంటు పద్ధతిలోనే తీసికొంటాము. అందువలన క్రొత్త వారిని ఏర్పాటు చేసికోవలసిన అవసరం మాకులేదు. అలాంటివారికి సాధారణ రోజులందు వారికేమాత్రం పని వుండదు. అట్టివారికి మరేవో పనులు అప్పగించుచుంటాము.

అమ్మకం చేసేవారు కొనేవారిపట్ల చాకచక్యంతో మెలగటం నేర్చుకోవాలి. అటువంటి వారిని సంతోషంగా మా సంస్థలో నిలుపుకొంటాము. మా సంస్థయందు 170 మంది పని చేయుచున్నారు.

అధిక సంఖ్యలో అంగడికి వచ్చేడి కొనుగోలుదారులను గమనించుటకు, సామాన్య దినాలలో ఇందరు అక్కరలేక పోయినా పండుగ దినాలలో అవసరం కాబట్టి వారిని శాశ్వతంగానే నియమించాము.

* చక్కని చేతిపని ఒక కళ -
చిత్త శుద్ధితో చేసేపని గొప్పకళ.

అమ్మేవారియొక్క తెలివి తేటలు చాకచక్యానిబట్టి ఏ వ్యాపారమైన అభివృద్ధి నందగలదు. ఇది మరీ చెప్పదగిన అంశం బట్టల వ్యాపారమందలి గ్రహించాలి. అమ్మకం చేసేవారికి ఇతరదేశాలలో కొంత క్వాలిఫికేషన్ లేక అర్హత కావాలని కోరుకొంటారు. అట్టి వారికి కూడ వ్యాపారమందు శిక్షణ యివ్వటం కూడ జరుగుతుంది, అందు నిమిత్తం అనేక పుస్తకాలు కూడా రచించి ప్రకటింపబడినవి.

ఇటీవల 'సేల్సుమెన్ షిప్' అనే గ్రంథాన్నికూడ చూచాను. సేల్సుమెన్, అందు గ్రహింపదగిన అంశాలు చాలా వున్నవి. కొనుగోలుకు వచ్చేడి వారిని ఆహ్వానించే పద్ధతి, పరామర్శించే పద్ధతిని ఒక కళగా వర్ణించటం చదివిన తరువాత నేను ఆశ్చర్యపడ్డాను.

'నేను సహాయ పడమంటారా? స్వాగతం, రండి' లాంటి పదాలను ఉపయోగించి స్నేహ పూర్వకమైన రంగాన్ని సృష్టిస్తారు.

రకరకాలు వారి ఎదుట నుంచటంతో వారిని కొనుగోలుకై బలవంత పరచటం కాదుగాని, వారి అభిలాషను గమనించుటకని గ్రహించాలి.

'దయచేసి దీనిని చూడండి, ఆ రకానికన్నా యిది శ్రేష్ఠమైనది. ఇది చాల కాలం, ఆటి వస్తుంది, ధారణాయౌగ్యం, చాల చౌక ధర' అని గబగబా మాట్లాడటంతో శాశ్వతంగా కొనేవారిని రాబట్టే మార్గమది అని గ్రహింపవచ్చు. నవ్వుతూ వ్యాపారం చేయటం కూడ ఒక కళే. ఇట్టి చాకచక్యం ఒక సంస్థ పెంపునకు చాల అవసరం.

పైన చెప్పిన విధంగా నవ్వుచు పేలుతు అమ్మకం సాగించేలాగైతే, కొనేవారికి ఎలాంటి ధరకు అవసరమో, గమనించేవారైతే 10 రూ॥ గాని, 20 గాని వేలాది రూపాయల వ్యాపారమయిన సరే, సందేహం లెకుండ క్రమాభివృద్ధి నందగలదు.

* ప్రత్తిచెట్టు నెరుగా చీరెలను ఇచ్చేలాగైతే

మన దేశానికి నూలు బట్టలే శ్రేష్టమైనవి. కారణం అధికోష్ణ దేశం కాబట్టి కాని మనలో చాలా మంది కృత్రిమ నేత బట్టలను, గంభీరంగా కనిపించేవానిని ఉపయోగించుట అవకాశమైనది. మిక్కలి చలిదేశాలయిన విదేశాలలో, చలికొరకు ఊలు బట్టలను ధరించినా, కాటను దుస్తులను ధరించాలనే అభిలాష అధికమయినది.

సాహితీపరంగా, అధిక విద్యార్జన మూలంగా ఈ అలవాటు వారికి అంటి యుండవచ్చును. అందుచేత మన దేశ ప్రత్తిబట్టలు విరివిగా విదేశాలకు పంపటం జరుగుచున్నది.

'వారియర్' చీరెతో సమమైనది మరొకటి కానరాదని చెప్పవచ్చు. నైలాన్, నైలెక్సు టెరీన్‌చీరెలు ప్రజలలో మోజును అధికం చేస్తున్నాయి.

స్వదేశ వస్త్రాలనే తప్పనిసరిగా ధరించే వారు చాలా మంది యింకను మన మధ్య ఉండనే వున్నారు, వారి మూలముననే ఇంకా చేనేత బట్టలు ప్రచారంలో ఉన్నవని కూడా గ్రహింపగలము. లేకుంటే చేనేత వృత్తి ఎప్పుడో నశించి ఉండెడిది,

* సేవ చేయుటే నా అభిలాష

నేను శ్రీరామకృష్ణ మిషన్ పాఠశాల (మెయిన్)లో విద్యాభ్యాసం చేసాను. వారు బోధించిన నీతులు, ధర్మపద్ధతులు నా జీవితానికీ, నా పనులకు శ్రీరామరక్షగా నిలచాయి. ఏదో ఒక విధంగా నాకు తోచినట్లు రామకృష్ణ పాఠశాలలు జరిపెడి మంచి కార్యాలకు విరాళాలు అందచేయుచున్నాను. ఆ సంస్థ అర్గనైజిర్లు వారు జరిపే ప్రతి ఉత్సవ కార్యక్రమాలకు నన్ను ఆహ్వానించుచుందురు. నన్ను కూడా పాల్గొనేలాగా చేస్తుంటారు.

కన్యాకుమారిలో 'స్వామివివేకానందమెమోరియల్ మండప కమిటీ' ఒకటి నిర్మాణమైనది. అక్కడ కొందరు పెద్దలు ఒక కమిటీగా ఏర్పడి, విద్యాలయాలు స్తాపించారు. నా పేరున నిర్మింపబడిన పాఠశాల ఒకటి పాడి యందు కలదు. అది కొరటూరు సమీపమున ఉన్నది.

ఏ పవిత్రోద్దేశ్యంతో మంచిపనికి నా తాపునకు, సహాయానికి వచ్చిన వారికి నాకు తోచిన సహాయం చేయుటలో వెనుకాడను. త్యాగరాయ కళాశాల విద్యా సంబంధ ట్రస్టులో నేను సభ్యుడను, ఇట్టి సంస్థలందు జోక్యం ఉన్నందున నాలో సేవా పరాయణత్వము అధికము చేసినది.

* దేవాలయంలో ఆరాధించుట మంచిదే
సహాయపడుట అంతకన్న మంచిదే.

ఆలయాలను సేవించుటవలన నాకు మానసిక ప్రశాంతత ఏర్పడినది. తొలుతటి దినాలలో వ్యక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అంగవస్త్రాలు అర్పించటం అలవాటు. స్వామివారికి ఆదాయం అధికం కావటంలో, ఆలయ పాలకులు వస్త్రాలు సరఫరా చేయుటకు టెండర్లు పిలవటం అలవాటయినది.

మేము టెండరుగా ఉన్న సమయంలో, సేలంలో నేత కుటుంబాన్ని ఏర్పాటుచేసి స్వామివారి వస్త్ర తయారికి దోహదం చేసాము. మా కైకర్యంతోసహా, అలా చక్కగా నేయబడిన వస్త్రాలను

స్వామివారికి ఫంపుకోవటం జరుగుచున్నది. అలాగే కపాలేశ్వర దేవాలయ పునరోద్ధారణ సమయంలోను ఆలయ పాలకుల వేడికోలును అమలు పరిచినాము. పట్టు శాలువను స్వామివారి అలంకారం నిమిత్తం పంపుకొన్నాం. వేద పండితులకు కూడ అలంకరించటం జరిగినది.

దేవాలయ ముఖద్వారములందు అలంకారం నిమిత్తం వెండి రేకులను పంపుకొన్నాము. ప్రపంచ హిందూ సమావేశం శ్రీలంకలో జరిగినపుడు, ఆ పాలకుల వర్గంవారు బహు కొద్ది జంగారంచల శాల్వాలను సరఫరా చేయుటకు నియమించారు.

అట్లు తయారు గావించినవి సమ్మేళనము వచ్చిన పండితులకు సత్కారం చేయుటకని గ్రహించవలెను. ఆ పండితోత్తముల నామములు కూడ జరితోనే నేయబడినవి. శ్రీలంక మంత్రి శ్రీ రాజదురై మా కృషిని ప్రసంగించిరని వార్తా పత్రికల మూలమున తెలిసికొని ఆనందంతో ఉప్పొంగిపోయినాము.

* జీవితం కొంచమే కళాభివృద్ధి అధికం

ఇతర సంస్థలలో నేను సేవచేసెడి లాగుననే కళారంగంలో కూడా అంతో యింతో సేవ చేస్తూనే వున్నాను.

సంస్కృత సంస్థలందు సభ్యుడనేకాక చాల ముఖ్య వ్యవహారాలందును ఆ యా సంస్థలకు సహకరించు చుందును. మైలాపూర్ ఫైనార్ట్సు సంస్థకు, కృష్ణగానసభ పెంపునకు, అయ్యప్ప

భక్తజన సభకు నా సేవ ఉపకరించుచున్నది. అంబత్తూరు 'లయిన్సు' క్లబ్బుకు కూడ సంఘసేవా పరాయణుడై యున్నాను.

ఆయా కారణాలవలన 'వణిక ఉదయ చక్రవర్తి' అనే బిరుదంతోకూడ నన్ను సత్కరించారు. అధిక బాధ్యత నాపై వుంచబడిందనుకొన్నాను, గాని పెద్దగా గౌరవ చిహ్నమది అని నేను పొంగిపోవుట లేదు.

* ఒక పారిశ్రామిక కుటుంబం

చెన్నపట్టణంలో వస్త్ర వ్యాపార సంస్థలనేకంవున్నా మా సంస్థ, మా బంధువర్గీయుల సంస్థలు కుమరన్ సిల్క్స్, నల్లి సిల్క్స్ ఎంపోరియం (మా పినతండ్రి షాపు), రాధా సిల్క్ ఎంపోరియం ముఖ్యములయినవి.

ఆర్. ఎం. కె. విశ్వనాథన్‌పిళ్లై (తిరునల్వేలి), తిరుచ్చి శారదాస్ మున్నగు కొన్ని సంస్థలు పట్టు వ్యాపారంలో విశేష వ్యాపారం చేయుచున్నవి. మధురై హాజీ మూసా సంస్థ వారు కూడ నూరేండ్లగా గణనీయమైన వ్యాపారం చేయుచున్నారు.

'మధుర బెనారస్ స్వదేశీ వీవర్సు సొసైటీ' అనే సంస్థను అందరం కలసి 'మధుర'లో స్వాతంత్ర్య సాధనకు ముందు స్థాపించినాము. స్వరాజ్యానంతరం అది నామమాత్రంగానే మిగిలి

పోయినది. ఇప్పుడు ఒకే కుటుంబంలాగు ఒక గట్టి సంస్థను పట్టు వ్యాపారం బాగా అభివృద్ధి చెందేలాగున స్థాపించాము.

అమ్మకం పన్ను అధికం కాకుండా కూడా మేము ఎదుర్కొన్నాము అధికంగా అమ్మకం పన్ను విధించకుండా రిజల్యూషన్‌లు తయారుచేసి ప్రభుత్వానికి అందచేసాము.

చేనేత సంబంధించినంతవరకు ఆ సేవకుల జీవిత పరిధుల నవగాహనం చేసికొని ముఖ్యమంత్రి సావధానంగా పరిశీలించి మేలు చేయటం కూడా గమనించదగిన అంశం. ప్రవేశ రుసుము నుండి చేనేత, చేనేత సిల్కు దుస్తులను కూడ మినహాయించటం జరిగినది.

ఇదివరకు బాగా రద్దీగా ఉన్న వ్యాపార సమయంలో, కొందరు పెద్ద మనుష్యులవలె బాగా ముస్తాబై దొంగతనాలు సమయానుకూలంగా చేస్తూ వుంటారని తెలియజేసాను. ఈ విషయంలో నేను మా పనివాండ్రు ఆయా సమయాల్లో చాలా జాగ్రత్తగా ఉంటాము.

ఒక సమయంలో వ్యాపారం చేసేవానిలాగు ఒకడు చీరెలను పరిశీలింప సాగినాడు. అతని పద్ధతిని పసిగట్టి అనుమానించడం జరిగింది. అతడిని గమనించగా అంగడులను దోచే సమూహానికి చెందిన పెద్ద మనిషి అని గ్రహింపగలిగినాము. అతడు కాజేసిన వస్తువులను కూడ స్వాధీనం జేసికొన్నాము. ఎక్కడో చూపించిన

చాతుర్యం మా అంగడిలో కూడ చూపింపసాగాడు. పట్టుబడ్డాడు, పోలీసుల స్వాధీనం గావింపబడినాడు.

* దైవ సహాయంతో ఒక పెద్ద మార్పు

1942 లో రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో ఎవరిమీద, ఎప్పుడు, ఎక్కడ బాంబులు పడతాయో అని మదరాసు పౌరులు భయభ్రాంతులైనారు. అంగళ్ళ వాళ్ళంతా వ్యాపారం కట్టిపెట్టి తమ తమ స్వస్థలాలకు చేరుకొన్నారు.

మా తండ్రిగారు నన్నుగూర్చి మా వ్యాపారాన్నిగూర్చి బాగా కలవరపడ్డారు. ఒక మిత్రునితో కాంచీపురం చేరుకోవాలని యోచించారు. ఆ మిత్రుడు చాలినంతటి ధైర్యం మా తండ్రిగారికి చెప్పి, రాఘవేంద్రస్వామి చిత్రం యిచ్చి, ధైర్యం చెప్పారు. అంతటితో గ్రామం చేరుకొనే యోచన మా తండ్రిగారు విరమించుకొన్నారు.

ఇరవై దినాలు జరిగిన వెనుక మదరాసులో బాంబుల భయం తొలగి పోయినది. మా అంగడి తప్ప మరొకటి నగరాన లేనందున మా ధైర్యానికి మెచ్చి చాలమంది మా అంగడిలోనే వ్యాపారం చేయ మొదలిడినారు. ఆ కారణంగా నల్లికి కాతాదారులకు సత్సాంగత్యం ఏర్పడింది.

* నిర్ణయమైన ధర - కడపటి వెల

1956 నాటికి నాకు పదునైదు ఏండ్ల వయస్సులో కోపరేటివ్-

సేల్సు ఆర్గనైజేషన్‌వారు బయలుదేరారు. ప్రభుత్వం, ప్రయివేటు మనుష్యులు కలిసి, డిస్కౌంటు ధర ప్రచారంచేయమొదలిడినారు. రూపాయికి ఒక అణా, ఒకటిన్నర అణా చొప్పున తగ్గింపు లభించుచుండెడిది. ప్రయివేటు సంస్థలు మాత్రం 10 పై. మాత్రమే యివ్వటంతో వ్యాపారంలో వారు బాగా పుంజుకోలేక పోయినారు.

* తగ్గింపువెల, లేక డిస్కౌంటు అంటే ఏమిటి?

ముందుగా వ్యాపారస్థులు అధిక వెల చూపించి ఏదో కొంత తగ్గించినట్లు నటించుట. అదేమంత మంచిపని గాదు. రెండవది నా మటుకు నాకు వ్యాపారస్థుల కాలం వృథా చెయటం న్యాయం గాదు. ఈ విషయాన్ని పురస్కరించుకొని ఒక సమయంలో మా కుటుంబ సభ్యులను సమావేశ పరచి, యీ పద్ధతి మంచిది కాదని కూడా తెలిపాను.

అందుకు వ్యాపారస్థులంతా ఆ విధంగా చేస్తుంటే మన ప్రత్యేకత ఏమని వారు వాదించారు. నిక్కచ్చి వెల అనటంతో కొనుగోలుచేసే వారి ధోరణిలో అనుమానం ఏర్పడవచ్చు. అంతేగాక పూర్వీకుల పద్ధతిలో మార్పులు తెచ్చినా తేకపోయినా వ్యాపారం వృద్ధి చెందాలిగాని ఏ మాత్రం క్షీణించకూడదని నా ఆకాంక్ష. అందుకని నా ఆలోచనకు స్వస్తి చెప్పాను.

1965 సం॥ ఏప్రిల్ ఏడవ తేదీ ఉదయాన్నే తలుపులు తెరవగనే నా అభిప్రాయాన్ని నిక్కచ్చిగా నిర్భయంగా చెప్పేసాను.

నల్లిషాపులో ఒకే ధరతప్ప బేరం ఆడే అవసరం లేదని తెలిసిపోయింది. పుష్పవృష్టి కురిసినంత పని అయినది. అంతటా బేరమాడే పద్ధతి ఉంటే మాది ఒకే ఒక వెల అయినది. అమలు చేయబడినది. ఆశయ వృక్షం వేళ్లూనుకొన్నది.

- చల్లగా స్నేహపూరితంగా ఉండటం నేసే వారి కన్నీళ్లు తుడవటం

ప్రతి సంవత్సరం మా ధర్మ సంస్థ మూలంగా 25 కుటుంబాలను ఎన్నుకొని, వారికి సంబంధించిన శుభకార్యాలలో నగదుగా సాయపడటం ప్రారంభించాము. అంటే మాంగల్యం, పెండ్లి బట్టల బట్టలు సరఫరా చేయుటం అన్న మాట. ఈ విధంగా పేదవారిని ఆదుకోవటం జరిగిందన్నమాట. మేము ఆనందించాం.

- నల్లి అభివృద్ధికి మంచి స్టాండర్డు

మా తాతగారి హయామునుండి మంచి సరకు, క్వాలిటీని భద్రంగా చూడటం, నాణ్యతను పెంచటం మూలాన మా వ్యాపారం ఒక స్థాయి నందుకొన్నది. పట్టు చీరెల ప్రసక్తి రాగానే నల్లిషాపు జ్ఞాపకం వచ్చేలాగు చేసాము.

ప్రత్యేకంగా కోరినవారినుండి ఆర్డర్లు తీసికొని కోరినమాదిరిగా చీరెలు నేయించి సప్లయి చేసేవారము. మా కీర్తి వృద్ధినొందుటకు ఇదొక ఉదాహరణము. మా సరుకు నిర్దుష్టత, నాణ్యతలపైననే ఎక్కువ శ్రద్ధ చూపుతూ వుండేవారము. ఒకవేళ ఒక మోస్తరు

సరకు దిగుమతి అయినదంటే, షాపులో మాత్రం అలాంటి సరకును వుంచము.

ఆర్డరు యిచ్చిన పిమ్మట చీరెలు తయారుకావాలంటే ఆ రోజునుండి 120 రోజులు పట్టవచ్చు. మొదట ఏ వెల నిర్ణయించామో దానికే చివరవరకు నిలుస్తాము. ఒకవేళ మేము తయారింపునకు ఇచ్చిన ఆర్డరు వలన డిస్కౌంటు వచ్చినదంటే అది కాతాదారులకే పంచుతాము. అవి కూడ నిర్ణీత వెలలకే అమ్ముతాము. అందు మూలాన నల్లి వృక్షపు పెంపుకు సాయపడుతాము.

జరీ, పట్టు, నూలు మున్నగు ముడిపదార్థాలు రెండవ తరగతికి చెందినవిగా చిక్కినట్లయితే వానిని తగినవెలకు, కోరిన వారికి అమ్మకం చేయటం జరుగుతుంది. ఇలాంటి వ్యవహార పరిష్కారం నిమిత్తం ఒకటా రెండు రోజులలా ఆలోచించినది ఒక్క సంవత్సరం కూడ జరిగి పోయింది. చివరకు 'హెన్రీఫోర్డు' స్వీయ చరిత్ర నా విషయం నా కొక పరిష్కారాన్ని సూచించింది.

* నాణ్యమా లేక ఖరీదా?

ఆటోమొబైల్ ప్రభువయిన హెన్రీఫోర్డును మీరు వినియే వుంటారు. ఫోర్డు కార్లకు పోటీగా నాణ్యతకు, ఉపయోగానికి తగినట్లుగా తయారు చేసి విరివిగా అమ్మకం జరిపించేవారు. ఫోర్డు కంపెనీవారు యంత్ర సంబంధమైన బ్రేకులు ఉపయోగించితే, 'జనరల్ మోటార్సు' వారు హైడ్రాలిక్స్ బ్రేక్సును ఉపయోగించెడి

వారు. అవి చాలా ఉపయుక్తంగా, గట్టిగా, చాలా కాలం పని చేసిడివి. అయినప్పటికి అవి ఏ సమయంలో నిరుపయోగమవుతాయో తెలిసికొనటం కష్టమే. అందుచేత 'చవర్‌లెట్' పాండిక్సు రకాలు జనరల్‌మోటార్సు చేత తయారింపబడి అమ్మకం చేయబడెడివి. ఫోర్డుకార్లు అమ్మక విధానంలో రెండవ స్థానం ఆక్రమించినవి. తన జీవితకాలంలో ప్రథమస్థానం ఆక్రమించాలని 'ఫోర్డు' తీవ్ర ప్రయత్నాలు గావించినాడు కాని ఏమాత్రం విజయం సాధింపలేకపోయినాడు. మార్చి మార్చి కాతాదారులను యిబ్బంది పెట్టేవాడు కూడా.

అది ఒక గుణపాఠంగా కూడా తెలిసికోవాలి. ఏది ఏమైన వ్యాపారస్థులు తమ కాతాదార్లను సంతోష పెట్టటం, వారికి తమ సంస్థపై నమ్మకం కలిగించటం వారి విధి. వారి అర్థిక పరిస్థితుల ననుసరించి సరకులు సరసమైన వెలలకు సరఫరా చేయటం కూడ వారి కనీస ధర్మం. ఇలాంటి కారణాల వలన మేము కూడా పలు రకాలను తయారించటం కూడా జరిగినది. కాతాదారుల అభిమతాన్ని అమోదించటమే వ్యాపారాభివృద్ధి పరమార్ధం.

* పరిశ్రమకు సేవచేసేవారు మాత్రమే కాదు—
వారు జీవితాంతం మిత్రులే.

జపాను వెళ్ళినపుడు వారి లేబరు వ్యవహారాలు స్థితిగతులు గర్వించ తగిన విధానంలో ఉన్నాయి. వారు చేరిన సంస్థలలో పని పాటలు చేసే వారు జీవితాంతం కృషి చేసెడివారు. వారి అనుభవం

సంస్థకు లాభదాయకమే. ఎవరైనా తప్పు చేస్తే వారిని మందలించి సరిదిద్దుకోవాలి.

1937లో చేరిన వారు నల్లిసంస్థలో యింకా స్థిరపడి బలం పుంజుకొనుచున్నారు. ఏ ఒకరిద్దరు మాత్రమో సంస్థ నుండి తప్పుకొన్నారు. చాలా కాలం యిదే సంస్థలో నిలబడి వుండటంతో, సంస్థాధీశులతో వారి సంబంధ బాంధవ్యాలు బాగా వృద్ధి నందినవి. పరిశ్రమ పెరుగుటకు పెట్టుబడి తరువాత యిట్టి సహకారం అత్యావశ్యకము.

- అప్పు తీసి కోవటం మానవలె—వేదన పడటం మానుకోవలె.

మా తాతగారు నల్లి చిన్నస్వామిశెట్టిగారు తన జీవితకాలంలో అప్పు తీసికొన్నవారుగారు. అదే విధంగా ఏ పరిస్థితిలోనైనా నేను అప్పు తీసికోదలచుకోలేదు. ఒక్క మారు అప్పు పుచ్చుకొంటే అది తీరిన దాకా మనసుకు ప్రశాంతత లేదు. అట్టి పరిస్థితులందు వ్యాపారం వైపు దృష్టిని నిలుపుటకు వ్యవధి చాలకపోతుంది.

వ్యాపార నిమిత్తమైనా, మా కుటుంబ సభ్యుల వత్తిడి వున్నను నేను అప్పు తీసుకొనుటకు ఇష్టపడలేదు. ఈ కాలంలో, ఆర్థిక మాంద్యం దృష్ట్యా పారిశ్రామికాభివృద్ధి నిమిత్తం అప్పు తీసికోవడం తప్పని సరియైనది.

- విద్యయే గొప్ప ధనం.

నా జీవిత ప్రాధమిక దశ నుండి నేను గ్రహించిన ముఖ్యాం

షమేమంటే, పుస్తక పఠనం ఒక మంచి మిత్రుని వలె ఉపకరించుటమేగాక, ఒక చక్కని అధ్యాపకునిలాగున కూడ పని చేయుచున్నది. నా 14వ యేట నుండియే గ్రంథ పఠనం మొదలు పెట్టాను. 'గాంధిజీవాస్తవిక ప్రయోగాలు' అనెడి గ్రంథం చదివిన తరువాత, స్వాతంత్రోద్యమంలో పాటుపడిన వారికి ఆ గ్రంథం ఎంతగనో ఉపకరించనది. ఆ సూత్రాలు నా మనస్సులో గాఢంగా నంటుకొని పోయినవి.

మా వ్యాపార రంగంలో కూడ నీతి నిజాయితీలకు ఆయన మార్గాలు ఎంతగనో పని చేసినవి. పట్టు చీరెలు అమ్మకం చేసేటపుడు కూడ దాని వాస్తవమైన వెల మా కాతాదారులకు తెలియ చేయటం జరిగెడివి. చీరెపై నున్న లేబిలు, వడికిన, నేసిన, స్టాకు చేసిన తారీకు వివరాలు తెలియ చేయగలవు.

మా వ్యాపారంలో హడావుడి ఏ మాత్రం వుండదు. మా లాభం మొదలు అన్ని వివరాలు కాతాదారులకు తెలియచేయగనే వారు బాగా తృప్తిపడటం నేను గ్రహించాను.

'శ్రీ రామకృష్ణ పరమహంస బోధనలు' అనే మరొక గ్రంథం చదివాను. అందలి సూక్తులు నన్ను సంపూర్ణ మానవునిగా తయారు చేసినవి. మానసికంగా కూడ నాలో మార్పు కలిగినది. ఈనాడు సామాజికంగా, సాహిత్యపరంగా, మతసంబంధంగా నేను ఏ మాత్ర మయినా సేవ చేస్తున్నానంటే అది ఆ గ్రంథ పఠన ఫలితమే.

'హెన్రీఫోర్డు' స్వీయచరిత్ర పఠనంలో వృత్తిలో యిబ్బందులు వచ్చినపుడు వానిని అవగాహన చేసికొని సందర్భానుసారంగా మెలగుటకు ఉపయోగించినది.

* నిజాయితీ లక్షగాదు కోటి విలువ గలది.

మేము పట్టు వ్యాపారం ప్రారంభించునాటికి 'మెస్సర్స్ రాధా సిల్క్ ఎంపోరియమ్' మద్రాసులో, 'రామచంద్ర కృష్ణచంద్ర' ఢిల్లీలో, 'కళానికేతన్' బొంబాయిలో 'ఆర్. కె. యం. విశ్వనాధపిళ్ళై' తిరునల్వేలిలో ప్రసిద్ధమైన పట్టుచీరెలు అమ్మకము చేసెడు సంస్థలు. 1928 సం॥లో మేము పట్టువ్యాపారం ప్రారంభించునపుడు మా ఆశయము ఒక్క కోటికి తక్కువ కాకుండ వ్యాపారం చేయవలెనని ఆశించినాము. 1961లో నేను వ్యాపారం చార్జి తీసికోన్నాను. క్రమాభివృద్ధినందుకొన్నాము.

ఇప్పటికి మన దేశంలోనే పట్టు వ్యాపారంలో మేము ప్రముఖులము. న్యాయంగా చెప్పాలంటే మా ఆశయ శిఖరాన్ని అధిరోహించినాము.

* మా స్వర్ణోత్సవం నాటికి బంగారపు టూహలు

స్వర్ణోత్సవ దశకు క్రమంగా చేరుకొంటున్నాము. మా తొలుతటి వ్యాపారం 1928లో ప్రారంభమయినదని గుర్తు చేయుచున్నాను. వ్యాపారమంతా అప్పట్లో ఇంటనే జరుగుచుండెడిది.

1935లో షాపింగు కాంప్లెక్సుగా తయారయినది. స్వర్ణోత్సవం 1985లో జరుగవలె. స్వర్ణోత్సవానికన్ననూ కాతాదారులకు నీతి నిజాయతితో వర్తించుటే మా ధ్యేయము.

* ఘనులను దాపునకు జేర్చిన రాజద్వారం.

నల్లి వ్యాపారసంస్థ పెద్ద, పిన్నలను, పేదలను ధనికులను ఎందరెందరినో ఆకర్షించినది. డా॥ రాజేంద్రప్రసాద్, మొదటి దేశాధ్యక్షుడు, (ఆయన అంద జేసిన చెక్కు నమూనా ఇంకను వున్నది) ఇరాన్ షా, శ్రీమతి బండారనాయకే, నేపాలు రాజులాంటి వారెందరో ఘనులు మా సంస్థకు వచ్చినవారే. రాజభవన్‌కు కొందరు అతిథుల కోరిక మేరకు కొన్ని సామానులు, వస్త్రాలు కూడ సరఫరా చేసినాము.

* ఒక మారు విరిగితే రెండింతలవుతుంది.

పట్టు పరిశ్రమలో మేము మొత్తాలుగా మూలధనం పెట్టేవారము. మిత్రులు కొందరు పలుమార్లు చిన్న మొత్తాలు వ్యాపారంలో ఉంచవలెనని హెచ్చరించేవారు. అందుకు ప్రత్యుత్తరంగా ఒక మారు అలవాటయితే మారటం కష్టమనేవారు.

కోయంబత్తూరు మిత్రుడొకడు 'పిగ్ఐరన్‌ఫ్యాక్టరీ' ఒకటి అమెరికా పిట్సుబర్గు వారి సహకారంతో నిర్మించాడు. నేను అతని ప్రయత్నంలో పాలు పంచుకొన్నవాడనే. ఏ కారణం వలననో ఆ సంస్థ బాగా పని చేయక మూలపడింది.

కొంత కాలమైన తరువాత నేను అమెరికా ప్రయాణ సమయంలో 'పిట్సుబర్గు' వెళ్ళి చూడగా అది చక్కగనే పని చేయుచున్నట్టు గ్రహించాను. దానిలో భాగస్వామిని కాలేకపోతినని బాధపడ్డాను. వేరొక ఆలోచన పెట్టుకోకుండా నా పట్టుపరిశ్రమ యందే నిమగ్నుడనైనాను.

నైవేలీ ప్రాంతంలో తాను స్థాపించే సంస్థ గంగప్ప కాగితపు మిల్లునకు నన్ను 'డైరక్టరు'గా ఉండమని ఒకానొక సన్నిహితమిత్రుడు ఇటీవల కోరినాడు. నేను అతని చేరలేకపోవుటకు ప్రథమ ప్రయత్న విఫలతయే కారణము. కుంభకోణం వెళ్ళినపుడు ఆ మిల్లు కూడా బాగా పని చేయుటం గ్రహించాను.

దానిని బట్టి అభిలాష లేని ఏ ప్రయత్నమైన, ఏ ఉద్యోగమైన ఫలదాయకం కాదని గ్రహించాను. ఏమైన నా ఇర్వురు కుమారులు గ్లూకోజు పిండి పరిశ్రమ స్థాపనోద్ధేశ్యములో ఉన్నారు. అది రాజమహేంద్రవర ప్రాంతమని, దానికి సంబంధించిన వ్యాసంగం కూడా మొదలు పెట్టినారు. నేనే వారికి కావలసిన మూలధనం ఇవ్వవలె. కాకపోతె వారె ఎలాగో సమర్ధించుకోవలె.

* అవకాశములు లభించవలె.

1931, 82 సం॥లు పట్టు పరిశ్రమాభివృద్ధికి బాగా అంతరాయం కలిగించాయి. నూరు శాతం ధరలో పెరుగుదల కనిపించుటయేగాక

పట్టు లభించుటయే అపురూపమయినది. ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకోవలసిన పరిస్థితి తటస్థించినది. నేత పరిశ్రమ కుంటుండే పరిస్థితి ఏర్పడినది.

ఏ రూపంగా చూచినా లాభకరంగా కనిపించలేదు. ఎన్ని సంస్థలున్నా ప్రయోజనాకరములుగా కనిపించలేవు. ఇలాంటి పరిస్థితులందు 'సిల్కుబోర్డు' చర్య గైకొనుట సహజం. 'హేండ్‌లూమ్‌బోర్డు' ఉన్నా పెద్దగా ప్రయోజనం లభింపలేదు.

- పట్టు పరిశ్రమ-సహజకళ

పట్టు పరిశ్రమ ఒక కళ. పట్టుతో సంబంధం సగం మానవుని పూర్ణ మానవునిగా తయారు చేయగలదు. మానవునిలో వున్న కళను బహిర్గతం చేయగల శక్తి పట్టునేతకు ఉన్నది. ప్రభుత్వం లలిత కళలు, చలనచిత్రములు, విజ్ఞానశాస్త్రం, సాహిత్య విషయాలపై చక్కని శ్రద్ధాశక్తులుంచవలెనని నేను ప్రభుత్వమును అభ్యర్థింతును.

చేనేత పరిశ్రమాకేంద్రం మూలమున పట్టు రకాలు నేసిన వారి తాహతు ననుసరించి, కళావిశిష్టతను గమనించి బహుమతులు ఇవ్వవలెనని కోరుకొందును. ఇది జీవితాంతం పరిశ్రమగా భావించి కృషి చేసేవారు అధిక నేర్పు సంపాదించి దేశ మంతటా విరివిగా అమ్మకం చేయటం అలవరచుకోవలె. కొత్త కొత్త డిజైన్లు వెలువడించినవి.

స్విడ్జర్లాండ్-మధురమైన స్థావరం.

విదేశ ప్రయాణం గావించిన ప్రదేశాలన్నింటి కన్నా 'స్విడ్జర్లాండ్' నన్ను ఎక్కువగా ఆకర్షించినది సాహితీ నిలయమది. ప్రకృతి నిలయము. ప్రకృతి సౌందర్య విలసితము. ఈ లక్షణములు నన్ను బాగా ఆకర్షించినవి. జపాన్ కూడా సందర్శించాను. 'టోక్యో'లో బస చేశాను. ఒసాకా మాత్రం చూడకుండా తిరిగి స్వదేశం చేరుకొన్నాను. ఒసాకా పట్టు పరిశ్రమకు ప్రసిద్ధిచెందినది.

విదేశాలలో పట్టు పరిశ్రమ

'చేనేత నిపుణుల కార్పరేషన్' కేంద్ర సంబంధమైనది. పట్టు ఎగుమతిని బాగా ప్రోత్సహించుచున్నది. పట్టు విదేశాలకు బాగా సరఫరా అగుచున్నది. దీన్ని ఆసరాగా తీసుకొని ప్రవేటు సంస్థలు కూడా పట్టు విదేశాలకు ఎగుమతి చేయుచున్నారు. విదేశాలయందు వున్న వారు మా పట్టు వస్త్రములను ఆదరంతో స్వీకరించటముతో 1968-69లలో అధికంగా ఎగుమతి చేయవలసి వచ్చినది.

స్వదేశంలోనే పట్టు వస్త్రాలకు అధికంగా ఆదరణ, డిమాండ్ ఉన్నందున ఎక్కువ సరకు ఎగుమతి చేయజాలకపోవటం గమనింప దగిన అంశం. సింగపూరు ప్రాంతాన్నుండి మదరాసు వచ్చి పోయెడువారు అంతో ఇంతో కొని తీసుకొని వెళ్ళుచున్నారు. ఇక్కడనుండి కొని వెళ్ళి అచ్చట నుండి కూడా దిగుమతి చేయటం అలవాటు అయినది. విదేశాలందున్న వారి వారి స్నేహిత కుటుంబా

లకు పట్టు చీరెలు తీసికొని వెళ్ళటం కూడా అలవాటు అయినది. దీనిని బట్టి విదేశాలలో నివసించే మన వారికి ఇక్కడి పట్టుపై మోజు అధికము.

విదేశాలలో మాత్రం జపాన్, చైనా, కొరియా పట్టుపై మోజు అధికము అయినా, వివాహాది శుభకార్యలలో మాత్రం హిందూ దేశపు పట్టు వస్త్రాలపైననే మోజు అధికం.

* విజయ సాధనకు గింజను చల్లినారు.

సంస్థయొక్క విజయానికి కారణ భూతులు మేనేజరు మొదలు సాధారణ పనివాడి వరకు అందరూ అంతో యింతో సేవ చేసిన వారే. కొందరను మాత్రం పేర్కొనక తప్పదు. అరుణాచల అయ్యరు, రాజమాణిక్యంచెట్టిగారు, కేశవన్ మున్నగువారు ఈ సంస్థ యొక్క బాగోగులు, అభివృద్ధి వారి భుజస్కంధాలపైన వేసికొన్నారు. రాత్రింబవళ్ళు శ్రమించారు. సంపూర్ణంగా సంస్థ పెరుగుటకు వారు బాధ్యులయినారు.

రాజమాణిక్యం చెట్టికి చిన్ననాటినుండి గల తెలివితేటలు ముఖ్యంగా 'లూమ్సు' విషయంలో బట్ట నాణ్యతను గమనించుటకు సహకారి అయినది.

శ్రీ అరుణాచల అయ్యర్ లెక్క పద్దు విషయంలో మిక్కిలి శ్రద్ధను కనుబరచినారు.

పిమ్మట కేశవన్ సంస్థలో చేరి బాగా శ్రమించి సంస్థ అభివృద్ధికి కారకులైనారు.

నేను మాత్రం మొదటినుండి చివరివరకు అన్ని వ్యవహారాలు చూచుకొంటుంటాను. వారందరి యెడల కృతజ్ఞుడను.

శ్రీ రాజమాణిక్యం యిపుడు లేరు. 1981 సెప్టెంబరు 10 వ తారీకున దివంగతులైనారు.

▪ కుటుంబ సభ్యులందరు సహాయకులే !

మా కుటుంబ సభ్యుల సహాయం అంతయింతా అని చెప్పవీలులేదు. చాల విధాల ఈ సంస్థ అభివృద్ధికి వారు కారకులు. మంచి సరకు సరఫరా కావలసినందుకు లూములు కుంభకోణం, ఆరణి లందు స్థాపించినాము. ఈ యూనిట్లనుండి నిక్కచ్చియైన సరకు సరఫరా ఆశించాము.

మా బావగారైన ఎ. సి. వెంకటేశులు కాంచీపుర వాసులు నాకు సహాయం చేయుచున్నారు. ఇంకో బాపగారైన శ్రీ పి. బి. నాగయ్య మా సంస్థలో కాషియరుగా వున్నారు. ఒక విధంగా చూస్తే యీ నా బంధు వర్గీయులందరు నాకు సహాయ పడుచునే వున్నారు.

ఇంతకు చెప్పవచ్చిందేమంటే కుటుంబ సభ్యులు తలా ఒక విధంగా వ్యాపారానికి సాయపడుచునే వున్నారు. మా పెద్ద

కుమారుడు 'టెక్స్టయిల్ టెక్నాలజీ' చదువుచున్నాడు. ఇది రెండవ సంవత్సరం. అతడు రాజమాణిక్యం చెట్టి గారి దగ్గర రెండేండ్లు తరిఫీదు నందుకొన్నాడు.

ఈ కోర్సుకు పంపించిన కారణం, అతడు వ్యాపారానికి ఏనాటికైనా ఉపయోగపడగలడు.

మా రెండవ కుమారుడు బి. కాం. ముగించి,* యిండస్ట్రియల్ ట్రైనింగు పొందుచున్నాడు. అతడింకను అనుభవం గడించవలె. దానినిబట్టి కుటుంబ సభ్యులంతా సహాయకులే.

* మా వ్యాపారమే మా ప్రచారము

వ్యాపారమందు ఆసక్తి పెంచుటకు తప్ప, దాని అభివృద్ధికి శ్రమించుటమే తప్ప, పెద్దగా ప్రచారం చేయుటకు మొదటినుండి మాకు ఆసక్తిలేదు. ప్రకటన కర్తల ప్రచురణలను చూచి మా సంస్థనుండి కొనుగోలుచేయు వ్యాపారస్థులను చక్కగా గమనించుచున్నామా లేదా, అనే అనుమానమే అధికం తప్ప మేము ప్రచారమునకు వెళ్ళవలెనను ఉద్దేశమే మాకు లేదు.

ఇంటిపేరు వారమే అయి అందరకు తెలిసినపుడు అడ్వర్టయిజుమెంటుతో ఏం అవసరం? ఇతర రాష్ట్రాలనుండి, బొంబాయి కలకత్తా మొదలైన నగరాలనుండి వచ్చిన ఆర్డర్లను సరిగ్గా చూచి

పంపటం మాకు అలవాటైనది. విదేశాలనుండి వచ్చిన తరువాత మా క్రొత్త రకములైన పట్టు చీరెలను గూర్చి మాత్రం ప్రకటించక తప్పినదిగాదు. ఇందు మూలాన అనేకములైన ఆర్డర్లు లభించాయి. ఇంతకూ పెద ఎత్తున ప్రకటన జోలికి మాత్రం పోమని సారాంశము.

* కొమ్మలు-ఉపనదులు

వృక్షం ఎదిగే కొద్దీ కొమ్మలు విస్తరించుకొంటాయి. ఉపనదులు అట్టివే. కొమ్మలు చెట్లకు అందాన్ని హెచ్చిస్తాయి. ఉపనదులు నదులకు నీరు సరఫరా చేస్తాయి. అందు మూలమున భూమి సారవంతం అవుతుంది. అదే విధంగా పరిశ్రమ కూడా చెట్ల కొమ్మలవలె, ఉపనదుల వలె విస్తరించాలి.

1954లో దురదృష్టవశాత్తు బొంబాయిలోని మా బ్రాంచిని మూసి వేసినాము. 'ఒక్క పనిని ముగించటమే మేలు గానీ చేస్తూ వుండరాదు' అనే సామెత ఈ విషయంలో మాకు సాయపడింది. ఒక వ్యవహారాన్ని ప్రారంభించటం సులభం కాని సక్రమంగా ముగించటం కష్టసాధ్యం. అందుచేత బాంబే బ్రాంచి మూసి వేసినాము.

* జ్ఞాపకం ఉంచుకోదగిన ఘనకార్యం.

మా తాతగారే ఈ వ్యాపార విత్తనాన్ని చక్కగా నాటినారు. ఆయన పేరనే ఒక ట్రస్టు ఏర్పాటు చేయవలెనని కూడా అభిలాష

గలదు. అందు మూలమున వచ్చెడి రాబడిని కళాశాల, విశ్వవిద్యాలయము లందలి విద్యార్థులకు బహుకృతుల మూలంగా అందజేయవలెనని ఆశిస్తున్నాను. కార్య నిర్వహణమునకు కావలసిన ఏర్పాట్లు చేసికోవలెనని నిశ్చయించినాను.

పుస్తక పఠనమే నా ఆశయం. నాకు వ్యవధి చిక్కినపుడెల్ల వేదాంత విషయ సంబంధమైన గ్రంథాలను పరిశీలన చేయుచుండును. కథలు మాత్రం చదవను. కథాపఠనమునకు కావలసిన వ్యవధి నాకు లేదు. నా భాండాగారంలో చాలా పుస్తకాలున్నాయి. శ్రీ రామకృష్ణ పరమహంస సూక్తులు, ప్రవచనములకు సంబంధించిన గ్రంథములే అధికముగా వున్నవి. వివేకానంద జీవిత చరిత్రలు, స్వీయచరిత్రల వంటివి పలురకములు గలవు.

* పట్టు మరియు గానం.

పట్టు పరిశ్రమకు సంబంధించిన వాడనయినా, నాకు మధుర గానం అంటే చాల ప్రీతి. అంటే నేను గానకళా ప్రవీణుడనని గాదు. పాటను విని ఆనందించెడివాడనే. 'లజ్ కార్నర్'లో సపశక్తి వినాయక కోవెలయందు జరిగే పాటకచేరీలకు నా ముఖ్య స్నేహితులతో కలిసి హాజరు కావటం, విని ఆనందించటం నా అలవాటు.

'చిత్రా స్టోర్సు' యజమానికూడ నవరాత్రి ఉత్సవ సమయమందు మాతోనే వుండి ఆనందించుచుండును. గానకచేరి జరిగే సమయంలో దాని పద్ధతిని రాగం, తానం, పల్లవి, గానమాధు

ర్యాదులను బాగోగులను గూర్చి మేము చర్చించుకొందుము. ఇట్టి సమయాలలో నా మిత్రులు గాన కళనుగూర్చి చర్చించుతుంటే నేను కూడ అంతటి ప్రావీణ్యము సంపాదించలేక పోతినని బాధ పడుదును. వారితో వాదించి, మంచి చెడ్డలు తెలిసికోలేక పోతిని గదా! అని చింతిల్లుచుందును. అందుకని నా పిల్లలకు సంగీతాభిరుచి కలిగించవలెనని కృషి చేసితిని.

తిరుమల తిరుపతిని సందర్శించుట నాకు తరచు అలవాటు. దేవాలయ ప్రాంగణంలో జరిగే నాదస్వరం ఆలకించుట ఒక పరి తటస్థించినది. నాకు చాల యిష్టమైన గానాన్ని విన్నాను. అది బ్రహ్మోత్సవ సమయం. దేవతోత్సవ సమయంలో 'గానస్వర చక్రవర్తి' నామగిరి పట్టి కృష్ణన్ నాదస్వర కచేరి వినటం జరిగినది.

అప్పుడు విద్యార్ధి దశయందున్నవారికి, ప్రవీణునకు గల భేదాన్ని కనుగొనగలిగినాను. మేధావియైన సంగీత విద్వాంసుని గాన కళకు విభ్రాంతుడనైనాను. ఏది ఏమయినా ఏ సంగీతం విని ఆనందించవలెనన్నా కొంతైనా గానకళయందు ప్రాథమిక ప్రావీణ్యమైనను వుండవలెను.

నేను నా జీవిత పథంలో చాలామందిని చూచానుగాని ఎవరియందైనా, ఏదైనా ప్రత్యేకత వుందని గ్రహిస్తే ఆనందిస్తాను. మెస్సర్సు 'ఈశ్వరన్ కంపెనీల గ్రూపు'నకు సంబంధించిన శివరామన్, సైకిలు యూనిట్‌కు సంబంధించినవారు నన్ను బాగా

ఆకర్షించినారు. అతని తెలివితేటలకు, గౌరవార్హమైన ప్రవర్తనకు నాకు ఆనందం కలిగినది. దైనందిన కార్యక్రమాలకు నవ్వుతూ పేలుతూ అతడు నాతో సహకరిస్తుంటాడు. పెద్ద పెద్ద ఆర్డర్లు తేవటం మాకు అందించటం కూడ అతనికి అలవాటు అయినది. అదే సమయంలో ఏ బెల్లునో కొనుగోలు చేయుటకు అతనివెంట పడుతారు ఎవరో ఒకరు. అతడిని గూడ అలక్ష్యం చేయడు. అతనివద్ద నుండి వ్యాపార కిటుకులు తెలుసుకోవాలని తమాషాకు అప్పుడప్పుడు అంటూ వుంటాను. వెంటనే అతడు 'ఈనాడు సైకిలు బెల్లు కొనదలిచినవాడు రేపు సైకిలే కొనరాబోతాడు' అనెడివాడు.

శ్రీ శివరామన్ కొన్ని బంగారు సూక్తులు వ్రాయించి మా అంగడికి అందించినాడు.

నేను ఏ సమయంలో 'బ్రాడ్వే'కు పోయినా సరే అతని షాపును చూడకుండ రాను. కొన్ని సమయాలలో ముఖ్యంగా అతని సూక్తులు మననం చేసికోకుండా వుండజాలను. అతడు వ్యాపారంచేసే స్థలం నూరు సంవత్సరముల క్రితం నిర్మింపబడిన భవనం. 'కార్పొరేషన్' వారు మద్రాసు ప్రభుత్వపు ఉత్తరువుం ననుసరించి దానిని పడగొట్టటం జరిగిన తరువాత, అతడు మరొక యింటికి మారినాడు. ఇంకా అతని బంగారు సూక్తులు అక్కడే ఉన్నవో లేవో తెలియవు. నేను మాత్రం వానిని మా షాపులో, కాలెండరులో భద్రపరచియే వున్నాను.

నన్ను బాగా ఆకర్షించిన మరొకరు. శ్రీమాన్ కృపానంద వారియార్‌స్వామివారు. ఒక చోటినుండి మరొక చోటుకు తరచుగా ఆయన ప్రయాణం చేయటం గమనిస్తే నాకు అత్యాశ్చర్యం కలుగుతుంది. వయః పరిమాణాన్నైనా ఆయన గమనించినట్లు కనిపించదు. ఉపన్యాసాల మూలంగా ఆయన ఆర్జించిన ద్రవ్యం దానధర్మాలకు వెచ్చించటం కూడ నాకు ఆశ్చర్యం కలిగించినది.

1965 సం॥లో వారితో నాకు పరిచయం ఏర్పడినది. ఆయన నిర్వహించెడి శ్రీ రామకృష్ణ ఛారిటబుల్ ట్రస్టుకు చిన్నపిల్లల ఆహార పానీయములకు సహాయం అర్ధించుటకు ప్రప్రథమమున నా దగ్గరకు రావటం జరిగినది. ఐదువేల రూపాయలు వారి కార్యనిర్వహణమునకు అందజేసినాను. అలాంటి సంస్థలకు నేను సహాయపడుచునే ఉందును. మా ఇంటి పెద్దగా వారిని నేను గౌరవించుదును. వారు కూడా ఆశీస్సు లర్పించుచుందురు. ఎపుడు వారిని దర్శించినా వారి ఆశీస్సులందుకొనుట నా అలవాటు.

వారియర్ స్వామివారు, నా వితరణా పద్ధతిని ప్రశంసించుటయేగాక, ఇట్టి ధార్మికమైన అవకాశముల యందు శ్రద్ధ వహించమని బోధించుచుందురు కూడా.

మరొక ప్రశంసాపాత్రమైన పెద్దలు శ్రీ రాజా సర్ ముత్తయ్యా చెట్టిగారు. అన్నామలై చెట్టియారు సంస్థను ఎరుగని వారుండరు. ఇటీవల శ్రీరాజావారి కార్యదర్శి శ్రీ సీతారామన్ నా దగ్గరకు వచ్చి

శ్రీరాజావారునన్ను కలిసికోదలచినట్లు తెలియజేశారు. శ్రీసీతారామన్ వెంట రాజావారి దగ్గరకు వెళ్ళగా వారు నన్ను ఆహ్వానించి ఆతిథ్యమిచ్చి, ఒక గంటసేపు సత్కాలక్షేపం జరిపినారు. ఆ సత్కాలక్షేపంలో వారి కుటుంబ వ్యవహారాలు, వారుపరిశ్రమను ఎట్లు వృద్ధిపరిచినదీ సవివరంగా తెలియజేసినారు. ఆయన నిరాడంబరత, సౌలభ్యత వాక్చమత్కృతులు నన్ను బాగా ఆకర్షించినవి. వారి అనురాగానికి ఆప్యాయతకు నేను సదా కృతజ్ఞుడను.

पुस्तकालय
गुरुकुल कांगड़ी विश्वविद्यालय

* బంగారు శాల్వలు

ఈ కాలంలో ఒకరిని శాల్వలతో గౌరవించుట తాము గౌరవము పొందుట అలవాటయినది. ఇట్టి పద్ధతి దాదాపు 40 సం॥ రాలుగా ప్రసిద్ధినందినది. పూర్వం బంగారు, పట్టు లేసులు గల శాల్వాలు దేవతా ఉత్సవమూర్తులకు మాత్రమే అలంకరణార్థమై వినియోగింపబడెడివి. పిమ్మట కళాకారులను పండితులను గౌరవించుటకు ఇవి ఉపయోగింపబడినవి. ఇప్పుడు అన్నింటా ఈ పద్ధతి సర్వ సాధారణమైనది.

* నా దినచర్య

ప్రతిదినం అరు అరున్నర గంటలకే నేను నిద్రలేచి కాలకృత్యాలు తీర్చికొన్న తరువాత వార్తాపత్రికలు చూచి అంగడిలోకి ప్రవేశించుట అలవాటు.

తొమ్మిది గంటల సమయంలో మా ప్రార్థనా మందిరంలో దైవప్రార్థన ముగిస్తాను. అంగడిలో ప్రవేశించగానే వివిధశాఖలను క్రమము తప్పక గమనించుచుందును. ఎవరెవరికి ఏమేమి కావలసి యుండునో వివరంగా తెలిసికొందును. పిమ్మట వచ్చిన ఉత్తరాలను సావధానంగా పరిశీలించుదును. ఉత్తరాలకు సరియైన సమాధానములు పంపుటకై నిర్ణయం ప్రకారం వారి వారికి ఆ యంశములను వివరించి అంద జేయుదును. ఉత్తరం మూలంగా గాని ఫోను ద్వారా గాని అందజేయగలము. ఈ కార్యక్రమం ముగియుసరికి ఒంటి గంట లేక ఒకటిన్నర కావచ్చు.

పిమ్మట భోజనానికి వెళ్ళుదును. మరలా మూడు గంటలకు షాపులో ప్రవేశించి తలుపులు మూసే వరకు అక్కడి పనులను చూచుకొందును. కొనుగోలు చేయటం, ఆర్డర్లు పంపటం మున్నగు విషయాలు కూడా ఆలోచించుకొందును. రాత్రి 10 గంటల సమయంలో భోజనానంతరం నిద్రించటం నాకు అలవాటు.

* ఏ పరిశ్రమయైనా అనేకులకు మేలు చేయజాలదు

నేత పని చేతి వృత్తి. 24 చీరెలు నేయవలెనంటె ఒక్క మగ్గంతో ఒక సంవత్సర కాలంలో నేయవచ్చు. పట్టు చీరె నేసే వారి కూలి ఆలోచిస్తే 300రూ॥ లేక 400రూ॥ అవుతుంది- అదే ఒక మగ్గమే పెట్టుకుంటే ఒక కుటుంబం సంవత్సరానికి 10000రూ॥ సంపాదించవచ్చు. దాదాపు 10లేక 15వేల చేనేత కుటుంబాలు ఈ

విధంగా జీవించెడివి వున్నవి. వీనికి తోడు ఎంపోరియంలో పనిచేసే వారు ముఖ్యంగా ఈ పరిశ్రమకు సంబంధించిన వారు అనేకులున్నారు. వీరు కూడ అనేక మేళ్ళు పొందుచున్నారు.

* 'గార్మెంటు' రకాలు అమ్మకాన్ని అందుకొంటాయి.

పెండ్లి చీరెలు బాగా మాకు ఖర్చు అవుతాయి. అధిక సంఖ్యలలో అవి అమ్మబడుతాయి. ముఖ్యంగా ఆడి, పెరటాశి, మార్గళి నెలల యందు తప్ప మిగిలిన నెలలలో అధికంగా ఖర్చవతాయి. వివాహ సమయమందే కాక, వారి వారి అంతస్తులను బట్టి కూడా గాత్రంగా కనిపించే దుస్తులను కూడా వాడటం అలవాటయినది. కళాక్షేత్ర చీరెల రకాలకు చాలా గిరాకీ వున్నది. జరీలేసు లేని ఈ చీరెలు చాలామందిని ఆకర్షిస్తున్నాయి,

* పట్టు జన్మస్థలం చైనా అయినా, పట్టు పరిశ్రమ తమిళనాడులో అధికంగా పెంపొందింది.

పట్టుపురుగు జన్మ, పట్టు యుత్పత్తికి నిలయం చైనా దేశమయినా, పరిశ్రమకు మాత్రం తమిళనాడు పట్టుకొమ్మ అయినది. చైనా జపాను దేశాలు పట్టు ఉత్పత్తికి నిలయములైనా, ఈనాటికి ఆయా దేశాలు సాదా ప్రింటు చీరెలనే మార్కెట్టుకు పంపుచున్నారు.

* 'డిప్టు హేండ్సు' చట్టం హేండు లూమ్‌కు కవచం

హేండు లూములలో నేసినంతటి శుభ్రంగా పవరు లూముల వలన తయారయినవి గాత్రంగా కనిపింపవు. అందువలన క్రొత్తగా తయారు చేసినవి, వడికి నటువంటివి, కృత్రిమమైన రకాలును ఎంతగా త్రోయాలన్నా హేండ్‌లూం పట్టు స్థానాన్ని ఆక్రమింప జాలవు.

* సేవా తత్త్వమే పరిశ్రమకు ముఖ్యము
ఈ పద్ధతినే నేనూ చాటిస్తాను

1. సేవాతత్త్వమే పరిశ్రమకు ముఖ్యము. లాభార్జన తరువాత విషయం. నా యిరువది ఐదు సంవత్సరముల అనుభవములో నేను గ్రహించిన సూత్రమిది. వ్యాపారస్థులకు సేవచేయుటే ప్రధానోద్దేశ్యం. పట్టుదలతో, నిజాయితితో వ్యవహరిస్తే లాభాలు వాటి అంతట అవే సంక్రమిస్తాయి.

2. పెద్దలు, అనుభవశాలుర సలహాలు పాటించుచు మెలగినచో, పరిశ్రమ అఖండంగా అభివృద్ధి నందగలదని నేను గ్రహించిన పరమ సత్యము. ఎవరే సలహా యిచ్చినా ఎంతవరకు అనుసరింప వలెనో గ్రహించుట మన విధి.

శ్రేయోభిలాషులు, మిత్రులు, సంస్థకు సంబంధించిన వారైనా సరే పరిశ్రమాభివృద్ధికి దోహదం చేసేలాగైతే గ్రహించుట

అవసరము. ఈ విధముగా వ్యాపార మార్గాన్ని సంగమం చేసికొంటే ఎంతో మేలు చేకూరుతుంది. సరియైన సలహాలు ఎవరివద్దనుండి లభించినా స్వీకరింపదగినవే.

3. అధిక ధనవంతు లగుటలో, అధిక కృషి మూలంగా ఆర్జించుటలో ఏ మాత్రం తప్పులేదు. మంచి చెడులు ధనం వినియోగించుటలో మాత్రమే ఉండగలదని గ్రహించవలె. ఆర్జన ఎంతవరకు ప్రజాసేవకు వినియోగింపబడినదోకూడ గ్రహించుట అవసరం. స్వజాతి ఉద్ధరణ కొరకైనను, నిరుద్యోగులైన స్వజాతీయులకు ఉద్యోగములు కల్పించుటకైనను వినియోగించుట అవసరము.

మనము చేసే వృత్తిలో ఆదరణ చూపవలె. ఉద్యోగంపైన గాని వృత్తియందుగాని ఆసక్తి లేకుంటే అది శోభించదు. ఒక సమయంలో 'అబర్డ్సు బరీ'లో గృహ నిర్మాణ సంస్థ సంబంధమైన ప్రదర్శనశాలను చూడటం జరిగినది. ఒక చిత్రాన్ని చూచాను. నా దృష్టి దానివైపునకు మరలినది. ఆ చిత్రం ముగ్గురచే ఒక భవనం కట్టబడినట్లు చిత్రీకరించబడినది. అందు మనం గ్రహింపదగిన అంశం ఏమంటే 'ఈ పని నేను జీవించుటకు చేయుచున్నాను' అని ఒక భావన.

దీని మూలంగా నేను సంపాదించిన ధనం నా జీవితావసరమని రెండవ భావన. ఇక మూడవ భావన ఏమంటే, ఈ భవన

నిర్మాణంలో కష్టించితే నా కుటుంబ పోషణ జరుగగలదని మూడవ భావన. ఆ చిత్రాన్ని బాగా గమనించిన యెడల ఈ మూడు భావనలు ద్యోతకమవుతవి.

* కాతాదారులను ఎట్లు ఆకర్షింపవలె

కొనుగోలు చేసేవారి అభిమానం, ఆదరణ ఉండిననేగాని ఏ వ్యాపారమయినా అభివృద్ధి చెందదు. వారిని మెప్పించి, నమ్మకం కలిగించితే ఎంత వ్యాపారమైనా వృద్ధినందగలదు.

* మార్పులు చేర్పులు

కాలం మారుతుంది. ఊహలు మారుతాయి. ఆలోచనలు, జ్ఞాపకాలుకూడ మారుతాయి. ఏ మార్పు లేకుండ జీవితమంతయూ జరుగవలెనంటే కాలమే మనలను వెనుకకు నెట్టివేయగలదు. కాబట్టి వ్యాపార విషయములో చేర్పులు మార్పులుకూడ అవసరమే. అందుచేత అపుడపుడు ఏవో మార్పులు చేస్తూ కాతాదారులను రాబట్టుకోవలె.

* నిజాయితియే వృత్తి

ఇరవై సంవత్సరాలక్రితం శ్రీ టి. ఎస్. జయగోపాల్ చెట్టిగారు, ఆచారప్పన్ వీధిలో తమ సొంత అంగడిలో గుడ్డ సంచులను తయారుచేసి అమ్మెడివారు. ఈనాడు అతడు సంచుల వ్యాపారములో అందివేసిన చేయిగా ఎన్నబడుచున్నాడు.

స్విస్ సంస్థకు తమ వ్యాపారానికి తగిన డైని సరఫరా చేయమని ఆ వర్తకుడు కోరుట జరిగినది. ఆ కాలములో ప్రయాణ సౌకర్యములు లేని కాలాన ఆ డైలు, డబ్బాలలో చేరినవి కాని, వేసిన సీళ్ళు వేసినట్లే ఉన్నవి కాని తూకం మాత్రం బాగా తగ్గిపోయింది.

ఈ విషయం గమనించిన కంపెనీవారు చెట్టిగారికి మరొక మారు కొంత సరకు పంపించుచున్నామని తెలిపి, జరిగినదానికి తమ విచారమును వెలిబుచ్చినారు. ఈ వ్యవహారాన్ని గూర్చి హిందూ దేశానికి వచ్చినపుడు సంప్రదించగలమని కూడ చెట్టిగారికి తెలియజేసినారు.

ఒక్క నెల వ్యవధిలో ఆ దేశపు సంస్థాధికారి మన దేశానికి రానే వచ్చాడు. మదరాసు చేరిన ఆయన ఉపయోగార్థమై తమ కంపెనీ వారు ఒక 'చెవర్‌లైట్' కారునుకూడ పంపించినారు. ఆచారప్పన్ వీధి చిన్న సందులో అది ప్రవేశింప వీలుకానందున, సందు మొదటనే కారును వదలి ఆ యధికారి సెట్టిగారి అంగడి వరకు నడిచిపోయి ఆ డబ్బాలు పరిశీలించి, ఉన్నవి ఉన్నట్లుగనే తమ దేశానికే త్రిప్పి పంపమని సలహా యిచ్చినారు.

చెట్టిగారిని చూచి ఆ యధికారి 'అయ్యా! పొరపాటు జరిగినది, మరచిపొండి. ఇకమీద అలాంటి తప్పిదము జరుగదు' అని ఆప్యాయతతో వివరించినారు.

ఇలాంటి విషయం ఏమి తెలుపుతుంది? చిన్నదైనా పెద

ఆర్డరయినా, వస్తువులు సరఫరా చేసే కాలంలో తగు జాగ్రత్తతో వ్యవహరించవలెనని అంతరార్థం. అట్టి పద్ధతియే వ్యాపార విజయానికి కారణమవుతుంది.

* గౌరవం యిచ్చి పుచ్చుకోవలె

వ్యాపారస్థులను గౌరవించుటలో మన వ్యాపారపుటభివృద్ధి నిలచి వుంటుంది. దానికొక ఉదాహరణము. ఇరవై ఐదు ఏండ్ల క్రితం శ్రీ ఎన్. ఎస్. రామమూర్తి అను మిత్రుడు, మధుర వాస్తవ్యుడు, జరీ అంచు ధోవతుల వ్యాపారి తాను ఉపయోగించే 'పార్కర్ పేనా' పాళీని మార్పిడి చేయవలసినదిగా కోరినాడు. ఇచ్చట అది రిపేరు కానందున, వివరాలు తెలుపుచు పార్కర్ పేనాలు తయారించే కంపెనీకే పంపించినాడు. కస్టమ్సు రుసుం అధికంగా చెల్లించ శక్యంకాదనికూడా వ్రాసినాడు, అంతేగాక 'గిఫ్ట పార్సలు'గా పంపితే సంతోషించగలననికూడ వ్రాసినాడు.

కంపెనీవారు పేనాను రిపేరుచేసి, తమ సరకును యిండియావారు వాడుకొనుటకు ఉప్పొంగిపోయి, వారు కోరినట్లే పంపించారు. దీన్నిబట్టి ఏ దేశస్థులైనా వ్యాపారస్థులు ఏ విధంగా మెలగవలనో తెలిసికోవచ్చు. అందుచేత వ్యాపారస్థులను నమ్మించటమే ప్రధానంగాని లాభ సంపాదనమే ప్రధానం గాదు.

* 'అమ్మకం చేసేవారి బాధ్యతలు'

అమ్మకం చేసేవారి మీదనే వ్యాపారాభివృద్ధి ఆధారపడి వుంటుంది. తమ సరకు కొనేవారిపైన రుద్ద చూడరాదు. కొనే వారిని కాతాదారులుగా మాత్రమే చూడరాదు. వచ్చిపోయే వ్యాపారస్థులను శాశ్వతంగా రాబట్టగల వ్యాపార దక్షత్వం గలవారే అభివృద్ధి చెందెడి సంస్థ భవనాన్ని నిచ్చెనపై అందుకో గలుగుతారు.

ఈ మాట జ్ఞప్తికి రాగనే 1963 లోనో 1965 లోనో జరిగిన సంఘటన స్ఫురణకు వచ్చినది. ప్రపంచ వ్యాప్తంగా పేరుపొందిన 'జనరల్ మోటారు సంస్థ' తయారించిన ఒకానొక కారులో ఏదో ఒక భాగం లోపించినట్లు కనుగొన్నారు.

102874

ఇతర కార్లనన్నింటిని తెప్పించి క్రొత్త బాగాలతో మార్పుచేసి బయటికి పంపించినారు. ఒక్క చిన్న లోపాన్ని సవరించుటకు మొత్తం కార్లనే మరమ్మత్తు గావించారు. ఈ విషయాన్ని అందరకు తెలియజేయవలెనని, జనరల్ మోటారు ఉపాధ్యక్షుడు ఈ విషయాన్నే అందరకు వివరించటం జరిగినది. పాతభాగాలను మార్పు చేసి, కంపెనీవారి పొరపాటును బాగుగ విమర్శించి ఇదివరకటికన్న మెరుగైన క్రొత్త కార్లను వెలువరించుటకు కారకులైనారు ఆ జనరల్ మేనేజరుగారు.

కాతాదారుల వత్తిడి లేకనే ఎలాటి మరమ్మత్తు లయినను చేయుటకు సిద్ధమగుట వారి అలవాటు. ఇట్టి అలవాటుగలవారు

సదా అభినందనీయులు. ఈ విషయం వెలికిరాగనే కంపెనీవారు కొంత నష్టాన్నైనా భరించి, కాతాదారుల ప్రీతిని సంపాదించు కొనుటకు, ఎంత కష్టమైనా పడుటకు వెనుదీయరు. కాతాదారులను ఏ పరిస్థితుల నందైనను నిరుత్సాహ పడనీయరు.

- వ్యాపారంలో లాభించిన దానిని అందే మూలధనంగా వుంచుట

వ్యాపారం బాగాచేసి తగిన లాభం సంపాదించి, ఆ ధనంతో ఏ కారో కొనటం, లేక ఏ గృహాన్నో కొనుగోలు జేయుటం, కాకపోతే ఆ ధనాన్ని భద్రం చేసికోవటం గమనించుచుందుము.

నా అనుభవరీత్యా నేను గ్రహించిన విషయం ఏమంటే, ఎంతగా లాభించినా ఆ ధనాన్ని వ్యాపారం పెంపునకు ఉపయోగించుటయే శ్రేయస్కరము. అందుమూలమున ఎట్టి అంతరాయం లేకుండ వ్యాపారం వృద్ధినందగలదు. అందువలన అధిక లాభాలు ఆర్జింపవచ్చు.

మన జీవనమునకు కావలసినంత వేరుగా వుంచి, తక్కిన ధనం వ్యాపారాభివృద్ధికే వినియోగించవలె. ఇది వివేకవంతమైన పద్ధతి.

- ఉనికి మనిషి ఉనికిని తెలుపుతుంది

మనిషియొక్క స్థితి గతులు అతడుపయోగించెడి దుస్తులను బట్టి తెలివిడి జేయుట ఈనాటి విషయంగాదు మానవ్వుడు దుస్తులను

ధరించు నాటినుండియే ఈ విషయం అందరెరిగియున్నదే. 'పటాటోపం మానవుని స్థితిని తెలుపును' అని షేక్స్పియర్ వచనము. పట్టు వస్త్రధారణ యీ విషయాన్ని మరి మరీ బలపరుచుచున్నది. వివాహము, జన్మదినం, చెవులుకుట్టు ఉత్సవ (చిన్న పిల్లలకు) సమయములందు, ఖరీదుగల పట్టు వస్త్రములు ధరించి రావటం అలవాటయినది. దైవానికిచేసే అభిషేక సమయములో, తిరువారాధన సమయములో పట్టు పస్త్రధారణకూడ చాలమంది అలవాటు.

పెరుమాళ్ళ ఆలయ విషయం చెప్పనే పనిలేదు. పట్టు పీతాంబరములతే ధరింపచేయుదురు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి వారిని ప్రార్ధించు సమయములందు పట్టువస్త్రములు ధరించుట అలవాటైనది. సాంఘిక, మతసంబంధ, సాహితీపరమైన వ్యవహారములందు పట్టు వస్త్రధారణ అనివార్యమై పోయినది.

* హిమాలయమందు పట్టు ఉత్పత్తి.

పట్టు అధికోత్పత్తియందు కర్ణాటకము తరువాత కాశ్మీరు ప్రముఖపాత్ర వహించియున్నది. వ్యవసాయము తరువాత యిదే ముఖ్యవృత్తి. ఒక లక్షమంది ఈ వృత్తియందు నిమగ్నమైనట్లు తెలియుచున్నది. ఈ పరిశ్రమ 19 వ శతాబ్దమందే శ్రీ రాజారంజిత్ సింగ్ హయామునుండియే విస్తృతమై యున్నది.

ప్రపంచ వ్యాప్తంగా యుత్పత్తియగు పట్టురకాలు రెండు వర్గాలుగా విభజింపవచ్చును.

అనేకమార్లు ఉత్పత్తి కారకములని, రెండు మారులు మాత్రమే ఉత్పత్తి కారకములని విభజింపనగును. కాశ్మీరు పట్టుకు యితర ప్రాంతములందలి పట్టునకు భేదమున్నది. ప్రపంచ బ్యాంకు ఈ పరిశ్రమాభివృద్ధికి 80 కోట్ల ధనం మంజూరు చేసినది.

పేబ్రక్సు తయారుచేసిన తరువాత లభించినవస్తువు చాల తక్కువగా తూగుతుంది. కాశ్మీరు పద్ధతిని నేయుటే యిందులకు కారణము. దారాలను తీసి అనువుగా నేయుటకూడ గమనింపవచ్చును. మన రాష్ట్రాలలో, తమిళనాడులో, ఈ పద్ధతి అనుకరింపబడుటలేదు. అద్దకపు పద్ధతి మాత్రమే జరుగుచున్నది.

రాష్ట్ర ప్రభుత్వాలు అనేక విధాలైన స్కీములు తయారుచేసి ఈ పరిశ్రమాభివృద్ధికి దోహదము చేయుట గమనింపదగిన అంశము. మన ప్రాంతాలవలె జరీపోగుల కలయికలు కాశ్మీరమందు సిదపరచుటలేదు. పట్టు యుత్పత్తిలో కాశ్మీరము, కర్నాటకములు ప్రథమ స్థానాన్ని అలంకరించి యున్నవి.

* కళాక్షేత్ర రకం ఆకర్షించుట.

ముప్పయి సంవత్సరముల క్రితము పట్టు చీరె జరీలేక తయారించుట అపురూపము. 'పప్పులేని పెండ్లి లేదు' అనటం పూర్వకాలపు సామెత. పప్పులేని పెండ్లి అయినా జరుగవచ్చును గాని జరీ అంచుగల పట్టుచీరె కనిపించుట దుర్లభము. కాలం మారటంతో, విలువలు మారటం జరిగినది.

జరీ అంచులుగల పట్టు చీరెలకన్న కళాక్షేత్రరకాలు చాల మందిని ఆకర్షించుచున్నవి. జరీ లేకపోయిన పరంపరగా వచ్చెడి డిజైన్లు, మెరిసే రంగులు వీని ఆధిక్యతను, అమ్మకమును హెచ్చించుచున్నవి. చాలకాలం క్రితం అమలునందున్న డిజైను మరల మరలా తలయెత్తుచున్నవి. కళాక్షేత్ర రకాలు ఆహ్లాదకరమైన రంగుల ఛాయలతో కళాత్మకముగా హిమాలయ శృంగాలను అధిరోహించినవి.

* శ్రీమతి రుక్మిణీ అరండేలు కళకే అంకితం కాకుండ
పట్టు పరిశ్రమకు కూడ సహాయంచేసే కళాకారిణి

కళాక్షేత్ర 'డిజైన్' ప్రచారానికి తీసికొని వచ్చుటకు 'రుక్మిణీ' అరండేలు కారణ భూతురాలు. జమీందారిణుల దగ్గఱ, ధనవంతుల దగ్గఱ పాత చీరెలు సేకరించి, గుడులందు వేలం వేసెడి చీరెలనుకూడ కొనుగోలు చేసి, పాత డిజైన్లు మార్చి క్రొత్తవానికి సలహాలిచ్చిన గౌరవం ఆమెకే దక్కినది.

ప్రత్యేకమైన నేత పనిముట్లను ఏర్పాటుచేసి, నేతగాండ్రను నియమించి, ప్రత్యేక చీరెలను నాజూకు పట్టుతో తయారు చేయించినది. నేత పనివాండ్ర కేంద్రాన్ని కేంద్ర ప్రభుత్వం నియమించుట కూడ విశేషమే.

నేను కళాక్షేత్రను దర్శించి అచ్చట నేత ప్రత్యేక పద్ధతులను

గమనించాను. అక్కడి శ్రీమతి ప్రేమాశ్రీనివాసన్, శ్రీమతి లక్ష్మి విశ్వనాథన్, శ్రీమతి మృణాళినీ శరభాయ్ నాట్యకళయందు నిష్ణాతులు - క్రొత్త నమూనాల మూలమున వారు పట్టు పరిశ్రమకు సేవ చేయుచునే యున్నారు. చాలకాలం క్రితం వాడుకలోనున్న నమూనాలు పెకితెచ్చి ప్రచారం చేయుటకు వారే కారకులు.

* పెంపుదల, గర్వకారణాలు వున్నవి, అయినా డిజైన్లేవి ?

కళాక్షేత్ర నమూనాలు భద్రపరచటం తప్ప చిరకాలాన్నుండి మేము తయారించిన డిజైన్లను భద్రపరచలేదు. కారణం మొదటి నుండి ఈ పరిశ్రమను కుటీర పరిశ్రమగానే భావించాము. మా పూర్వీకులు సరఫరా చేసిన 'డిజైన్ల'తోనే వ్యాపారం సాగించుచున్నాము. ఇకపైన ఎలాంటి నమూనాలనైన భద్రపఱచ నిశ్చయించుకొన్నాము.

* వస్త్ర పరిశ్రమకు సహకారియైన సంస్థ.

సెంట్రల్ పాలిటెక్నికల్ సంస్థ క్రింద చిన్నచిన్న వస్త్రపరిశ్రమలు అనేకం వున్నాయి. ఇటీవల ఈ సంస్థల వివరాలు తెలిసికొన్నాను. శ్రీ టి. ఎన్. జయగోపాల్ చెట్టిగారి కుమారుడు, గుడ్డ సంచులు తయారు చేయునతడు పై సంస్థయందే తరిఫీదు అయినవాడు, ఈ విద్యలో బాగా చేయితిరిగిన వ్యాపారియైనాడు.

ఈ విషయం ప్రస్తావించిన కారణమేమంటే, ఎవరైన శ్రమించి

పరిశ్రమించేలాగైతే, అదృషదేవత మన తలుపు తట్టి లోన ప్రవేశిస్తుంది. విజయలక్ష్మిని వరించగలము.

• ఆడజన్మే అదృష్టవంతమైది.

నగలతో నాణాలతో రంగురంగుల విలువగల బట్టలతో అలంకరించుకొవెడి భాగ్యం స్త్రీ జాతికే దక్కినది. పురుషులకు అట్టి అవకాశములేదు. ఆ కారణంచేతనే కాబోలు. 'కవిమణి' దేశిక వినాయగంపిళ్లైగారు స్త్రీ జాతి ఘనతను చాటుటకై 'వరనారీమణులే అదృష్టవంతు'లంటూ మధురంగా గానం చేశారు.

ఒక్కొక్క ప్రదేశంలో ఒక్కొక్క రీతిగా పట్టుచీరెలను ధరించుచున్నారు. కాని హిందూదేశంలో మాత్రం పట్టుచీరెల ధారణలో పెద్దగా చెప్పదగిన మార్పులు కానరావు.

ఉత్తరాదివారు రెండు అంచుల చీరెలను తరచుగా వాడుచుందురు. తేలిక రంగులు ఛాయల చీరెలను వాడుటయందు అసక్తి చూపుచుందురు.

దక్షిణదేశీయులు మాత్రం ఒకే అంచుగల చీరెలనే అపేక్షింతురు. కారణం చీరెల ఖరీదు అధికంగా వుండటమో ఏమయినా ఒకే అంచు జరీబార్డరు చీరెలపైననే మోజు చూపింతురు. డిజైన్లే ముఖ్యంగాని రంగులు ఛాయలు పెద్దగా గమనించరు.

* ఎలా చీరెలను కాపాడుకోవలెనో తెలిసికోకుండా పట్టుచీరెలు కొనటంలో ప్రయోజనం లేదు.

పట్టు చీరెలను కొనటంతోనే పని ముగియలేదు.

వానిని బహు జాగ్రత్తగా భద్రపరచుకోవలె.

జాగ్రత్తగా దాచుకోవలె. అందులకు తగిన భద్రతా చర్యలను గూర్చికూడ మేము కాతాదారులను హెచ్చరించుదుము.

క్రొత్త చీరెలకు సబ్బు ఉపయోగింపరాదు.

నిర్మల జలంలో ముంచి నీడలో ఆరవేయవలె.

అంచులను తడిపి ఆరబెట్టుట యందుకూడ జాగ్రత్త వహించవలె.

ఇస్త్రీ చేసే సమయంలో బట్ట కాలకుండ చూడవలెను.

* తీర్మానం గైకొనేముందు ఒక పద్ధతి వుంటుంది.

1973 వ సంవత్సరం వరకు మేముకూడ అన్ని పత్రికలలో వ్యాపార ప్రకటనలు యివ్వటం కద్దు. క్రొత్తరకాలు రాగానే దీపావళికి ముందుగా ప్రకటనలు యివ్వటం అలవాటు, కాని పిమ్మట అపివేయటం జరిగినది. పత్రికా ప్రకటనలకన్న, మా

వ్యాపార రీత్యా జరిపే ప్రకటనల మూలముననే మాకు అనుకూలత సంభవించుచుండెడిదని గ్రహించినాము.

* కంట్రోలువలన పట్టుజరీకి అపాయం సంభవించినది.

ఈనాడు మంచి వ్యాపారంతో, కాతాదారుల అభిమానముతో కళకళలాడుచున్నాము. 1963 సం॥ ప్రాంతాన వ్యాపార విషయక్షముగా బాగా యిబ్బందిపడిన మాట వాస్తవమే. శ్రీ మొరార్జీదేశాయి మన ప్రధానిగ ఉన్న కాలంలో, బంగారుకు కంట్రోలు రావటంతో, 24 క్యారెక్టర్ల బంగారం చీరెల జరీలకు అవసరం కావటంచేత, జరీ తయారీలో ఆ సమయాన కొంత యిబ్బంది పడిన మాటకూడ నిజమే. మార్కు-225 గ్రాములకు అంతా వాడుతారు. అందుకు అవసరమైన బంగారాన్ని ప్రభుత్వమే సరఫరా చేస్తుంది.

కోపరేటీవ్ సంస్థలలాంటి సంస్థలను కొన్నింటిని ఏర్పాటుచేసి బంగారు పనివారికి అప్పులివ్వటం, పనిముట్లు సరఫరా చేయటం వారి ఆర్దిక పరిస్థితిని మెరుగు చేయటం. 'సబ్సిడీలు' చెల్లించటంతో పట్టు చీరెల పరిశ్రమకు ఎంతో మేలు సంభవించినదనుటలో ఆక్షేపణలేదు, అత్యుక్తి లేదు.

* ధర పెరగటం తగ్గటం.

ఇతర వస్తు వ్యాపారములవలెగాక, పట్టు వ్యాపారం చాల వరకు నిలకడగా వున్నదని చెప్పవచ్చు. అయినను ముడిపదార గిరాకివలన ధరలో అపుడపుడు హెచ్చుతగ్గులుండటం సర్వసాధారణమే. అలాంటి పరిస్థితి 1948 సం॥లో, 1974-75 సం॥ ప్రాంతాన

తటస్థించినది. ముడి పట్టు హటాత్తుగా 350 రు॥ల నుండి 190 కేజికి పడిపోవటంతో కొంత సంకట పరిస్థితి ఏర్పడినది.

అది దీపావళి సమయం కాన, మాబోటి వ్యాపారస్థులు అధికంగా కొనుగోలు చేయటం జరిగినది. అమ్మకం అనుకొన్న రీతిగా జరుగలేదు. 1974 లో యింతకు పట్టుచీరెల అమ్మకం బాగా తగ్గిందంటే నమ్మండి. ఈ పరిస్థితిని వార్తా పత్రికలు కూడ వెలువరించినవి.

కొన్న దానికన్న తక్కువకు అమ్మినందున నష్టం రాక తప్పదు. 1977 లో కూడా యిలాంటి పరిస్థితే వచ్చినదిగాని చాల వరకు వ్యాపారస్థులు జాగ్రత్త పడినారు.

ముడిపట్టు కర్నాటక స్టేటులో విరివిగా లభిస్తుందిగాని అచటి స్థితిగతులు పరిశీలించాలని చాల సంస్థలను, పెద్ద అంగళులను చూచి, పట్టు ఉత్పత్తి స్థితిగతులను అవగాహన చేసికొన్నాను.

ఇటీవల మరెప్పుడు యిలాంటి పరిస్థితి తటస్థపడలేదు. ముడిసరుకు దిగుమతిలో యిపుడు బాగా శ్రద్ధతో గమనించుచున్నాము. ఇందులకు పట్టుకు సంబంధించినంతవరకు కంట్రోలు కూడ అవసరం.

* పారిశ్రామిక రంగ సంబంధం పరిశ్రమాభివృద్ధికి దోహదం చేయగలదు.

1928 సం॥లో మొదట మా 'షాపు' స్థాపించినపుడు ఇందు

వర్గీయులతోనే వ్యాపారం సాగించేవారము. 1974 సం॥లో బయటి వారు అంగడి పనులకు అవసరమయినారు - అలాంటి వారు కూడా మా బంధుకోటిలోని వారే.

'షాపు అసిస్టెంటు' చట్టము అపుడు అమలులో లేదు. అ చట్టం 1947 లో అమలు చేయబడినది. ప్రావిడెంటు ఫండు, పెన్షన్ గ్రాట్యుయిటి, వైద్య వసతులు మొదలగు వసతులు ప్రభుత్వముచే కల్పింపబడినవి.

ఈ చట్టపు నిబంధనలు 1957-58 లందు నిర్బంధముగా అమలునందుంచబడినవి. అంతా మా బంధు వర్గీయుతే మా సంస్థలో పనిచేయుటంవలన అపోహలకు, మనస్పర్ధలకు చోటు లేదు. వ్యాపారం వృద్ధినందేకొలది, పనివారు అధికంగా అవసరమైనా, సంస్థలో పని చేసినా మేనేజిమెంటుకు ఏలాంటి యిబ్బంది లేకపోయినది. అప్పటికే 'ట్రేడ్ యూనియన్లు' విరివిగానే ప్రబలినవి.

ప్రతి సంవత్సరం, జీతం పెంపుదలను గూర్చి, బోనసు యివ్వటమును గూర్చి ట్రేడ్ యూనియన్ సభ్యులతో, యాజమాన్యం అనేక విషయాలలో తర్జన భర్జన లుండినను, యిచ్చి పుచ్చుకొనే పద్ధతిలో సర్దుకొని పోయేవారము.

నిత్యావసర వస్తువుల ధరలు పెరగటముతో యిలాంటి

పరిస్థితీ ఏర్పడక తప్పదు. అన్ని పరిస్థితులలో మా సంస్థలో పని చేయువారు మాతో సహకరించుచునే యున్నారు.

* విజయసాధనకు మార్గం - గాంధీ మార్గమే.

వ్యాపారంలో గాంధీ మార్గాన్నే మేము అనుసరించుచున్నాము. జయాపజయాలు మన చేతిలో లేవు.

కర్తవ్యాచరణమే మన విధి. ఫలితం మాత్రం దైవానికే వదలి వేయవలె. 'కర్మణ్యే వాధికారస్తే మాఫలేషు కదాచన' అని గదా గీతావాక్యం. 'మనము చేయవలసిన పని కర్తవ్యంగా భావించవలె. ఫలితం దైవనిర్ణయ ప్రకారమే' అనే గాంధీజీ సువర్ణాక్షర సందేశం అనుసరింపదగినది. సర్వకాల సర్వావస్థలందు ఈ సందేశాన్ని మననం చేసికొంటుంటాను. అదే నా ధ్యేయం.

* పట్టు పరిశ్రమను గూర్చిన కొన్ని వివరాలు-

పట్టు 12 రాష్ట్రాలలో ఉత్పత్తి యగుచున్నది. పదింటిలో మూడు 'యూనియన్ టెరిటరీస్'లలో కూడ లభిస్తాయి. మల్బరి కర్ణాటకంలో, పశ్చిమ బంగాళంలో, జమ్ము, కాశ్మీరులందు లభ్యమవుతాయి. దాదాపు 98% వరకూ ఈ ప్రాంతాలలో పట్టు లభ్యం కాగలదు.

ఆంధ్రప్రదేశ్, మద్రాసు, పంజాబు, ఉత్తరప్రదేష్, హిమాచలప్రదేశ్, మణిపూరులందు తక్కినభాగాలవరకు లభ్యంకాగలదు.

ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, పశ్చిమ బంగాళములలో, త్రిపురలయందు మల్బరీకాక వేరొకరకమైన 'టస్సార్' అధికంగా వృద్ధి నందగలదు.

బీహారు, మధ్యప్రదేశ్, ఒరిస్సాలందు కొంతభాగం విస్తారముగా వృద్ధినందుచున్నది. అస్సాంలో 9% వరకు ఈరి పట్టు ఉత్పత్తి. కొంతలో కొంత బీహార్, ఒరిస్సా, పశ్చిమబంగాళములందు ప్రసిద్ధి. మహారాష్ట్ర, రాజస్తానులందు యిప్పుడిప్పుడే ఈ పట్టు యుత్పత్తిని ప్రారంభించినారు. గుజరాత్‌లో మాత్రం ఈ యుత్పత్తి కాసరాదు. ఒక్కొక్క రాష్ట్రంలో పట్టు పరిశ్రమ ఎట్లు అభివృద్ధి నందుచున్నదో వివరించబడినది.

- ఆంధ్రప్రదేశ్.

ఆంధ్రప్రదేశంలో మల్బరీ, ఈరీ రకాలు చాల కొద్దిగనే అభివృద్ధికి వచ్చినవి. అనంతపూరు, చిత్తూరు, కరీంనగర్, విశాఖపట్నం, వరంగల్‌లందు 'సిరీకల్చర్' మహబూబునగర్, కర్నూలులందును, 'టస్సార్' గోదావరీనది సమీపమందలి అడవులందును వృద్ధియగుచున్నవి. మల్బరీ పట్టుపరిశ్రమ అభివృద్ధినందుచున్నది. అధిక సంఖ్యలో 'కుకున్సు' అభివృద్ధినందుచున్నవి.

'గ్రాప్టు నర్సరీసు' 'సెరికల్చరల్ ఫారమ్సు' తయారుగావింపబడినవి. 8 లక్షల ఎకరములు ఈ పరిశ్రమకు కేటాయించబడినను కొంతభాగం మాత్రమే వినియోగింపబడుచున్నది. రెండు 'ఈరీసీడు'

ఫారమ్సుకూడ గలవు. ఐదు టస్సార్‌సీడు స్టేషన్లుగలవు. 'టస్సార్ సిల్కు' పరిశ్రమ ఈ స్టేటులో 300 కి.గ్రామ్సు వరకు గలదు.

అస్సాం.

నాన్ మల్బరీ స్టేటులలో అస్సాం చాల పెద్దది. మూగా కల్చర్ అధికంగా, కొంచెం మల్బరీ సిల్కు ఉత్పత్తిగల ప్రదేశం గోలాపరా, కామార్సు, నౌగాంగ్ (అస్సాంలోయ) ప్రాంతాలలో పట్టు పరిశ్రమ అధికం. 8 నుండి 5 లక్షల మంది ముఖ్యముగా జోగ్, కొటాని కులస్థులు యిందు పనిచేయుచున్నారు. నవంబరు మొదలు మార్చివరకు పనులు చురుకుగా జరుగును. పట్టు, బెంగాలు ఘానీ చర్కామీద ఎక్కువగా తయారు చేయబడును, దాదాపు 5000 కుటుంబాలకు యిది జీవనాధారం.

'ఈరి' గృహావరణములందు తయారు చేయబడును. లోయలందు నివసించువారే ఈ పనులందు నిమగ్నులు. అధికవర్షపాతమే యిందులకు కారణము. సెప్టెంబరునుండి నవంబరువరకు ఫిబ్రవరి నుండి మార్చివరకు ముఖ్య పంటలకు అదునైన కాలం.

బంగారువన్నె మూగా పట్టు అస్సాంలోయలో ఉత్పత్తియగును. ఈ పంటలను, నాల్గు ఋతువులందు అభివృద్ధి నందింతురు. రెండు రకములైన మూగా పట్టులలో, మిజోరీ పట్టు చాల ప్రసిద్ధి నందినది. స్టేటు ప్రభుత్వము 3000 అస్సాము స్పన్ సిల్కు మిల్సుకు జోగి రోడునందు యిటీవల ప్రారంభోత్సవం గావించినది.

బీహారు.

బీహారు టస్సార్ పరిశ్రమా కేంద్రం 39% ఇండియా మొత్తం పట్టులో సరఫరాచేయు ప్రదేశం. చాల పెద్ద పట్టు పరిశ్రమ కేంద్రాలు హజరీబాగ్, శాంతల్ పరగణాలలో, సింగభూమ్, ధనబాడ్‌లో పాలంలో, రాంచీలందు గలవు. మల్బరీ కల్చర 'పూర్నియా' జిల్లాయందే గలదు. దాదాపు 100,000 మంది ఈ వృత్తి మూలముననే తమ జీవనోపాధిని గడపుకొనుచున్నారు.

ఈ వ్యవసాయం చాలవరకు ఆదివాసులు, పహడియాలు మరియు కొన్ని షెడ్యూలు ట్రైబులు ఈ వృత్తిని సాగించుచున్నారు. స్టేటు గవర్నమెంటు 9 టస్సార్ సీడ్ సప్లయి కేంద్రాలు యిటీవల స్థాపించినది. 7 శిక్షణా కేంద్రములు, 2 అమ్మకపు కేంద్రములు 15 కోపరేటీవ్ సెంటరులను ఏర్పాటు గావించినది.

'ఈరీ సిల్కు' రెండవ పరిశ్రమగా చెప్పదగిన ప్రాంతము. ఈరి పట్టు ఉత్పత్తి దాదాపు 9000 కి. గ్రా.లు.

జమ్మూ అండ్ కాశ్మీర్.

హిందూ దేశంలోనే కాశ్మీరు పట్టు పరిశ్రమయందు ఎనలేని పేరు ప్రతిష్టలార్జించినది. 1869 లో స్టేటు గవర్నమెంటు ఈ పరిశ్రమను చేతబట్టుటచేత, విరివిగా యిచ్చట సాగుచునేయున్నది. ఈ పరిశ్రమ ముఖ్యంగా 'అనన్‌తాంగ్'లో ఎక్కువగా జరుగుచున్నది.

మరియు బేరముల్లా, డో, జమ్ము, రయాసి, ఉధమూపూర్‌లందును గలదు. సంవత్సరానికి ముతకపట్టు 84400 కి. గ్రా.గా యిండియా మొత్తం ఉత్పత్తిలో $7_0/^0$గా చెప్పవచ్చు.

360000 మందికి ఈ పరిశ్రమ జీవనాధారము కల్పించినది. ఇచట మల్బరీ వృక్ష సంపద అధికము. 32 మల్బరీ నర్సరీలు గలవు. 18 జమ్ములో 14 కాశ్మీరునందును గలవు. ఇచట పట్టు పురుగు ఉత్పత్తి లేనందున యితర ప్రాంతములనుండి తెచ్చుకొను అలవాటు గలదు.

ఈ స్టేటుకు 2 ఆర్గనైజింగు కేంద్రములు, జమ్మూ కాశ్మీరు లందుగలవు. శ్రీ నగర్‌లో ఒక 'సెరికల్చరల్ ట్రైనింగ్' పాఠశాల గలదు.

* కేరళ.

మల్బరి యుత్పత్తికి 25 హెక్టారుల భూమి కేటాయించబడి, 1957-58 లందు యిచట పెంపకము విస్తరింపబడినది. అందు 20 హెక్టారులు ప్రయివేటు మల్బరీకి సంబంధించినవి.

* మధ్యప్రదేశ్.

'టస్సార్' ఉత్పత్తిలో మధ్యప్రదేశ్ ముందడుగు వేసినది. ఆదివాసులే ఈ వృత్తియందు అధికులున్నారు.

ఇచట ఉత్పత్తి అయిన పట్టును 'యునైటడ్ స్టేట్సు' కు కూడ ఎగుమతి చేయుచున్నారు.

బిలాసపూర్, రాయగర్, శుర్గుజా ప్రాంతాలందు టస్సూర్ సిల్కు యుత్పత్తి అధికం. థార్, యిండోరా ప్రాంతాలందు కూడా అధికమే. ఇది చైనా, జపాను రకాలకు చెందిన పట్టు. వేసవి నెలలందు 'కుకూంలను' భద్రపరచెదరు. మగ ఆడమాసముల విచక్షణతను పాటింతురు.

సంవత్సరానికి మూడు పంటల చొప్పున - మొదట డిశెంబరు నుండి ఫిబ్రవరివరకు, రెండవది మార్చినుండి ఏప్రెల్ వరకు, మూడవది జూలైనుండి ఆగస్టువరకు పట్టు అధికంగా ఉత్పత్తి యగుటకు మోడియా, డాబా అనునవి శ్రేష్ఠములు.

అంపాటియా, జార్హాక్ అనునవి చక్కటి పట్టు రకములు. టస్సూరు సిల్కు చేతితో వడకబడునది, అందులకు ఉపయోగింప బడునది 'డిహరా టార్కి చక్ర' అను సాధనం.

* తమిళనాడు.

భూగోళ పరిస్థితుల ననుసరించి, 'సెరీ కల్చరల్' పరిశ్రమ కర్నాటక రాష్ట్రంతో సమంగా యిచట వృద్ధియయినది. ఒకప్పుడు పట్టు ఉత్పత్తియందు అగ్రస్థానం వహించిన స్టేటు. క్రమంగా తగ్గిపోవటానికి కారణం 1958 లో 'రీ ఆర్గనైజింగ్ కమీషన్' రిపోర్టు వలన తెలిసినది. అందు మూలాన కొల్లిగల్ తాలూకా కర్ణాటకలో

విలీనమైనది. అందుమూలాన 80000 కే. జీ. గ్రాములనుండి 1200 కేజీలకు తగ్గిపోయినది.

ఇప్పుడు కోయంబత్తూరు, నీలగిరి, సేలం, తిరునల్వేలి జిల్లాలందు యిది ప్రసిద్ధి. మల్బరీ పాదలవలె పెంచబడుతుంది. 6000 మందికి జీవనాధారం జరుగుట గమనించి 1960 నాటికి 1194 హెక్టారులలో యీ సాగుబడి వృద్ధి పరిచారు.

రెండవ ప్రణాళిక నాటికి యిది బాగా పెంపునందినది. మద్రాసు రాష్టం 120000 కిలో గ్రాములు ముడి పట్టు యుత్పత్తి యగుచున్నది.

* మహారాష్ట.

మహారాష్ట్రలో బండారా, చాందీ జిల్లాలయందు పట్టు ఉత్పత్తి అధికం. విదర్భయందు టస్సారు అధికం. ప్రయోగ మూలాన తయారి. 'ట్రైనింగ్ కం ప్రొడక్షన్' సెంటరులు ఈరీ నాసిక్‌లో, విదర్భలో టస్సార్ అభివృద్ధియగుట గమనింతుము.

* కర్నాటక.

మైసూరు నుండి రెండు మారులు 'సెరికల్చర్' ఇక్కడ ప్రవేశపెట్టబడినను, రెండు మారులు చెడిపోవుట సంభవించినది. 1886లో వ్యాధుల వలనను, 1914-15 లందును అట్లే జరిగినది. 1956 తరువాత ఈ ప్రాంతం ఈ పట్టు పరిశ్రమకు బాగా ప్రసిద్ధి

నందినది. మల్బరీ పొదలు పొషలుగా పెంచబడును. ఆ వ్యవసాయానికి 75000 హెక్టారుల భూమి సాగునకు వచ్చినది. ఒకప్పుడున్న పరిస్థితి ఈ నాడు లేదు.

ఈ పురుగుల పరిశ్రమ యందు ఇపుడు విభిన్న మార్గములు అపలంబింపబడినవి. కర్నాటక ప్రాంతానికి చెందిన పురుగులందు పట్టు భాగం అధికం. అవి ఆకుపచ్చ పసుపు కలకలుపుగా నుండును. ఇప్పుడు బి. ఆర్. హిల్సునందు పట్టు ఉత్పత్తి స్టేషను గలదు. ముడి పట్టు చర్కాల మూలంగా విడదీయబడును. కర్నాటక దాదాపు 5,90000 కే. జీల పట్టు తయారు చేయుచున్నది. ఈ రాష్ట్రంలో 25000 చర్కాలు పని చేయుచున్నవి.

క్రమంగా పట్టు ఉత్పత్తి తగ్గు ముఖం పట్టుటతో కర్నాటక పట్టుపరిశ్రమ క్షీణతకు సంబంధించిన సంఘ మొకటి స్థాపించబడినది. రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఈ పరిస్థితి మరీ దిగజారి పోయినది.

ఇప్పుడిపుడే ఈ విషయంలో అభివృద్ధి చర్యలు గైకొనుట ప్రారంభింపబడినది. 1957 నుండి సిల్కుమార్కెటింగ్ కోపరేటివ్ సొసైటీ ఒకటి బెంగుళూరులో ప్రారంభింపబడినది.

ఇటీవల మైసూరులో పట్టు మిల్లులు కూడా ప్రారంభింపబడినవి.

ఒరిస్సా.

ఒరిస్సా యందు మల్బరీ తక్కువ. టస్సూరీ సిల్కు మాత్రం ఒక రకంగా వృద్ధియందున్నది. టస్సూరీ మాత్రం కోయింఝార్, మయూర్‌బాగ్ లందు కొంతభాగమున్నది. కటక్‌లో ఈరీ అభివృద్ధి నందుచున్నది.

రెండవ ప్రణాళికా కాలంలో 'సెంట్రల్ సిల్కుబోర్డు' 13 స్కీములు వెలువరించుట జరిగినది. ఈనాడు రెండు 'సీడ్‌సప్లయి' స్టేషనులు ఏర్పాటు గావించబడినవి. మూడవ ప్రణాళిక కాలమున ఇప్పుడున్న సేషన్ పటిషము గావింపబడినది.

పంజాబ్.

1836 ప్రాంతమున తూర్పు ఇండియా సంఘం సంస్థాపింపబడిన కాలంలో ఇక్కడ పట్టు పరిశ్రమ అభివృద్ధి యందుండుట గమనింపదగిన అంశం. కాశ్మీరు తరువాత పంజాబునకే ఈ పరిశ్రమ యందు గమనింపదగిన పేరు ప్రతిష్ఠలు. అమృతసర్, గుందాస్‌పూర్, హూషియర్‌పూర్, కాంగ్రా ప్రాంతాల యందు పట్టు ఉత్పత్తి అధికం. దీని మూలాన 15000 కుటుంబములు జీవించుచున్నవి.

దాదాపు 180000 మల్బరీచెట్లు, 80 హెక్టారుల భూమికూడ ఈ పరిశ్రమకు సంబంధించియేయున్నది.

'నగ్రోటా' అనెడి చోట ఒక విదేశీ సీడు సంస్థ కూడా పని చేయుచున్నది. చర్కాల మూలమున యిచ్చట పని జరుగుచున్నది.

ప్రదర్శనా ట్రైనింగ్ కేంద్రము కూడా యిచ్చట ఒకటి ఏర్పాటు చేయబడినది. మూడవ ప్రణాళికా కాలమున మల్బరీ ప్రాంతాన్ని పరీక్షించి అభివృద్ధి నొందింప ప్రయత్నములు జరుగుచున్నవి.

* రాజస్థాన్.

ఈ రాష్ట్రంలో 'టస్సూరీ' పట్టు పరిశ్రమ ఇప్పుడిప్పుడే ప్రారంభింపబడినది. ఇది ఒక కుటీర పరిశ్రమగా వృద్ధినందుచున్నది.

రాష్ట్ర ప్రభుత్వం వడకటం, నేయటానికి సంబంధించిన పరిశ్రమ నెలకొల్పవలెనని ప్రయత్నించుచున్నది.

* ఉత్తరప్రదేశ్.

ఇటీవల వరకు ఇచ్చట ఈ పరిశ్రమకు సంబంధించిన వ్యవహారం ఏమియు జరుగలేదు. 1948లో 'డెహరాడూన్' ప్రాంతాన మాత్రం కొద్దిగా ప్రారంభింపబడినది. డెహరాడూన్, ఇటావాహ్, గార్‌వాల్, గొరక్‌పూర్, నైనిటాల్, పూరీ ప్రాంతాలలో 'సహరాన్' ప్రాంతంతో పరిశ్రమాభివృద్ధి జరుగుచున్నది. రాంపూర్, డొరియా, టస్సార్ రకాలు మీర్జాఫ్ ప్రాంతాన అధికం.

ఇటీవల 8 కోపరేటీవ్ సంస్థలు డెహరాడూన్, 'ఇటావిచ్' జిల్లాలందు ప్రారంభింపబడినవి. డూన్ లోయ ప్రాంతంలో, 900 కేజీల ముడిపట్టు ఉత్పత్తియగుట గమనింపదగిన అంశం.

* పశ్చిమ బెంగాల్.

18, 19 శతాబ్దములందు బెంగాల్ ప్రాంతం పట్టు పరిశ్రమకు నెలవయినా ఈ శతాబ్దినాటికి చాలవరకు క్షీణదశ నందుకొన్నది. ఎగుమతి బాగా పడిపోయినది. బంకురా, బిర్‌బహన్, డార్జిలింగ్, మాల్‌డా, ముషీరాబాద్ జిల్లాలందు మల్బరీ వృద్ధి నందుచున్నది. పొదలుగా పెంపొందినది.

దాదాపు 6200 హెక్టారుల భూమి యిందులకు కేటాయించబడినది. ఎనిమిది మల్బరీ నర్సరీలు, 21 గ్రైనేజీలుగలవు ఈ రాష్ట్రంలోకూడ 4 మల్బరీ గ్రాఫ్టు నర్సరీలు, 3 మాల్డాలో. ఒకటి ముషీరాబాద్ జిల్లాలోను గలవు.

పశ్చిమ బెంగాలు చెప్పదగినంత అభివృద్ధి నందుకొన్నది. ఈ రాష్ట్రంలో ఈనాటికే నిస్మో, నిస్టిడా, లాలాహటు, ఇటాన్ అనే 'హైబ్రీడ్సు' ఉండనే యున్నవి. అవి చాల విజయవంతమైన అభివృద్ధి కనబరచినవి.

ఇటీవలి ప్రయోగము లందుకూడ వాటి యభివృద్ధి కనిపించినది.

'కాలింపూంగ్'లో విదేశ జాతి స్టేషన్‌కూడ నిర్మాణం గావింపబడినది. రెండు 'రేరింగ్ చార్కి' కేంద్రములు కూడ నెలకొల్పబడినవి.

నాటు చర్కాలపై ముడిపట్టు చుట్టలుగా తయారు చేయబడును. మధ్యవర్తిద్వారా వ్యాపారం సాగింపబడును.

కర్నాటకలో జరిగే అమ్మకం పద్ధతియే యిచటకూడ అనుసరింపబడినది.

'జలాల్‌పూర్'లో మార్కెటింగ్ కేంద్రం ఒకటి స్థాపింపబడినదికూడ. బెరహంపూర్, పెడ్డీలందు రెండు ట్రైనింగ్ కేంద్రములు కూడ స్థాపింపబడినవి. 'బెరహంపూర్'లో కేంద్ర ప్రభుత్వం 'రిచర్చి కేంద్రం' ఒక్కదానిని స్థాపించినది. పట్టుసాపు చేయు కర్మాగారం ఒకటి కలకత్తాయందు స్థాపింపబడినది.

శ్రీరామజయం

"నల్లి చిరకాలం వర్థిల్లవలె"

సౌందరకైలాసమ్

గళమందున యమపాశం చుట్టిన

శంకర కృపకు పాత్రుడతడు

చిరంజీవి మార్కండేయుడు

అతడి కోవకు జేరునల్లీ

చిరంజీవు డవుతాడీ వాగ్వల్లి.

నల్లి గౌరవ కుటుంబం

కల్లబొల్లి వచనం గాదు

నిర్మల హృదయం, మర్మ

రహిత మాతని మాట పలుకు.

తరతరాల వాసం ఆంధ్రమ్మందు

మరపురాని చరితం మధురం - మధురం
పరిమళించి గుబాలించును
అరవిరి విచ్చిన మొగ్గలాగున
స్థిరనివాసం కాంచీపురిలో
తమిళనాడుకు ముఖ్యనగరమది
అంధ్ర భోజుడు ఏలిన రాజ్యం
'అహా' యని మెచ్చిననాడు
సాహిత్యమ్మున వన్నెగాంచె అనాడు
కళలకు నిలయము అనయము
ఆటకు పాటకు నృత్య నిలయము
ప్రపంచ మంతట విస్తరించిన
ప్రసిద్ధపురము కాంచీపురము
ఆ వన్నెల చిన్నెలలో
అహరహము స్నానమాడెను

జగజ్జనని కామాక్షి
సకల విధములా వెలసెను కంచి
నికరమ్ముగ నివాసముంచి
మించి వెలింగెడు వంశమ్ములలో
అంచితమైనది నల్లి వంశము
అతి పవిత్రము నల్లి వంగడము
గౌరవార్హమౌ సాలె కుటుంబపు
శాఖ వెలసెను పద్మ సాలెయన
శ్రమ యెరుగని శ్రామికులు
క్రమముగ వెలసిరి కలసి మెలసియు
పరంపరాగత మగ వంశ చరితమున
ఆ వంశానికి వన్నెగూర్పగ
అందరి మెప్పును అందుకొనెడి ఆ
చిన్నస్వామిసెట్టి ఎన్నదగినవాడు

నీతి నిజాయతీ కలిగిన వాడు
ఖ్యాతిని గాంచెను వాణిజ్యమ్మున
చాతుర్యమ్మును ముందున కడుగిడె
క్రమాభివృద్ధిని వాణిజ్యమ్మున
మాట పసందు అభ్యాసమ్ముగ
వాటమైన లాభమ్ము గడించెను
వ్యాపారమ్మున వృద్ధి నందెను
సాకల్యమ్ముగ సంపద పెంచెను
'శ్రమచేయుటే దైవారాధన'
సత్యసంధతయే పరమావధిగ
జీవితరథమున పయనించెను
కష్టనష్టముల సమముగ జూచెను.
అతని హృదయము నవనీత సదృశము
నిండుగ దండిగ పండె ప్రేమము

गुरुकुल कांगड़ी विश्ववि

ఆరాధనతో నధిరోహించెను
మచ్చనెరుగని జీవిత శిఖరము-
కలిగించెను క్రమాభివృద్ధిని
సత్యపు వాక్కే స్తుత్యమ్మాయెను-
సూత్రమ్మిదె, వ్యాపార గణ్యతకు-
నిరంతరం చిరంతనం
తండ్రి యడుగల బట్టి నడచెను
కొమరుడు గుణవంతుడు విమలుడు-
తండ్రికి తగినటువంటి తనయుడు.
నామము శ్రీ నారాయణస్వామి
నీమము దప్పక ముందు కేగెను.
ఏమాయెను - విధి బలవత్తరమై
శ్రీ మాన్యుడు దివమును జేరెను
శ్రీ నారాయణ ప్రభుచెంత కరిగెను.

పండ్రెండేండ్ల యువక కుమారుని
తన నేత్రమ్ముల సరితూగు సుతలను-
యౌవనవతియగు యింతిని విడచి
కుటుంబమంతా కలతనందగ
కుప్పుస్వామి హృదయము కదలగ
విధి చేతలతో చిక్కి తపించెను
కుదిరెను స్వాస్త్వము విజ్ఞానమ్మున-
దైవ లీలలు తిరుగులేనివి
మంచి చెడుగుల విభాగించెడివి
సంచితమ్ము ప్రారబ్ధ నిర్ణయము
అంచితముగా ఆయన విధియని
కుదుటబడెను యెట్లో కుప్పుస్వామి-
సాలెవృత్తిపై సారించెను దృష్టి
పూర్వీకులు మెట్టిన చోటే

ఉర్వీ నగర రాజమగు కాంచిని
రంగు రంగుల వన్నెల చీరెలు
హంగు కూర్చెడు పట్టు చీరెలు
కొరగానివారు ధరించిన
మరువరాని దేవకన్యగా
కళకళలాడుచు భ్రమ కలిగించు
లక్ష్మీదేవి హొరంగు కనిపించు
చీరెల నాణ్యము రంగుల కలయిక
నెమిలి అందము చందపు కలయిక
"వస్త్రధారణమె మనుజుని
వన్నెను తెలుపు ననుటయే"
చిరకాలపు నానుడి యిది,
అమూల్యమైనవి, ఆదర్శమయినవి
కాంచీపురపు పట్టు చీరెలు

కలిగించుసు అందము చందములు
కోరిన వారికి కోరిన రకములు
చీరెల రంగులు పలు విధమ్ములు
అందర కొప్పిద మీ మాట
ఏ నోట జూచినా యిదే మాట
ఏ కోణమ్మున జూచిన నల్లి
పట్టు చీరెలె ప్రతిభ నందినవి
బాలిక యైనను, లోనికి అడుగిడు
నిస్సందేహమ్ముగ నిర్భయమ్ముగ
ఉప్పొంగి పోవును ఆనందమ్మున
కోట్లకొలది కొనుగోలు వారితో
మాట్లాడెడు పద్ధతి చూడ
మెరసెడి చీరెల సొగసులు చూడ
విభ్రమ మొదవును హృదంతరమ్ము

వికసించిన పూల కాంతులతో

కలకల నవ్వుచు కలయ దిరుగుచుం

కలువ పూవుల కళకళ ఛాయల

సరసున కనుపించెడి లాగున

పావురమ్ముల చెలువము లాగున

గాన మొనర్చెడు గోరవంక తెరంగున

కవిత యంతట గానిపించును

నల్లి షో రూమును దర్శించిన వారికి,

కుప్పుస్వామి విశిష్ఠ హృదయము

విప్పారినదా విశాల హృదయము

మధుర హృదయము మాట మధురము

హృదయమ్మంతా కరుణామయము

సహజతకు నెలవగు రూపము

బాలుని తత్వము మనో విభవము

ప్రేమ బుద్బుదములు పరువులు తీసెడు
కృపా ఝురులచే అవదల జూచెడు---
స్వీయ ప్రకృతి అతనిది శ్రేష్ఠుడతడు
కష్టించే శ్రామికులను
పనితనమున సునిశితులను
చూచి దయార్ద్ర హృదయమున
సాయము చేసెడి మహా మనీషి
పరుల కోరికల మన్నించు హితైషి.
విద్యా రంగమునందాతని సాయము
హృద్యము, అనవద్య సుత్యము
అపారము అనితర సాధ్యము
జగస్తుత్యము, నిత్య సత్యమిది,
మంచితనము మరగుపడిన రోజులలో
మంచికి మార్పేరుగ మసలెను అతడు

చిరకాలము వర్ధిల్లవలె,

'మురుగని' ఆశీర్బలమ్ముతో

విఘ్నేశ్వరుని అనుంగ తమ్ముడౌ

దైవ కృపాఝరిని తానమాడవలె.

ప్రియతమ పుత్రీ పుత్రకులతో

చిరకాలం వర్ధిల్లవలె

102874

శతాయుర్భవతిగ జీవించవలె

ఆనందమ్మును ఆరోగ్యమ్ముగ

"చిరంజీవ సుఖీభవ"

శతమానం భవతి

కామాక్షీ ప్రసాదం సిద్ధిరస్తు

पुस्तकालय
गुरुकुल कांगड़ी विश्वविद्यालय
20 A

GURUKUL KANGRI LIBRARY

	Signature	Date
Access on		१२.११.७०
Class on		
Cat on		
Tag etc		
Filing		
E.A.R		
Any other		
Checked		

NALLI KUPPUSWAMI